అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

మంగళవారం 30-1-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 339 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు వెల : 6.50

మణిపూర్‌లో మళ్లీ హింస

ఇద్దరు మృతి : 11లో..

పలు చర్చిల దహనం



బీహార్‌లోకి రాహుల్ యాత్ర

నేడు భారీ ర్యాలీ, మహాకూటమి నాయకుల హాజరు



11లో..

FEBRUARY 27న రాజ్యసభ ఎన్నికలు

షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

- 15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు ఎన్నిక
- తెలంగాణ, ఏపీలో మూడేసి స్థానాలు ఖాళీ

తెలంగాణ నుంచి మొత్తం 7 రాజ్యసభ స్థానాలుండగా.. ప్రస్తుతం మూడు ఎంపీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఇందులో బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్ రావు, వద్దిరాజు రవిచంద్రల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియనున్నది. అయితే ఈ ...11లో

ఆంధ్రప్రదేశ్ నుంచి సిఎం రమేష్(బీజేపీ), కనకమేడల రవీంద్ర కుమార్(టీడీపీ), వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి(వైసీపీ)ల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియనుంది. ఏపీలో పార్టీల బలాబలాలను పరిగణనలోకి తీసుకుంటే మూడు స్థానాలను వైసీపీనే సొంతం చేసుకునే అవకాశముంది. ఇదే ...11లో



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

త్వరలో ఖాళీకానున్న రాజ్యసభ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 56 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 15 ఆఖరు తేదీ. నామినేషన్ల పరిశీలనకు ఫిబ్రవరి 16, నామినేషన్ల ఉపసంహరణకు 20 చివరి తేదీ. ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల ...11లో

రేపటి నుంచి బడ్జెట్ సమావేశాలు



నేడు అఖిలపక్ష భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రభుత్వ చివరి పార్లమెంట్ (బడ్జెట్) సమావేశాలు జనవరి 31 (రేపటి) నుంచి జరుగనున్నాయి. ఈ క్రమంలో కేంద్రం నేడు (మంగళవారం) అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశముంది. ఇవి లోక్‌సభ చివరి సమావేశాలు. జనవరి 31న ప్రారంభమై.. ఫిబ్రవరి ...11లో

ఆరోగ్యశ్రీ బిల్లుల చెల్లింపులు వేగవంతం

అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

మెడికల్ కాలేజీ ఉన్న ప్రతి చోటా నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు

పూర్తి స్థాయిలో సేవలందించేలా బీబీనగర్ ఎయిమ్స్ : వైద్యారోగ్య శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంబంధించిన డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును అత్యవసర పరిస్థితిలో సరైన వైద్యం అందించేందుకు వీలుగా ఒక యూనిక్ నెంబర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఈ కార్డుతో ఆరోగ్యశ్రీని అనుసంధానం చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆయన కోరారు. ఈ నిబంధన కారణంగా ఆరోగ్యశ్రీ కార్డు కోసం తెల్ల రేషన్ కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతున్నదని తెలిపారు.



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ కాలేజీ ఉన్న ప్రతీ చోట నర్సింగ్, ఫీజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలనీ, ఇందుకోసం కామన్ పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనా చోంగ్తు, కమిషనర్ కర్ణన్, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాచ్చి పాల్గొన్నారు.

వరంగల్, ఎల్బీనగర్, సనత్ నగర్, అల్వాల్‌లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని సీఎం ఈ సందర్భంగా ఆదేశించారు. వైద్యుల కొరత లేకుండా చూసేందుకు మెడికల్ కాలేజీలను ఆస్పత్రులకు అనుసంధానం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇంకా ప్రారంభానికి నోచుకోని మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. కొడంగల్‌లో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని అధికారులకు సూచించారు.

బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని సీఎం అన్నారు. ఆ ఆస్పత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం, వరంగల్, నల్గొండ ...10లో

విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లకు ఉద్వాసన

నిబంధనలకు విరుద్ధంగా ఉన్నారని పేర్కొన్న ప్రభుత్వం

- 11 మందిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ
- కొత్త డైరెక్టర్లను నియమించే వరకూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో నియమితులైన 11 మంది విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లకు ప్రభుత్వం ఉద్వాసన పలికింది. తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్(టీఎస్ఎస్‌పీడీసీఎల్)కు చెందిన ఏడుగురు, తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన ఐదుగురు డైరెక్టర్లను తొలగిస్తూ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్ల నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు 18, 45 ప్రకారం వారి పదవీ కాలం రెండేండ్లుగా పరిగణిస్తారు. సంస్థ అవసరాల దృష్ట్యా ఆ కాలాన్ని ఒక సంవత్సర చొప్పున రెండు సార్లు పొడగించడానికి అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఏ డైరెక్టరయినా గరిష్టంగా 4 ఏండ్లకు మించి పదవిలో కొనసాగడానికి వీలు లేదు. అయితే గత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా వారి పదవి కాలాన్ని ఇష్టానుసారంగా పొడిగించింది. సదరన్ సంస్థకు చెందిన టి.శ్రీనివాస్, నార్తన్ సంస్థకు చెందిన బి.వెంకటేశ్వర్ల నియామకమే నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని ప్రభుత్వం పేర్కొంది. వారు ఏకంగా పదేండ్లకు పైగా కొనసాగుతున్నారని తెలిపింది. వీరిద్దరి తర్వాత జె.శ్రీనివాస్ రెడ్డి తొమ్మిదేండ్ల రెండు నెలలు పదవిలో ఉన్నారు. జి.పర్వతం, సీహెచ్. మదన్‌మోహన్ రావు, ఎస్.స్వామిరెడ్డి, పి.మోహన్‌రెడ్డి, పి.సంధ్య, పి.గణపతి ఐదేండ్ల ...11లో

విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ల ముట్టడి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీలు

- మెస్‌చార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్
- అధికారులకు వినతులు

వివరాలు 3లో..



పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఉప ముఖ్యమంత్రికి ఎస్ఎఫ్ఐ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను సోమవారం హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, విశ్వవిద్యాలయాలకు జూన్ నుంచి డైట్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయలేదని తెలిపారు. తక్షణమే వాటిని విడుదల చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రూ.7,200 స్కాలర్‌షిప్, ఫీజు ...3లో

ప్రక్షాళనలో భాగంగా నూతన కమిటీలు

బలోపేతం కోసం బీఆర్ఎస్ నిర్ణయం

- కీలకాంశాలపై అధ్యయనం కోసం రీసెర్చ్ వింగ్స్
- ప్రభుత్వ నిర్ణయాలు, వైఫల్యాలపై సమీక్షకు ప్రత్యేక టీమ్‌లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై సమీక్షల అనంతరం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధిష్టానం.. పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు సన్నద్ధమవుతున్నది. ఇందులో భాగంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ఉన్న పలు కమిటీల్లో మార్పులు చేర్పులు చేయనున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



సీనియర్లు, ముఖ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఎంపీ ఎన్నికల సన్నద్ధత కోసం ఇప్పటికే లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలను పూర్తి చేసిన గులాబీ పార్టీ.. ప్రస్తుతం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్షలను నిర్వహిస్తోంది. వీటికి సమాంతరంగా నూతన కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ముఖ్యంగా నైపుణ్యాలున్న యువత ...11లో



ప్రమాణ స్వీకారం కోసం ఎమ్మెల్సీల

ఎదురు చూపు

సమాచారం లేకుండానే వచ్చారు : మండలి చైర్మెన్ గుత్తా

- ఆరోగ్యం బాగా లేకపోవడంతో మండలికి రాలేక పోయానంటూ వివరణ
- సోషల్ మీడియాలో ఈ అంశమే హాట్ హాట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు కోదండ రామ్, అమీర్ అలీఖాన్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అనేది చర్చనీయాంశంగా మారింది. సోమవారం ఆ ఇద్దరు మండలిలో రెండు గంటలకు పైగా ఎదురు ...11లో



అప్రమత్తంగా

లేకుంటే

కేరళలోనూ మణిపూర్ తరహా హింస

- మోడీ పాలనలో అంతా వినాశనమే
- వారు చెప్పేవన్నీ అబద్ధాలే
- పేదరికం, నిరుద్యోగం, రుణభారం పెరిగిపోతున్నాయి : రాజకీయ ఆర్థికవేత్త పరకాల హెచ్చరిక

వివరాలు 10లో..

అటవీ, రెవెన్యూ భూసమస్యలు కొలిక్కి వచ్చేనా?

ధరణి కమిటీ నిర్ణయించిన ఉమ్మడి సర్వేపై అనుమానాలు

- గతంలోనూ ఫలితమివ్వని జాయింట్ సర్వే
- సమగ్ర భూ సర్వేనే పరిష్కారం అంటున్న నిపుణులు
- కమిటీ సభ్యుల మధ్య కొరవడిన సమన్వయం
- మధ్యంతర నివేదిక మరింత ఆలస్యమయ్యే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టా ఉంది. కాని మోఖమీద భూమి లేదు. ఎందుకంటే ఈ భూమి మాదంటూ అటవీ అధికారులు సదరు పట్టాదారున్ని తరిమి, కందకం తవ్వి కంచె కట్టారు. ఎదురు తిరిగితే కేసులు పోలీసు స్టేషన్లు.. అయినా పంచాయితి తెగలేదు. చివరికి ఉమ్మడిగా రెండూ శాఖల అధికారులు సర్వే చేపట్టారు. ఇది మా భూమని రెవెన్యూ శాఖ

- కమిటీ తీరుపై సర్కార్ అసంతృప్తి

అధికారులు, ఇది మా భూమని అటవీ శాఖ అధికారులు.... మా సర్వే కరెక్టంటే... మా సర్వే కరెక్టని ఇరు వర్గాల వాదులాట... పాతికేండ్ల క్రితం పలు గ్రామాల్లో అటవీ రెవెన్యూ భూ వివాదాల పరిష్కారం కోసం చేపట్టిన జాయింట్ సర్వే సంగతులివి.... కొంత మంది స్థానిక అధికారులను మేనేజ్ చేసుకుని ఉపశమనం పొందారే తప్ప ఇప్పటికీ గ్రామాల్లో సమస్య అలాగే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి కమిటీ ఈ సమస్య పరిష్కారానికి గతంలో విఫలమైన ఉమ్మడి సర్వేనే చేపడుతామని ప్రకటించింది. ఈ సర్వేపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమగ్ర భూ సర్వే చేపడితే గాని సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావని భూ ...11లో



రెండు కుటుంబాల్లో ఆరుగురు మృతి

కుక్కను తప్పించబోయి బోల్తాపడిన కారు


(ఫైల్)

వేగంగా ఢీకొట్టి వెళ్లిన లారీ

- దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా మిర్యాలగూడలో ఘటన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మరికొన్ని నిమిషాల్లో ఇంటికి చేరుకుంటామనేలోపు లారీ రెండు కుటుంబాలను కబలించింది. కుక్కను తప్పించబోయి బోల్తా పడిన కారును లారీ వేగంగా ఢీకొట్టడంతో ఆరుగురు మృతి చెందారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణమానసి కాలనీ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలంలోని నందిపాడు గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ చెరుకుపల్లి మహేష్ (35) , అతని భార్య జ్యోతి(30), కుమార్తె రిషిత(8), కేబుల్ ఆపరేటర్‌గా పని చేస్తున్న అతని తోడల్లుడు వలిగొండ మండలం గోల్నేపల్లి గ్రామానికి చెందిన బొమ్మ మచ్చేందర్(38), అతని భార్య మాధవి, కుమారుడు లియన్సీ(2) ఈనెల 26న దైవదర్శనాలకు కారులో వెళ్లారు. వీరితోపాటు స్నేహితులు కూడా కారులో బయల్దేరారు. ఏపీలోని పెద్దగ్రంచిపోలు, విజయవాడ, ఈనెల 27న మచిలీపట్నం, 28న మోపిదేవి దైవ దర్శనం చేసుకున్నారు. తిరిగి వస్తూ ఆదివారం రాత్రి పది గంటల సమయంలో దామరచర్ల మండలం కొండ్రపోలు వద్ద దాబాలో భోజనం చేశారు. ఆ తర్వాత ఇంటికి కూత వేటు దూరం లో అద్దంకి నార్కట్ పల్లి రహదారిపై కృష్ణమానస కాలనీ సమీపంలో కుక్కను తప్పించబోయి కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. రోడ్డుకు మరో వైపు పల్టీ కొట్టి పడిపోగా.. అదే సమయంలో గుంటూరు వైపు వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టడంతో కారులో ఉన్న ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు అక్కడిక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన మాధవికి ఏరియా స్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం ఆమె మృతి చెందింది. జ్యోతి, మాధవి సొంత అక్కాచెల్లెళ్లు. లారీ ఆగకుండా వెళ్లగా అద్దంకి వద్ద పోలీసులు పట్టుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. డీఎస్పీ వెంకటగిరి, టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలా నికి చేరుకొని ప్రమాదం వివరాలు తెలుసు కున్నారు. మృతదేహాలను ఏరియాస్పత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.

పలువురు పరామర్శ

బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు పరామర్శించారు. ఏరియా ఆస్పత్రిలో మృతదేహాలను సందర్శించి కుటుంబీకులను ఓదార్చారు. వెంట మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తలకొప్పుల సైదులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లాధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, నాయుడు ఉన్నారు.

అన్నీ తానైన మేనత్త..

సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని నాగులపాడు అన్నారం గ్రామానికి చెందిన నారాయణ - మంగమ్మ దంపతుల కుమార్తెలు జ్యోతి, మాధవి. నారాయణ మద్యానికి బానిసై ఇంటి విషయాలను పట్టిం చుకోకపోవడంతో భార్యాభర్తలు 13 ఏండ్ల కిందట విడిపోయారు. దాంతో మంగమ్మ తల్లి గారైన బేతవుల్లో ఉంటోంది. అప్పటికే 16 సంవత్సరాల వయస్సున్న జ్యోతి, 13 ఏండ్లు ఉన్న మాధవిని మిర్యాలగూడలో ఉంటున్న మేనత్త దేవులపల్లి పద్మ-నాగభూషణం దత్తత తీసుకున్నారు. వారికి అప్పటికే ఒక కుమారుడు ఉన్నాడు. అయినా, ఇద్దరు అమ్మాయిలను మేనత్త చదివించి.. పెండ్లిళ్లు చేసింది. జ్యోతికి మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడుకు చెందిన మహేష్‌తో వివాహం జరిగింది. మాదవికి గోల్నేపల్లికి చెందిన మచ్చేందర్‌తో వివాహమైంది. ఇరు కుటుంబాలు దైవదర్శనం కోసం వెళ్లి ప్రాణం కోల్పోడంతో మిర్యాలగూడలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.



కారు పోయింది సర్వీసింగ్‌కే..

- బీజేపీ వచ్చాకనే మనం బొట్టు పెట్టుకోవడం నేర్చుకున్నామా..
- చేవెళ్లలో గులాబీ జెండా ఎగురవేద్దాం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పార్టీ చేవెళ్ల, పరిగి అసెంబ్లీ నియోజకవర్గాల విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-చేవెళ్ల

రైతులను చెప్పుతో కొడతామంటున్న కాంగ్రెస్‌ను ఓటుతో కొడదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని చేవెళ్ల, పరిగి నియోజకవర్గాల పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 14 ఏండ్లపాటు కారు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉరికిందని, అదేవిధంగా తెలంగాణ వ్యాప్తంగా తిరిగిందన్నారు. ప్రస్తుతం కారు సర్వీసింగ్‌కు మాత్రమే పోయిందని తెలిపారు. ప్రజలు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారనీ, అందులో బలంగా మన వాణిని వినిపిస్తామనీ అన్నారు. 14 సీట్లలో చాలా తక్కువ మెజార్టీతో ఓడిపోయామని తెలిపారు. ఇప్పటి వరకు రెండెకరాల వరకే రైతుబంధు వచ్చిందని, రేవంత్ ఇస్తానని చెప్పిన రూ.15 వేలు ఎక్కడని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇబ్బందులకు గురి చేయకుంటే రూ. 7,500 కోట్లు 70 లక్షల మంది రైతుల అకౌంట్‌లలో పడేవన్నారు. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ సామాన్య కార్యకర్త మాట్లాడే దానికంటే అధ్వానంగా ఉందన్నారు. మన నాయకుడు పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వస్తారని తెలిపారు.

బీజేపీ దేశానికి, రాష్ట్రానికి చేసిందేమీ లేదు

బీజేపీ వచ్చాకే మనం బొట్టు పెట్టుకోవడం నేర్చుకున్నామనేలా ఆ పార్టీ నేతలు మాట్లాడున్నారని కేటీఆర్ విమర్శించారు. ఐటీఐఆర్‌పై బండి సంజయ్ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. తెలంగాణ కోసం పార్లమెంట్‌లో మాట్లాడేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. వ్యక్తిగత విభేదాలు పక్కకు పెట్టి అందరూ కలిసి పని చేయాలని, చేవెళ్లపై గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. వికారాబాద్ జిల్లా పూడూర్‌లో చేపట్టే నేవీ ర్యాడర్ స్టేషన్‌పై ప్రజాభిప్రాయం చేపట్టాలని డిమాండ్ చేశారు. నేవీ ర్యాడర్‌కు 12లక్షల చెట్లు కొట్టేయ డం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఇందుకు వ్యతి రేకంగా పోరాడే వారికి బీఆర్ఎస్ మద్దతుంటుందని చెప్పారు.

సమావేశానికి చేవెళ్ల ఎమ్మెల్యే దూరం

చేవెళ్లలో నిర్వహించిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరు కాలేదు. రెండ్రోజుల కిందటే ప్రోగ్రామ్ ఫిక్స్ చేశారు. అయితే ఎమ్మెల్యే ఒక రోజు ముందు నుంచే అంటీముట్టనట్టు వ్యవహరిస్తూ వచ్చారు. ఈ విషయంపై ఆరా తీస్తే ఇంట్లో ఎమ్మెల్యే కాలుజారి పడినట్టు కేటీఆర్‌కు సమాచారం ఇచ్చారు. నగరంలోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు సభలో పార్టీ శ్రేణులు ప్రకటించారు. కొంతమంది మాత్రం కావాలనే ఎమ్మెల్యే రాలేదాని చర్చించుకుంటున్నారు. ఈ సమావేశాల్లో మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, నాయకులు పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మానాక్సియా కార్మికుల ధర్నా

- మద్దతు తెలిపిన సీఐటీయూ

నవతెలంగాణ - ఐడీఏ బొల్లారం

తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం మానాక్సియా కార్మికులు ధర్నా చేశారు. ధర్నాకు సీఐటీయూ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య మాట్లాడుతూ.. కలెక్టర్, డీసీఎల్ జోక్యం చేసుకొని మానాక్సియా పరిశ్రమ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. పరిశ్రమ యాజమాన్యం కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. ఏ ఒక్క చట్టాన్నీ అమలు చేయలేదన్నారు.

కార్మికులకు ఎలాంటి నష్టపరిహారం, సెటిల్మెంట్ చేయకుండా యంత్రాలను తరలించడం అత్యంత దుర్మార్గమన్నారు. కార్మికులకు ఎందుకు న్యాయం చేయలేదో బీఎంఎస్ సమాధానం చెప్పాల న్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. కార్యక్రమంలో రాజు, విజయ్ న్యాయవాది, లతిప్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

వ్యక్తిపై ఎలుగుబంటి దాడి.. తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చంద్రుగొండ


(ఫైల్)

భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలంలో ఎలుగుబంటి కలకలం సృష్టించింది. ఉదయం వాకింగ్ చేస్తున్న వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో ఆయన పరిస్థితి విషమంగా మారింది. చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన నల్లమోతు రామారావు(58) సోమవారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో మద్దుకూరు ప్రాజెక్ట్ కట్టపై నడుస్తున్నాడు. వెనుక నుంచి ఎలుగుబంటి ఒక్కసారిగా అతనిపై దాడి చేసింది. ఆయన ఆరుపులు విని చుట్టుపక్కల ఉన్న రైతులు, గ్రామస్తులు కూడా గట్టిగా కేకలు వేయడంతో వెలుగుబంటి వెళ్లిపోయింది. ఈ దాడిలో రామారావు తలకు తీవ్ర గాయం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం విజయవాడ తరలించారు. గతంలో ఎన్నడూ కూడా ఇలాంటి ఘటనలు జరగలేదని.. ఎలుగుబంటి దాడితో రైతులు, గ్రామస్తులు, ఆందోళన చెందుతున్నారు. రామారావు పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





ఉద్యాన హబ్‌గా అశ్వారావుపేట

పండ్ల తోటలకు అనువైన నేలలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-అశ్వారావుపేట



ఉద్యాన పంటలకు అశ్వారావుపేట ప్రాంతం అనువైనది అయినందున భవిష్యత్‌లో ఉద్యాన హబ్‌గా మారుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ ప్రాంతం నేలలు ఉద్యాన పంటలకు అనుకూలమని శాస్త్రవేత్తలు సైతం నిర్ధారించారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని పామాయిల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో నిర్మిస్తున్న పవర్ ప్లాంట్‌ను, దమ్మపేట మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని సోమవారం మంత్రి పరిశీలించారు. అనంతరం పవర్ ప్లాంట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. రైతు ఆర్థికంగా నిలబడాలంటే ఒకే వ్యవసాయ క్షేత్రంలో మూడు, నాలుగు రకాల పంటలను సాగు చేయాలని సూచించారు. ఒక పంట వల్ల నష్టం వాటిల్లినా ఇతర పంటల ద్వారా ఆర్థిక భరోసా కలుగుతుందని చెప్పారు. ఇప్పటికే ఆయిల్ పామ్, కొబ్బరి, జీడీ వంటి ఉద్యాన పంటలతోపాటు కూరగాయల సాగు అత్యధికంగా సాగవుతుందని వివరించారు. ఉద్యాన తోటల్లో అంతర పంటల సాగు రైతుకు ఎంతో మేలు కలిగిస్తుందని చెప్పారు. కోకో, వక్క, జాజి వంటి అంతర పంటల సాగు వైపు రైతులు ఆసక్తి చూపటం శుభ పరిణామమన్నారు. పామాయిల్, కొబ్బరి తోటల్లో అనుకూలమైన అంతర పంటలను గుర్తించి రైతులను ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహి స్తుందని చెప్పారు. నాడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పామాయిల్ మొక్క నాటి సాగును ప్రోత్సహించారని, నేడు సిరులు కురిపిస్తోందని చెప్పారు. ఆయిల్‌పామ్ సాగుకే బంగారు భవిష్యత్ ఉంటుందని చెప్పారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా పామాయిల్ ఫ్యాక్టరీలో రూ.30 కోట్లతో పవర్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఆయిల్‌ఫెడ్ ఏడాదికి రూ.2.50 కోట్ల విద్యుత్ బిల్లులు చెల్లిస్తోందని, ఈ ఆర్థిక భారం రైతుపై పడకుండా సొంతంగా పామాయిల్ ముడి సరుకుతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవాలనే ఉద్దేశంతో ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

మంత్రి వెంట ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్‌రెడ్డి, డివిజనల్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ, అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీల మేనేజర్‌లు ఎం.నాగబాబు, కల్యాణ్ గౌడ్, మండల పరిషత్ కో - ఆప్షన్ సభ్యులు ఎస్.కె.పాషా, రైతు నాయకులు ఆలపాటి రామ్మోహనరావు, రామచంద్ర ప్రసాద్, బండి భాస్కర్, బత్తిన పార్థసారథి, నార్లపాటి రాములు, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ చౌదరి, పాలవలస జీవన్రావు, నార్లపాటి మహేష్ తదితరులు ఉన్నారు.

మంత్రి కోమటిరెడ్డి, జెడ్పీ చైర్మెన్ వాగ్వాదం

హామీలపై పరస్పరం విమర్శలు

- సందీప్‌రెడ్డిని పక్కకు తీసుకెళ్లిన పోలీసులు
- అధికారిక కార్యక్రమంలో ఘటన

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సోమవారం బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో జెడ్పీ చైర్మెన్ సందీప్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. అధికారం చేపట్టి 50 రోజులు గడుస్తున్న నేటికీ రైతుబంధు అందలేదని, రైతుబంధుపై మంత్రి కోమటిరెడ్డి బొమ్మలరామారం సందర్శించినప్పుడు చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. దీంతో మంత్రి వెంటనే కలగజేసుకొని రైతుబంధుపై చేసిన వ్యాఖ్యలకు తాను ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని తెలిపారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు తీవ్రస్థాయిలో స్పందిస్తూ.. రేవంత్‌రెడ్డి వేలి గోటికి కూడా కేటీఆర్ సరిపోరన్నారు. అలాగే భువనగిరి నియోజకవర్గ నియోజకవర్గానికి మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని.. ఆయన తనయుడని సందీప్‌రెడ్డిని జెడ్పీ చైర్మెన్‌ను చేశారని.. కానీ సందీప్‌రెడ్డి కనీసం వార్డు సభ్యునిగా కూడా పనికిరారని వ్యాఖ్యానించారు. దాంతో సందీప్‌రెడ్డి కలగజేసుకుని వ్యక్తిగత దూషణలకు పోవడం సరికాదన్నారు. ఈ క్రమంలో పరస్పర విమర్శలు.. మాటామాటా పెరగడం.. మరోవైపు కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు దూసుకురావడంతో ఏసీపీ, డీసీపీ, పోలీస్ సిబ్బంది జెడ్పీ చైర్మెన్‌ను బలవంతంగా పక్కకు తీసుకెళ్లారు. అనంతరం జెడ్పీ చైర్మెన్ మీడియాతో మాట్లాడు తూ.. హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయిస్తారా అని, అంతేగాకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఆ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తాం..

'నారాయణ పేట-కొడంగల్'పై మంత్రి ఉత్తమ్ హామీ

వివరాలు వెల్లడించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నారాయణపేట్, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని త్వరలో ప్రారంభిస్తామంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు వాకేటి శ్రీహరి ముదిరాజ్, చిట్టెం పర్ణికారెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీ చందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం వద్దగల మీడియా పాయింట్‌లో వారు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదంతో నాడు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్‌నగర్ నీటి ప్రాజెక్టులకు నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల వద్ద ఫొటోలు దిగి అంతా తామే చేసినట్టు ఫోజులిచ్చారని విమర్శించారు. నారాయణ పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టేందుకు జీవో నెం 69 తీసుకొచ్చినా..గత ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా అది మూలన పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష ఎకరాలకు పైగా సాగునీరందించే ఆ ప్రాజెక్టు పూర్తయితేనే ఆ ప్రాంతం పచ్చబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తుత నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వివరించామని తెలిపారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. వాకేటి శ్రీహరి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, పర్ణికారెడ్డి, మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కోయల్ సాగర్ ప్రాజెక్టును అదనంగా మరో రెండు టీఎంసీల నీటి సామర్థ్యంతో విస్తరించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకు పోయినట్టు తెలిపారు.ఉమ్మడి జిల్లాలో గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులకు పూర్తి చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి ఆంధ్ర కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రాజక్టులను నీరుగార్చారనీ, ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదని విమర్శించారు.

నియంతలా కేటీఆర్ వ్యాఖ్యలు

- సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
- నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలను అవమానించేలా ఆయన వ్యాఖ్యలు
- ఎన్నికల షెడ్యూల్‌లోపు ఢిల్లీలోని ఉమ్మడి భవన్‌పై స్పష్టత వస్తుందని వెల్లడి
- ఢిల్లీలోని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి కేటీఆర్ నియంతలా మాట్లాడుతున్నారని ఢిల్లీలోని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి అన్నారు. రాజ్యాంగ బద్ధ హోదాలో ఉన్న సీఎంను అవమానిస్తూ... అప్రజాస్వామికమైన కామెంట్లు చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించిలా ఉన్నాయన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ చరణ్ కౌశిక్ యాదవ్, భూపతి రెడ్డి, ఇతర ముఖ్యనేతలతో కలిసి ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టగానే ప్రగతి భవన్ గేట్లు బద్దలుకొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కల్పించారన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అలాంటి వ్యక్తి ఎవరి కాలిగోటికి సరిపోడో కేటీఆర్ చెప్పాలన్నారు. ప్రతిపక్షపార్టీ నేతగా నిర్మాణాత్మకంగా సలహాలు ఇస్తే తీసుకుంటామని, అంతేకాని అహంకార పూరిత వ్యాఖ్యాలు చేస్తే ఊరుకోమన్నారు. సీఎంను విమర్శిస్తూ.... ఇటీవల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే ఢిల్లీలోని ఉమ్మడి భవన్ విభజన పూర్తవుతుందని మల్లు రవి అన్నారు. భవన్ విభజన అంశానికి సంబంధించి సోమవారం కేంద్ర హోం శాఖ అడిషనల్ సెక్రటరీతో భేటీ అయినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఏపి ప్రభుత్వాల ప్రతిపాదనలపై అధికారులతో చర్చించామన్నారు.

ఏసీబీ వలలో హెడ్ కానిస్టేబుల్

- రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం టూటౌన్ హెడ్ కానిస్టేబుల్ రూ.50వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు సోమవారం పట్టుకున్నారు. 2022లో ఆస్తి వివాదాల కారణంగా విశ్రాంత ఎస్ఐ బుర్ల రామారావు కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగు తున్నాయి. దీంతో తండ్రి తనను మోసం చేసినట్టు తండ్రి, సోదరులపై కూతురు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

రామారావు, అతని కుమారులకు 41సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేయాల్సి ఉంది. ఈ నోటీసులు జారీ చేయకుండా ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, రైటర్ పగడాల కోటేశ్వరరావు తన వద్దే ఉంచుకున్నారు. ఆ నోటీసులు జారీ చేయకుండా ఉండటం కోసం లంచం డిమాండ్ చేశారు. దాంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం మధ్యాహ్నం రామారావు కుమారుడు విష్ణు వద్ద నుంచి హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు రూ.50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

రేపు హన్మకొండలో సీఐటీయూ బహిరంగ సభ

- ఫిబ్రవరి 3 వరకు జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హన్మకొండలో బుధవారం నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు తమ యూనియన్ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగుతాయనీ, 31న వేలాది మంది కార్మికులతో నిర్వహించబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు.

సమావేశాల నిర్వహణకు ఆహ్వాన సంఘం ఏర్పాట్లు చేస్తున్నదనీ, 31న హన్మకొండలోని వెయ్యి స్తంభాల గుడి నుంచి పబ్లిక్ గార్డెన్స్ వరకు వేలాది మందితో భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే బహిరంగ సభలో సీఐటీయూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బీవీ.రాఘవులు, సీఐటీయూ అఖిల భారత ప్రధన కార్యదర్శి తపన్‌సేన్, కోశాధికారి ఎం.సాయిబాబు ముఖ్య అతిథులు పాల్గొంటారని తెలిపారు. ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్, కార్మిక సమ్మెకు ముందు జరుగుతున్న ఈ సమావేశాలకు ప్రాధాన్యత నెలకొందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మోడీ సర్కారు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై లోతుగా చర్చించి సమగ్ర కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు.

విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ల ముట్టడి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీలు మెస్‌చార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ : అధికారులకు వినతులు


నల్లగొండ లో


కరీంనగర్‌లో

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం కలెక్టరేట్లను ముట్టడించారు. భారీ ప్రదర్శనలు నిర్వహించారు. వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లుఅద్దె భవనంలో కొనసాగుతున్నాయని, వాటికి సొంత భవనాలు నిర్మించాలని నినాదాలు చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

నవతెలంగాణ- విలేకరులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజినీరింగ్ కళాశాల నుంచి నూతన కలెక్టరేట్ భవనం వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం గేటు ఎదుట బైటాయించారు. లోనికి అనుమతించాలని నినాదాలు చేయడంతో పోలీసులు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం కలెక్టర్ ప్రియాంక అలాకు సమస్యలపై మెమోరాండం అందజేశారు.

నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం కలెక్టర్ హరిచందన దాసరికి వినతిపత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. విద్యారంగ సమస్యలపై అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్‌లో తెలంగాణ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ తీసి, కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా అనంతరం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి నేతృత్వంలో అధ్యక్షుడు లెనిన్ గువేరా, రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య తదితరులు వినతిపత్రం అందజేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి.. ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ములుగు జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌తోపుకు వినతిపత్రం అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు.


భువనగిరిలో


మహబూబ్‌నగర్‌లో

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ వసతిగృహాలకు శాశ్వత భవనాలను నిర్మించాలని కోరారు. పెరిగిన ధరలకనుగుణంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలకు మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్ ఉన్న మెస్, కాస్మొటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. హాస్టళ్ల మరమ్మత్తుల భాధ్యతను గురుకులాల తరహాలో ఇంజినీరింగ్ శాఖకు ఇవ్వాలని సూచించారు. ప్రీమెట్రిక్ విద్యార్థులకు నెలకు రూ.రెండు వేలు, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు రూ.నాలుగు వేలు వృత్తి విద్యా, విశ్వవిద్యాలయ విద్యార్థులకు నెలకు రూ.ఐదు వేలు అందించాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వందెకరాల భూమిని హైకోర్టు నూతన భవన నిర్మాణానికి కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 55ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



రాముని పేరిట రాజకీయాలా..?

- అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రాహుల్ మాటను నిజం చేయడానికి కసరత్తు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ - ముషీరాబాద్

"రాముడు అందరి దేవుడు. కానీ, మతం పేరిట ప్రజలను విభజించి.. రాముడి పేరిట రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని రాంనగర్ వీఎస్టీ ఫంక్షన్ హాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరి కోసం పని చేసే వారిని పార్లమెంటు ఎన్నికల్లో గెలిపిస్తే హైదరాబాద్‌కు అవమానం అన్నారు. అన్ని వర్గాలు, మతాలకు చెందిన.. అందరి కోసం పనిచేసే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. స్వేచ్ఛగా, స్వతంత్రంగా, ధైర్యంగా బతుకొచ్చన్న నమ్మకాన్ని కల్పించే విధంగా లా అండ్ ఆర్డర్‌ను పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆస్తులు సృష్టించి ప్రపంచ పర్యాటక కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తే.. విలువైన భూములను గత బీఆర్ఎస్ పాలకులు కొల్లగొట్టారని విమర్శించారు. విలువైన భూములను ఆక్రమించుకుని, లక్షల కోట్ల రూపాయల దోపిడీ చేసి ఫామ్‌హౌజ్‌లు కట్టుకోవడం తప్ప హైదరాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదన్నారు. అది సరిపోనట్టు అధికారం కోల్పోగానే కాంగ్రెస్ ప్రభుత్వంపైన బీఆర్ఎస్ నాయకులు అడ్డగోలుగా నోరు పారేసుకుంటున్నారన్నారు. పరిపాలించే నాయకులు ప్రజలకు ఆదర్శవంతంగా ఉండాలే తప్ప వీధి రౌడీల్లా మాట్లాడటం ఏం సంస్కారం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి నాణ్యమైన కరెంటు ఉత్పత్తి అయ్యేవిధంగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. దేశంలో సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీకి పునాదులు వేసిందే మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని వెల్లడించారు. బీసీ జనగణనపై క్యాబినెట్, అసెంబ్లీలో చర్చించి తీసుకుంటామని ప్రకటించారు. బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే బీజేపీకి వేసినట్టే అవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ యాదవ్, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడం సంతోష్‌కుమార్, ఏఐసీసీ మాజీ సభ్యులు ఆడం ఉమాదేవి, నాయకులు ఆడం సృజన్, వాజీద్ హుస్సేన్, అభిషేక్, బ్రహ్మాజీ, గణేష్, రవికుమార్, హిందమతి, అనిత, ఉదయ్‌కాంత్, ఎలిజబెత్, దీపక్ జాను పాల్గొన్నారు.

విద్యుత్‌పై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

- గతేడాది కంటే ఈ సారి ఎక్కువ సరఫరా చేశాం
- వేసవిలో విద్యుత్ కొరత లేకుండా చర్యలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యుత్ సరఫరాపై కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తాము అధికారం చేపట్టినప్పటి నుంచి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రం చీకట్లో ఉండాలని కలలు కంటున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా వీరుల నిజ స్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 2023 డిసెంబర్‌లో ప్రతి రోజు సగటున 207.7 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామనీ, 2022 డిసెంబర్‌లో సగటున 200 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా చేశారని చెప్పారు. 2024 జనవరి 1 నుంచి 28 వరకు, రాష్ట్రంలో సగటున 242.43 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామన్నారు. గతేడాది ఇదే కాలంలో సగటున 226 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా అయ్యిందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు విద్యుత్తు డిమాండ్‌ను తీర్చడానికి తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ రాష్ట్రాలతో జరిగిన ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం1200 మెగావాట్ల విద్యుత్‌ను ముందస్తుగా రిజర్వు చేసుకున్నామని చెప్పారు. వారికి కొరత ఉన్నప్పుడు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తుగా నిర్వహణ పనులు పూర్తి చేశామని తెలిపారు. విద్యుత్ సరఫరా విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలు, వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆ ఉద్యోగులకు కనీస వేతనమివ్వాలి

- కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్రశిక్ష,గిరిజన సంక్షేమ కాంట్రాక్టు ఉద్యోగులపై టీఎస్‌యూటీఎఫ్
- పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి
- పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి
- బీసీ గురుకులాల పనివేళలు మార్చాలి : ఉపముఖ్యమంత్రి భట్టికి వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విద్యాశాఖలో కేంద్ర ప్రాయోజిత పథకం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు (యూఆర్ఎస్), సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖలో సీఆర్టీలకు కనీస వేతనాలను అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితోపాటు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి, సీనియర్ నాయకులు పి మాణిక్ రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పును కూడా అమలు చేయలేదని తెలిపారు. వచ్చేనెలలో జరిగే కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు (పీఏబీ) సమావేశంలో సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ వారు పనిచేస్తున్న పోస్టుకు మినిమం టైం స్కేల్/బేసిక్ పే అమలు చేసేలా ప్రతిపాదనలను సమర్పించి ఆమోదింపజేయాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీలకూ బేసిక్ పే ఇవ్వాలని సూచించారు. ట్రెజరీలో ఆమోదం పొంది ఏడాది కాలంగా ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని కోరారు. బీసీ గురుకులాల పనివేళలు ఇతర గురుకులాలతో సమానంగా మార్చాలని సూచించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కా రానికి ప్రయత్నిస్తానంటూ ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

సందీప్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి తీరు దారుణం

- ఖండించిన కేటీఆర్, హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భువనగిరి జిల్లా జడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహరించిన తీరు సరికాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సందీప్ రెడ్డిపై మంత్రి నోరు పారేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు.

కోమటిరెడ్డి అహంకారంతో అన్న మాటలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సందీప్ రెడ్డిని అడ్డగోలుగా దూషించడం తగదని వారు పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి తక్షణం ఆయనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మొన్నటికి మొన్న రైతు బంధు అడిగిన రైతులను చెప్పులతో కొట్టాలంటూ కోమటిరెడ్డి వ్యాఖ్యానించటం ఆయన అహంభావానికి నిదర్శనమని కేటీఆర్, హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

పాలను పారబోసి నిరసన

పాడి రైతుల ధర్నా

- ధర్నాకు మద్దతు తెలిపిన సీపీఐ(ఎం)



నవతెలంగాణ-చేర్యాల

విజయ డెయిరీపై ఆధారపడి.. పాడి పరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్న చేర్యాల ప్రాంత పాడి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిద్దిపేట జిల్లా దూలిమిట్ట మండల కేంద్రానికి చెందిన పాడి రైతులు చేర్యాల మండల కేంద్రంలోని విజయ డెయిరీ పాలశీతలీకరణ కేంద్రం ఎదుట ధర్నా చేశారు. ధర్నాకు వెంకట మావో మద్దతు తెలిపి మాట్లాడుతూ.. సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణిని విడనాడి రైతుల క్షేమం కోసం ఆలోచించాలని కోరారు. డెయిరీ మేనేజర్, డిప్యూటీ డైరెక్టర్ ఇద్దరూ కుమ్మక్కై, లేనిపోని నిబంధనలు పెడుతూ.. స్వచ్ఛంగా, నిజాయితీగా పాలు పోస్తున్న రైతులను మూడు, నాలుగు నెలల నుంచి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలల్లో వెన్న శాతం లేదని, ఎల్లారు చూపడం లేదని, పాలల్లో ఉప్పు కలుపుతున్నారని సాకులు చెపుతూ పాలను తీసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. సరియైన రేటు ఇవ్వకుండా సకాలంలో డబ్బులు చెల్లించకుండా మొండికేస్తున్నారని విమర్శించారు. చేర్యాల మేనేజర్‌పై, సిద్దిపేట డిప్యూటీ డైరెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్యాటు, ఎల్లారు తీసే యంత్రాలు సరిగా సమకూర్చక అనేక లోపాలతో ఉన్నప్పటికీ మేనేజర్, డిప్యూటీ డైరెక్టర్ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సమస్యలను పరిష్కరించి రైతుల పాలను రోజూ తీసుకోవాలని.. లేనిపక్షంలో సీపీఐ(ఎం), రైతు సంఘం ఆధ్వర్యంలో పాడి రైతులను ఏకం చేసి పోరా టాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అంతకు ముందు రైతులు తెచ్చిన పాలను పారబోశా రు. కార్యక్రమంలో రైతులు దుబ్బుడు రాజీ రెడ్డి, నాగి శ్రీ మహేందర్ రెడ్డి, హరీష్, పోషమైన రమేష్, కూన బోయిన గణేష్, కూన బోయినరవి కుమార్, బడుగు సాయిలు, సీపీఐ(ఎం) నాయకులు బండకింది అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల శిక్షణను రెండు వారాల్లోగా పూర్తి చేయండి

- నిర్వహణలో పొరపాట్లు జరగకుండా చూడాలి : మాస్టర్ ట్రైనర్లకు సీఈవో వికాస్‌రాజ్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పీఓలు, ఏపీఓలకు మినహా అన్ని రకాల శిక్షణలను రెండు వారాల్లోగా పూర్తి చేయాలని మాస్టర్ ట్రైనర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. డీఎల్ఎంటీల కోసం సోమవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో వచ్చిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని పొరపాట్లు జరగకుండా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. డేటా ఎంట్రీ, స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఈవీఎంలు, వీవీపాట్ల తరలింపు, పోలింగ్ తర్వాత వాటిని మళ్లీ సరైన స్థలంలో సురక్షితంగా ఉంచడం, ఎంసీసీ రిపోర్టింగ్, వెబ్‌కాస్టింగ్ వంటి కొన్ని కీలకమైన అంశాల శిక్షణలో ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి దాని విజయంలో కీలకపాత్రది పోషిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది కాబట్టి కిందిస్థాయిలోని సబార్డినేట్ సిబ్బందిని అన్ని రకాలుగా సన్నద్ధం చేయాలని కోరారు. అవసరమైన సమాచారం, మార్గదర్శకాలను ఇప్పటికే ముద్రించి పంపిణీ చేశామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు అన్ని స్థాయిల్లోని వ్యక్తులందరికీ అవసరమైనప్పుడు సహాయ సహకారాలు, ఇతరత్రా మార్గదర్శకాలను అందిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఎన్నికలను సజావుగా, సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి పనినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అడిషనల్ సీఈవో, జాయింట్ సీఈవో కూడా మాస్టర్ ట్రైనర్లకు మార్గదర్శకాలు, సలహాలు, సూచనలను అందించారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది ఓటర్లతో ఎన్నికల నిర్వహణ వంటి భారీ కార్యక్రమానికి శారీరకంగా, మానసికంగా సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎవరి ప్రాముఖ్యత వారు తెలుసుకుని ఉండాలంటూ తొలుత డిప్యూటీ సీఈవోలు అబ్దుల్, హరి సింగ్ శిక్షకులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణ బృందం పాత్ర, పోలింగ్ రోజు ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్ నిర్వహణపై హెచ్ఎం కృష్ణ కుమార్ వివరించారు. ఎంసీసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, ఈ-రోల్ మొదలైన వాటిపై ఆర్డీవో సాయిరామ్ మాట్లాడారు. జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక, వల్నరబిలిటీ మ్యాపింగ్‌పై చాలా అంశాలను ఆర్డీవో వెంకటరెడ్డి వివరించారు. ఖర్చుల పర్యవేక్షణపై ఎస్ వెంకట్ పలు విషయాలను చెప్పారు. ఈవీఎం, వీవీపాట్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, పోస్టల్ బ్యాలెట్/ఇటీపీబీలు మొదలైన అంశాల నిర్వహణను ఆర్డీఓ రాజేశ్వర్ వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలపై వినయ్ కుమార్ సమగ్ర అవగాహన కల్పించారు.

పీసీసీ మాజీ అధ్యక్షులు పి.నర్సారెడ్డి మృతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పి.నర్సారెడ్డి (92) హైదరాబాద్ లో కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం ఉదయం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. 1931 సెప్టెంబర్ 22న నిర్మల్ జిల్లాలో జన్మించిన ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బీఏ ఎల్ఎల్బీ పట్టా పొందారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఆయన 1971 నుంచి 1972 వరకు పీసీసీ అధ్యక్షునిగా, 1978లో మాజీ సీఎం జలగం వెంగళరావు మంత్రి వర్గంలో నీటి పారుదల, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల మంత్రిగా పని చేశారు. 1991లో ఆదిలాబాద్ ఎంపీగా ఎన్నికై సేవలందించారు. నర్సారెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలిపారు. . సీఎంతో పాటు మంత్రి సీతక్క తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. నర్సారెడ్డి మరణం పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు సంతాపం తెలిపారు. అనంతరం ప్రజల సందర్శనార్థం ఆయన పార్థీవ దేహన్ని గాంధీభవన్‌కు తరలించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు జగ్గారెడ్డి తదితరులు నివాళులు అర్పించి నర్సారెడ్డి సేవలను గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు.

సాగర్ ఆయకట్టు పంటను కాపాడండి

- ఎడమ కాల్వ నీటిని విడుదల చేయాలి : రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్ళపాడు, మైనవారిగూడెం, ఉట్లపల్లి గ్రామాల్లో ఎండిపోతున్న పంట పొలాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. సాగర్ ఎడమ కాల్వ పరిధిలో పంట పొలాలను, పడిపోతున్న భూగర్భ జలాలను కాపాడాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు ఎకరానికి దాదాపు రూ.25 వేలు ఖర్చు పెట్టి పంట వేశారని, కంటికి రెప్పలాగా కాపాడుతూ వస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి అల్మట్టి నుంచి నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకుంటే రాబోయే రోజుల్లో తాగునీటికి కూడా ఇబ్బందిపడే పరిస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, గీతసంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, రైతుసంఘం మండల అధ్యక్షులు గోవిందరెడ్డి, నాయకులు చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు, నాగ్‌హుస్సేన్, గజ్జి శేఖర్, నాగయ్య ఉన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం 16న సమ్మెలోకి

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల రాష్ట్ర సదస్సులో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం వచ్చే నెల 16న తలపెట్టిన సమ్మెను కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ అధ్యక్షతన బీహెచ్ఇఎల్, బీఇఎల్, బీడీఎల్, మిధాని, ప్రాగా టూల్స్ తదితర కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల రాష్ట్ర సదస్సు జరిగింది. అందులో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ. చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డీ. యూసఫ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, ఏఐటీయూసీ సీనియర్ నేత వీఎస్. బోస్, తదితరులు మాట్లాడారు. మోడీ సర్కారు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, వ్యూహాత్మక అమ్మకాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ వంటి అనేక చర్యలతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు బలహీనపడుతున్నాయన్నారు. స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కారు విదేశీ బహుళజాతి సంస్థలకు లొంగి పనిచేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా సంస్థల వల్ల కోట్లాది ప్రజల ప్రజా ధనానికి భద్రత లభిస్తున్నదనీ, కొంతమేర సామాజిక న్యాయం అమలవుతున్నదని చెప్పారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవటానికి 30 ఏండ్లలో కార్మికవర్గం 22 దేశవ్యాప్త సమ్మెలు నిర్వహించిందని తెలిపారు. ప్రభుత్వరంగాన్ని కాపాడుకోవడానికి దేశవ్యాప్త గ్రామీణ బంద్ - సమ్మెలో సీపీఎస్‌యూ కార్మికులు పాల్గొనాలని కోరారు. సదస్సులో రవికుమార్, జె. రాఘవరావు, బాపూరావు, నారాయణరావు, విజయకుమార్ యాదవ్, యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

అ'నీతి'ష్

ఇది అనూహ్య పరిణామమేమి కాదు. వారాల్లో అవుతుందనుకున్న పనిరోజుల్లోనే పూర్తయింది. ఈ విషయంలో అధికారపక్షం ఎంత ఆనందపడిందో, విపక్షమూ అంతే ఉపశమనం పొందడం విశేషం. బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని, 'మహా ఘట్‌బంధన్'తో బంధం తెగిపోయిందని ఉదయం ప్రకటించి సాయంత్రం బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు నితీష్‌కుమార్. బీజేపీని మతతత్వ పార్టీ అని విమర్శిస్తూనే, అవకాశం వచ్చినప్పుడల్లా ఆ పార్టీవైపే చూడటం ఆయన అవకాశవాద రాజకీయానికి నిదర్శనం. ఇన్నిసార్లు దోస్తీలు మార్చి, ఊసరవెల్లితో పోటీపడుతూ అధికార పీఠాన్ని అట్టిపెట్టుకోవడం ఈ దేశంలో ఆయనకే చెల్లుతోంది.

> వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభంజనాన్ని నిలువరించే పటిష్ట కూటమి ఏర్పాటుకు పాట్నా వేదికగా తొలుత చొరవచూపింది నితీశ్‌కుమారే. ఆ దశలో ఆయన ఇచ్చిన బిల్డప్ అంతా ఇంతా కాదు. తీరా ఇండియా కూటమి ఏర్పాటయ్యాక.. కాంగ్రెస్‌కు, ప్రధాన విపక్షాలకు హ్యాండ్ ఇచ్చారు. 'విపక్ష కూటమి ప్రధాని అభ్యర్థిగా తాను మోడీని ఢీకొట్టే వీలు లేనప్పుడు ఎన్‌డీఏ గూటికే చేరిపోతే పోలా' అన్న ఆలోచనతో వడివడిగా పావులు కదిపారు. ఎంతైనా పదవీలాలస అలాంటిది మరి..!

జేడీ(యు), బీజేపీ, ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీల నాలుగు స్తంభాలాట సాగే బీహార్ యవనిక మీద అవసరానుగుణంగా కూటములు మార్చే కుటిల నీతికి కేరాఫ్ అడ్రస్ నితీశ్. 2005 మొదలు ఇప్పటిదాకా మధ్యలో తొమ్మిది నెలలు మినహా బీహార్ ముఖ్యమంత్రిగా చక్రం తిప్పుతున్న ఒకనాటి 'సుశాసన్ బాబు', తాజాగా తొమ్మిదోసారి ప్రమాణస్వీకారం చేశారు. రాజకీయ పుట్టి మునగకుండా కాచుకోవడంలో దిట్టగా, గాలివాలుకు తెరచాపలెత్తే కళలో స్రష్టగా 'ఫాల్తు రామ్' అన్న పేరునూ సంపాదించుకొన్నారు.



సార్వత్రిక ఎన్నికల ముంగిట 40 లోక్‌సభ స్థానాలున్న బీహార్‌లో మహా ఘట్‌బంధన్‌కు గండికొట్టి నితీష్ కుమార్ ఎన్‌డీఏ తీర్థం పుచ్చుకోవడం విపక్ష 'ఇండియా' బృందానికి ఒకింత గట్టి దెబ్బే. అయినా, ఇలాంటి వారితో ఎప్పటికైనా కష్టమే. 2013లో ప్రధాని అభ్యర్థిగా మోడీని అంగికరించక ఎన్‌డీఏ నుంచి వైదొలిగి, అప్పటిదాకా తిట్టిపోసిన ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లతో 'మహా ఘట్ బంధన్' ఏర్పాటు చేసి 2015లో పునరధికారం చేపట్టిన పెద్దమనిషి, 2017 నాటికి ఆ పొత్తును పెటాకులు చేసి కమల నాథులతో మళ్ళీ దోస్తీ కట్టారు. 2020 ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి గెలిచాక 2022లో మళ్ళీ కమలం పార్టీకి 'కటీఫ్' చెప్పి, వద్దనుకున్న లాలూ బంధాన్నే ముద్దుచేసి ఇప్పుడు మరోసారి అర్ధాంతరంగా ముంచేశారు. భిన్న కూటములతో నితీశ్ రాజకీయ కోలాటమిది! తన రాజకీయ జీవిత చదరంగంలో ఆయన ఇప్పటిదాకా వేసిన ఎత్తులు ఒక ఎత్తయితే, ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో 'పల్టీ మాస్టర్'గా పేరుపడ్డ ఆయన వేసిన రాజకీయ పిల్లిమొగ్గలను చూసి ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే.

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులంటూ ఎవరూ ఉండరనే సూత్రాన్ని తన అవకాశాల కోసం చక్కగా వాడేసుకున్నారు నితీశ్‌కుమార్. చొక్కా మార్చినంత ఈజీగా కూటమి మార్చేయడం, గెలుపు ఎటు మొగ్గుతుందో అటు జంప్ అయిపోవడం అంతా క్షణాల్లోనే! మిత్ర ధర్మం అనేది లేదు.. రాజకీయ లక్ష్యాలు, నైతికత వంటివి అసలే పట్టవు. పదవి కోసం ఎవరితోనైనా జతకట్టే తత్వం.. కాదు కాదు ఎంతకైనా దిగజారే నైజం ఆయన సొంతం. 'నిన్నటివరకు తిట్టిన వారిపై.. ఇవాళ సిగ్గు లేకుండా ప్రశంసలు గుప్పిస్తారు. నిన్న ప్రశంసలు గుప్పించిన వారినే ఇవాళ నిర్లజ్జగా తిట్టి... దటీజ్ నితీష్.. దటీజ్ హిజ్ నిజాయితీ' అంటూ.. ఫైర్ అవుతున్నారు నెటిజన్లు. అదేదో బూమరాంగ్ ఆడినట్టు.. షటిల్ బస్సు తిరిగినట్టు.. అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అటు తిరుగుతూ.. అవసరాలు తీర్చేసుకోవడంలో ఆయన ఒక ద్రష్ట.

ఎన్‌డీఏలోకి మళ్లీ వెళ్లే ప్రసక్తే లేదని నితీష్ భీష్మ ప్రతిజ్ఞ చేస్తే... ఆయన ప్రాధేయపడినా చేర్చుకునేందుకు సిద్ధంగా లేమని అమిత్‌షా కౌంటర్. ఇది జరిగి నేటికి సరిగ్గా ఏడాది. తాజాగా అదే బీజేపీ నుంచే ప్రతిపాదన వచ్చిందే తడవుగా నేడు సంకీర్ణానికి సై అంటూ ఆ గొడుగు కిందకు చేరటం నితీష్ కుటిల రాజకీయాలకు నిదర్శనం! వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభంజనాన్ని నిలువరించే పటిష్ట కూటమి ఏర్పాటుకు పాట్నా వేదికగా తొలుత చొరవచూపింది నితీశ్‌కుమారే. ఆ దశలో ఆయన ఇచ్చిన బిల్డప్ అంతా ఇంతా కాదు. తీరా ఇండియా కూటమి ఏర్పాటయ్యాక.. కాంగ్రెస్‌కు, ప్రధాన విపక్షాలకు హ్యాండ్ ఇచ్చారు. 'విపక్ష కూటమి ప్రధాని అభ్యర్థిగా తాను మోడీని ఢీకొట్టే వీలు లేనప్పుడు ఎన్‌డీఏ గూటికే చేరిపోతే పోలా' అన్న ఆలోచనతో వడివడిగా పావులు కదిపారు. ఎంతైనా పదవీ లాలస అలాంటిది మరి..! దీర్ఘకాలంగా అధికారం చెలాయిస్తున్నా బీహార్‌ను అభివృద్ధి పథాన నడపటంలో విఫలమైన ఆయన ప్రధాని పదవిపై ఆశలు పెట్టుకోవడమే విస్మయకరం. 2020 ఎన్నికల్లో సొంత పార్టీకి కేవలం 43 సీట్లే వచ్చినా తన వైఫల్యాలను, గ్రహించలేదు. ఇప్పుడు ఈ తాజా కప్పగంతులు ఆ పార్టీ భవిష్యత్తును మరింత ప్రమాదంలోకి నెట్టాయి. తన దారి.. అడ్డదారి అని ప్రూవ్ చేశారు బీహారీ 'సుశాసన్ బాబు'.

నిరుద్యోగపు కొరడా దెబ్బలు



ప్రభాత్ పట్నాయక్

స్వతంత్రం వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేనంత ఘోరంగా నిరుద్యోగం నేడు నెలకొని వుంది. ఈ పరిస్థితి దాపురించడానికి రెండు స్పష్టమైన కారణాలున్నాయి. మొదటిది: కరోనా మహమ్మారి కాలంలో విధించిన లాక్‌డౌన్ సమయంలో తీవ్రంగా ఉత్పత్తి పడిపోయింది. ఉద్యోగాలూ పోయాయి. ఆ తర్వాత కాలంలో ఉత్పత్తి కోలుకుంది కాని ఆ మేరకు ఉద్యోగాలు తిరిగి కల్పించడం జరగలేదు. 2019-20 (కరోనాకి ముందరి ఏడాది)తో పోల్చితే 2023-24లో జిడిపి వృద్ధి 18 శాతం దాకా ఉంటుందని అంచనా వేస్తున్నారు. కాని 2019 నుండీ ఇప్పటిదాకా ఉపాధి కల్పనలో వృద్ధి మాత్రం సున్నా. ఇది సిఎంఐఇ సంస్థ ప్రకటించిన గణాంకాలను బట్టి కనిపిస్తోంది. ఇలా ఎందుకు జరిగింది? కరోనా అనంతర కాలంలో ఉత్పత్తి కోలుకోవడం అనేది భారీ పరిశ్రమల్లో, పెద్ద సంస్థల్లో ఎక్కువగా జరిగింది. వాటితో పోల్చితే చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో వృద్ధి బాగా తక్కువగా జరిగింది. ఉపాధి అవకాశాలు భారీ పరిశ్రమల్లో తక్కువగా ఉంటాయి. అదే చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో అధికంగా ఉంటాయి. ఉపాధిని ఎక్కువగా కల్పించే పరిశ్రమల్లో ఉత్పత్తి అభివృద్ధి తక్కువగా జరగడంతో ఉపాధి అవకాశాల్లో వృద్ధి సున్నా అయిపోయింది.

> ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండడం అతడి లేదా ఆమె తప్పు కాదు. ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆ వ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకి చేతకాదని నిర్ధారణ అవుతోంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి (సోషలిజం కావాలి అని డిమాండ్ పెట్టడం అంటే ఆచరణలో అది నిరుద్యోగ సమస్యకు పరిష్కారాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయడమే ఔతుంది.)? సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి.


ఈ పరిస్థితికి మరో కారణం కూడా ఉంది. కరోనా రాక ముందే 2019 నాటికే దేశంలో నిరుద్యోగం పరిస్థితి తీవ్రంగా ఉంది. 1973లో చమురు ధరలు ఒక్కసారి పెరగడంతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరింది. దాని ఫలితంగా ఆర్థిక మాంద్యం ఏర్పడింది. అది పెద్దఎత్తున ఉద్యోగాల కోతకు, వేతనాల కోతకు దారి తీసింది. అప్పటి నిరుద్యోగం పెరుగుదల రేటు కన్నా కూడా 2019లో నిరుద్యోగం పెరుగుదల తీవ్రంగా ఉంది. నిజానికి ఈ నిరుద్యోగం నయా ఉదారవాద విధానాల అమలు వలన అనివార్యంగా వ్యక్తమయే ధోరణి. దీనికి కరోనా మహమ్మారితో కాని, ఆ తర్వాత కాలంలో కోలుకోవడంతో కాని ఏ సంబంధమూ లేదు. ఇక్కడ కొట్టవచ్చినట్టు మనకు ఒక విషయం కనిపిస్తోంది. నయా ఉదారవాద విధానాల అమలు మొదలుకాక ముసుపు కాలంతో పోల్చితే నయా ఉదారవాద కాలంలో జిడిపి వృద్ధి రేటు రెట్టింపు అయింది. ఇదే కాలంలో ఉపాధి కల్పన రేటు మాత్రం సగానికి సగం పడి పోయింది.

దేశంలో శ్రామికవర్గం సంఖ్య పెరుగుదల రేటు కన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది. ఆర్థిక వ్యవస్థ పై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిని హరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకుని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం. దీని వలన ఉత్పాదకత వేగంగా పెరిగింది కాని ఉపాధి అవకాశాలు దెబ్బ తిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో అంతవరకూ ఇస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మా నుకుని పట్టణాలకు వలసలు పోవడం మొద లుబెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది.

నయా ఉదారవాద విధానాలు పెట్టుబడిదారులకు అవధులు లేని స్వేచ్ఛనిస్తాయి. అలా ఇవ్వడం నిరుద్యోగాన్ని పెంచుతుంది. ఇదేవిధంగా జరుగుతుందో పరిశీలిద్దాం. ఉదాహరణకు ఒకానొక ఆర్థిక వ్యవస్థలో వంద యూనిట్ల ఉత్పత్తిని వంద మంది కార్మికులతో చేయిస్తున్నారనుకుందాం. అటువంటి వ్యవస్థలో ఆ వంద యూనిట్ల ఉత్పత్తినే యాభై మంది కార్మికులతోనే చేయించగల కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టారనుకుందాం. అప్పుడు యాభై మంది కార్మికుల ఉద్యోగాలు పోతాయి. తక్కిన యాభై మందికీ వేతనాలు పాత స్థాయిలోనే కొనసాగుతాయి తప్ప రెట్టింపు కావు కదా. ఐతే వేతనాల కోసం చేసే ఖర్చు సగానికి పడిపోతుంది. అప్పుడు పెట్టుబడిదారుడి లాభాల వాటా పెరుగుతుంది. దాని వలన ఆదాయాలలో అసమానతలు పెరుగుతాయి. వేతనాల వాటా తగ్గి లాభాల వాటా పెరగడం అంటే దాని వలన మార్కెట్‌లో సరుకుల వినియోగం ఆ మేరకు తగ్గిపోతుంది. అంతకు మునుపు వందమంది ఖర్చు చేయగల స్థితిలో ఉండేవారు. ఇప్పుడు వారు సగానికి తగ్గిపోయారు. అందుచేత మార్కెట్‌లో సరుకులకు డిమాండ్ కూడా ఆ మేరకు తగ్గిపోతుంది. ఉత్పత్తి అయిన సరుకులు మిగిలిపో తాయి. పెట్టుబడిదారుడు తన ఉత్పత్తిని ఆ మేరకు తగ్గించుకుం టాడు. దాని వలన మరి కొన్ని ఉద్యోగాలు పోతాయి.

ఐతే, ప్రముఖ ఆంగ్లేయ ఆర్థికవేత్త డేవిడ్ రికార్డో పెట్టుబడిదారుడి లాభాలు పెరిగాయి గనుక అతడు ఆ లాభాలను మళ్ళీ పెట్టుబడిగా పెడతాడు అని, దాని వలన అదనంగా ఉద్యోగాలు వస్తాయని భ్రమపడ్డాడు. అందువల్లనే అతడు కొత్త టెక్నాలజీ ప్రవేశపెట్టడం వలన నిరుద్యోగం పెరగదు అని భావించాడు. తాత్కాలికంగా టెక్నాలజీ కారణంగా పోయిన ఉద్యోగాలు అదనంగా పెట్టుబడి పెట్టడం వలన మళ్ళీ కల్పించబడతాయని అనుకున్నాడు. అలా లాభాలు పెరుగుతున్న కొద్దీ పెట్టుబడి దారుడు మరింత పెట్టుబడులు పెడుతూనే వుంటాడని, ఆ క్రమంలో టెక్నాలజీ వలన పోయే ఉద్యోగాల కన్నా కొత్తగా వచ్చే ఉద్యోగాలే ఎక్కువగా ఉంటాయని అతడు అనుకున్నాడు. కాని రికార్డో మార్కెట్‌లో సరుకులకు డిమాండ్ విషయంలో తలెత్తే సమస్యను పరిగణనలోకి తీసుకోలేదు. వేతనాల బిల్లు తగ్గుతున్నకొద్దీ కొనుగోలుశక్తి పడిపోయి డిమాండ్ తగ్గుతుంది. అప్పుడు పెట్టుబడిదారుడు తన పెట్టుబడిని తగ్గించుకుంటాడే తప్ప లాభాలు వచ్చాయి గాబట్టి అదనంగా పెట్టుబడి పెడదాం అని అనుకోడు. అందుచేత నిరుద్యోగాన్ని కలిగించే టెక్నాలజీ రానురాను మరింత నిరుద్యోగాన్ని పెంచుతుందే తప్ప తగ్గించదు.

ఎటువంటి నియంత్రణా లేని పెట్టుబడిదారీ వ్యవస్థ నిరంతరాయంగా కొనసాగే భారీ నిరుద్యోగాన్ని తీసుకొస్తుంది. ఒక పరిమిత స్థాయిలో రిజర్వుసైన్యంగా నిరుద్యోగం ఉన్నంతకాలమూ పెట్టుబడిదారీ వ్యవస్థ దానిని తట్టుకోగలుగుతుంది. టెక్నాలజీ ఆ పరిమిత నిరుద్యోగాన్ని తీవ్ర స్థాయికి తీసుకుపోతుంది. ఇదే సోషలిస్టు వ్యవస్థలోనైతే కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టడం వలన కార్మికుల పనిభారం తగ్గుతుంది. వారి వెసులుబాటు సమయం పెరుగుతుంది. అంతే కాదు, వారి వేతనాల బిల్లు ఏమాత్రమూ తగ్గదు. ఇందాకా చెప్పుకున్న ఉదాహరణనే సోషలిస్టు వ్యవస్థలో తీసుకుందాం. అప్పుడు కార్మికులు 100 మందికీ ఉద్యోగాలు యథాతథంగా కొనసాగుతాయి. వారి పని గంటలు మాత్రం కొత్త టెక్నాలజీ కారణంగా సగానికి తగ్గిపోతాయి. ఆధునిక కాలంలో పూర్తి స్థాయిలో ఉపాధి కల్పన సాధించినవి సోవియట్ యూనియన్, తూర్పుయూరప్ దేశాలు మాత్రమే (అక్కడ సోషలిస్టు వ్యవస్థ ఉన్న కాలంలో). అదే కాలంలో పెట్టుబడిదారీ దేశాలన్నీ నిరుద్యోగంతో సతమ తమౌతూనే ఉన్నాయి. నయా ఉదారవాద విధానా లు వచ్చాక పెట్టుబడిదారుల మీద ఏ నియంత్ర ణా లేకపోవడంతో ఆ నిరుద్యోగం భారీ స్థాయికి పెరుగుతోంది. భారతదేశం కూడా 2019 నాటికి ఆ స్థాయికి చేరింది.



ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండడం అతడి లేదా ఆమె తప్పు కాదు. ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆ వ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకి చేతకాదని నిర్ధారణ అవుతోంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి (సోషలిజం కావాలి అని డిమాండ్ పెట్టడం అంటే ఆచరణలో అది నిరుద్యోగ సమస్యకు పరిష్కారాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయడమే ఔతుంది.)? సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి.

> ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలి. దానికి రాజ్యాంగపరమైన గ్యారంటీ ఉండాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏవిధంగా ప్రాథమిక హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధి హక్కు కూడా గ్యారంటీ చేయబడాలి. ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో మూడు శాతం కన్నా ఎక్కువ ఖర్చు కాదు. ఒక నిరుద్యోగికి కనీసం వేతనంగా నెలకు రూ.20వేల చొప్పున చెల్లించాలనుకుంటే, ప్రస్తుతం నిరుద్యోగం రేటు పది శాతం ఉందని లెక్క వేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్లమంది నిరుద్యోగులకూ ఏడాదికి రూ. 9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇది మన జిడిపిలో 3.2 శాతం.

బూర్జువా రాజకీయ పార్టీలు సైతం అయిష్టంగానైనా, ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యతే అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెప్తూ ప్రతీ ఒక్కరికీ "కనీస ప్రాథమిక ఆదాయం" కల్పించాలన్న ప్రతిపాదనను అవి ముందుకు తెస్తున్నాయి. ఐతే వాళ్లు ప్రతిపాదిస్తున్న "కనీస ప్రాథమిక ఆదాయం" (బేసిక్ మినిమమ్ ఇన్‌కమ్) అత్యంత స్వల్పంగా ఉంది. అంతేగాక ఎప్పుడైనా దానిని చెల్లించడానికి నిరాకరించవచ్చు. అది ఒక ఎన్నికల హామీగా ఉండడం చేత కొత్తగా వచ్చే ఏ ప్రభుత్వమైనా దానిని రద్దు చేయవచ్చు. ఈ కనీస ప్రాథమిక ఆదాయం అనేది ప్రభుత్వం దయతో ఇచ్చే భిక్ష కాదు. నిజానికి ఏ నిరుద్యోగీ యాచకుడు కాదు. వారికి ఉద్యోగాలే కావాలి. వాటిని కల్పించడం ప్రభుత్వ బాధ్యత ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమైనప్పుడు, ఈ దేశంలో ప్రతీ పౌరుడికీ గౌరవ ప్రదమైన జీవితం గడిపే హక్కు ఉన్నందున, ఒక హక్కుగా కనీస ప్రాథమిక ఆదాయాన్ని వాళ్లు పొందగలగాలి.

ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలి. దానికి రాజ్యాంగపరమైన గ్యారంటీ ఉండాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏవిధంగా ప్రాథమిక హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధి హక్కు కూడా గ్యారంటీ చేయబడాలి. ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో మూడు శాతం కన్నా ఎక్కువ ఖర్చు కాదు. ఒక నిరుద్యోగికి కనీసం వేతనంగా నెలకు రూ.20వేల చొప్పున చెల్లించాలనుకుంటే, ప్రస్తుతం నిరుద్యోగం రేటు పది శాతం ఉందని లెక్క వేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్ల మంది నిరుద్యోగులకూ ఏడాదికి రూ.9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇది మన జిడిపిలో 3.2 శాతం.

> దేశంలో శ్రామిక వర్గం సంఖ్య పెరుగుదల రేటు కన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది. ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిని హరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకుని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం. దీని వలన ఉత్పాదకత వేగంగా పెరిగింది కాని ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో అంతవరకూ ఇస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మానుకుని పట్టణాలకు వలసలు పోవడం మొదలుబెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది.

ఇంతమంది నిరుద్యోగులకు ఈ మొత్తాన్ని అందించడం వలన అది దేశంలో డిమాండ్ భారీగా పెరగడానికి దారి తీస్తుంది. అప్పుడు ఆ మేరకు ఉత్పత్తిని పెంచవలసివస్తుంది. దాని వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అంటే నిరు ద్యోగులు తగ్గుతారు. అప్పుడు ప్రభుత్వం తన ఖజానా నుండి చెల్లించవలసిన మొత్తం తగ్గిపోతుంది. అప్పుడు నిరుద్యోగ భృతిగా చెల్లించవలసినది జిడిపిలో 3.2 శాతం కన్నా తగ్గిపోతుంది. ఒక వ్యక్తికి నిరుద్యోగ భృతి నెలకు రూ.20వేల చొప్పున చెల్లించడం వలన మరొక వ్యక్తికి ఉపాధి కల్పన జరిగిందని అనుకుంటే అప్పుడు ప్రభుత్వం చెల్లించవలసిన నిరుద్యోగ భృతి మొత్తం రూ. 9.6 లక్షల కోట్ల నుండి రూ.4.8 లక్షల కోట్లుకు పడిపోతుంది. అది జిడిపిలో కేవలం 1.6 శాతం మాత్రమే. ఉద్యోగాల కల్పన ద్వారా తక్కినవారికి వచ్చే ఆదాయాల ద్వారా ప్రభుత్వానికి అదనంగా పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది కూడా. అలా పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని కూడా లెక్క వేస్తే అప్పుడు ప్రభుత్వం నిరుద్యోగ భృతి నిమిత్తం చేసే ఖర్చు జిడిపిలో 1.6 శాతం కన్నా కూడా ఇంకా తగ్గిపోతుంది.

ఈ 1.6 శాతం మేరకు ఖర్చు చేయాలంటే దానికి ముందు అదనంగా ఆదాయాన్ని రాబట్టాలి. అందుకోసం అదనపు పన్నులు వేయడం పరిష్కారం. దేశంలోని అత్యంత సంపన్నులుగా ఉన్న ఒక శాతం సూపర్ రిచ్ మీద సంపదపన్ను కేవలం 0.8 శాతం మాత్రం విధిస్తే సరిపోతుంది. ఈ పాటి పని కూడా ప్రభుత్వం చేయలేదంటే అది తన బాధ్యత నుండి దూరంగా పారిపోతున్నదన్నమాటే.

(స్వేచ్ఛానుసరణ)

కీలక ప్రకటన



ఫ్లాష్.. ఫ్లాష్.. ఫ్లాష్.. న్యూస్....... బ్రేకింగ్ బ్రేకింగ్ న్యూస్.... షేకింగ్ షేకింగ్ న్యూస్.....

ముఖ్యమంత్రి కీలక ప్రకటన, మంత్రి కీలక ప్రక టన, ఇంకొకరి ప్రకటన, ఇంకెవరిదో ప్రకటన.... ఫ్లాష్.... బ్రేకింగ్.....షేకింగ్.....

ఫలానా న్యూస్ అని, వే హండ్రెడ్ న్యూస్ అని, ఇంకొకటని వస్తూనే ఉంటాయివి. ఏదో పనిలో ఉంటాం, ఇంకేదో ఆలోచనలో ఉంటాం. అంతలో ఏదో ఉన్నట్టు, ఇంకేదో మునిగిపోతున్నట్టు ఈ ఫ్లాషులు. చూసి తెరవకుండా ఉండలేము, ఏదైనా మిస్ అవుతామేమో, చూడకుంటే అందరికంటే వెనకబడి పోతామేమో, ఏమో, ఏమవుతుందోననే ఒకటే ఆలోచన అది నోటిఫికేషన్లో చూసినప్పటినుండి. ఈ గందర గోళమంతా ఎందుకు, చూస్తే పోలా అని మన లోపలి మనిషి "చూడు" అని ఆదేశిస్తే అప్పుడు చూడక తప్పదు మరి. చూచితిమి అందులో ఏమియు లేదు, ఎప్పటిలాగే గ్యాస్ కబురు, మామూలు వార్త, అందులో బ్రేకింగు లేదు, షేకింగు లేదు, ఫ్లాషు అస్సలే లేదు అని మనసులోని మని షికి చెప్పామనుకొండి, నాకు ముందే తెలు సు, నీకు తెలియాలనే చూడమన్నాను అన్న సమాధానం వస్తుంది. ఒక పక్క ఆ ఛానల్ వాళ్ళు, ఇంకో పక్క నీవు, మరో పక్క ఈ సోషల్ మీడియాలో అసాంఘికమైన మనుషులు నేనెలా తట్టుకోవాలి, అస్సలు ఈ స్మార్టుఫోను ఎవడు కనిపెట్టాడు, దు నే ఎందుకు ఓ మహిళ కూడా ఉండొచ్చు వాళ్ళ మీద కసి పెరుగుతోంది. వాళ్ళేదో కనిపెట్టి పేటెంటు తీసుకొని మార్కెట్లోకి వస్తువు వదిలారే అనుకో, నీ తెలివేమయింది వెంటనే తీసుకోవడమేనా

ఇంతలో ఒక వార్త. మామూలుగానే ఫ్లాష్ ఫ్లాష్ ఫ్లాష్ ఫలానా దేవుడి ప్రార్థనా స్థలంలో వెలుగు చూసిన అంశం, దానికింద ఇంకో మతానికి చెందిన సాక్ష్యాలు ఉన్నాయని తేల్చిన ఫలానా శాఖ. కేసు కోర్టులో ఉన్నందున ఏమీమాట్లాడని ఇరు మతాలు. ఇది వార్త. ఓహో ఇంకో ముసలం మొదలయ్యిందన్నమాట

ఇదేనా ఫ్లాష్ అంటే? ఇంతకీ ఇది మెల్లిమెల్లిగా పాకి పాకి సోషల్ మీడియాలో పెద్ద వార్త అయి పోతుంది.



జంధ్యాల రఘుబాబు
9849753298

ప్రధానమంత్రో ము ఖ్యమంత్రో ఉంటారు. వాళ్ల ఏదో ఒక పార్టీకి చెంది ఉంటారు. అసలు ఆ పార్టీ దేని నుండి వచ్చింది, ఆ పాత రాజకీయ పార్టీకి అంతకు ముందు ఏ పేరుండేది అది దేని నుండి వచ్చింది అని ఎవరైనా కోర్టులో కేసు వేసి, అంతకుముందు అంటే అన్నింటికంటే ముందున్న పార్టీ వారికి ఈ అధికారం అప్పగించాలని కోర్టు కనుక నిర్ణయిస్తే అది నిజంగా కీలక తీర్పు ఫ్లాషు న్యూసు ఐపోతుంది.

ఇంతకుముందు ప్రింటు మీడియా మాత్రమే ఉన్నప్పుడు ముందు పేజీలోనో, వెనుక పేజీలోనో కొంత స్థలం విడిచిపెట్టేవారు. చివరిదాకా చూసి ఏ ఫ్లాషు న్యూసు లేకపోతే మామూలు వార్త వేసేవారు. ఒక వేళ అప్పుడప్పుడే అందిన వేడి వేడి వార్త అయితే బాక్సు కట్టి మరీ ఇచ్చేవారు. మరుసటిరోజు ఆ వా ర్త ఇంకే పేపరులోనూ రాకపోతే అదో ఆనందం వాళ్ళకి. టీవీలోనో, రేడియోలోనో ఒక వేళ ఆ వార్త ముందే వచ్చినా అప్పుడు ఇన్ని ఛానల్సు లేవు కాబట్టి వార్త మసాలా లేకుండా, ఉప్పు కారం లేకుండా హైబీపీ పేషెంటు తినే తిండిలాగా ఉండేది.

ఇప్పుడు టీవీ ఛానల్సు ఎన్ని ఉన్నాయో ఆ సంఖ్య ఎంతో ఎవ్వరికీ తెలియదు. ఒక్కోదాంట్లో ఒక విధంగా ఉంటుంది వార్త. ఎవరికి కావలసిన కోణంలో వాళ్ల ఆ "ఫ్లాషు"ను చూపెడతారు.

ఫలానా క్రికెట్ మ్యాచు రసవత్తరంగా ఉంది, పది బంతులు పదహైదు పరుగులు కావాలి, తొమ్మిది బంతులు అవే పదహైదు పరుగులు, మరుసటి బంతి గాల్లోకి కొట్టాడు మన బ్యాట్స్మన్... ఇంకే ముంది అది ఆరు పరుగులో, నాలుగో, లేక క్యాచో.. నరాలు తెగే ఒత్తిడి. ఇవి నిజంగా కీలకమా? ఆ మ్యాచుకు కీలకమే కాని మనందరి బతుకులకు కాదన్న విషయం అందరమూ గ్రహించాలి. దాని కోసం మన మెదళ్ళను పగలగొట్టుకోవలసిన పనేలేదు. ఇవన్నీ చూపించి ఆ ఉత్కంఠలో ప్రజలుంటే అక్కడ చట్టసభల్లో బిల్లులు పాస్ ఐపోతూ ఉంటాయి. అది అక్కడ అతి కీలకం.

ఈ కీలక ప్రకటనలు, అతి కీలక వార్తలు కొన్ని క్షణాల్లో మన డబ్బాలో వచ్చి పడతాయి. ఇంతకు ముందే చెప్పుకున్నట్టు మనిషి మనసును నిలకడలేకుండా చేస్తాయివి. మెదడు డబ్బాను చెత్త కుండీలాగా నింపేస్తాయి. వాటిని ఎంత తొందరగా ఖాళీ చేస్తే మన మెదడులో అంత స్థలం పనికొచ్చేది తయారవుతుంది. ముందే సెల్లుల వల్ల రేడియేషన్ అని సైన్సు తెలిసిన వాళ్ల చెబుతూనే ఉంటారు. అదే కాక ఒత్తిడి వల్ల మానసిక సమస్యలు కూడా బ్రేకింగు వార్తల్లాగా చెప్పకుండా వస్తాయట. ఇంటిముందు పొద్దున్నే కసవు కొట్టి, నీళ్ల చల్లి, మంచి ముగ్గొకటి వేసుకున్నట్టు, ఇల్లు నీటుగా పెట్టుకున్నట్టు మనమూ మన మెదడుని శుభ్రపరుస్తూ ఉండాలి.

> ఈ కీలక ప్రకటనలు, అతి కీలక వార్తలు కొన్ని క్షణాల్లో మన డబ్బాలో వచ్చి పడతాయి. ఇంతకు ముందే చెప్పుకున్నట్టు మనిషి మనసును నిలకడలేకుండా చేస్తాయివి. మెదడు డబ్బాను చెత్త కుండీలాగా నింపేస్తాయి. వాటిని ఎంత తొందరగా ఖాళీ చేస్తే మన మెదడులో అంత స్థలం పనికొచ్చేది తయారవు తుంది. ముందే సెల్లుల వల్ల రేడియేషన్ అని సైన్సు తెలిసిన వాళ్లు చెబుతూనే ఉంటారు. అదే కాక ఒత్తిడి వల్ల మానసిక సమస్యలు కూడా బ్రేకింగు వార్తల్లాగా చెప్పకుండా వస్తాయట. ఇంటిముందు పొద్దున్నే కస వు కొట్టి, నీళ్లు చల్లి, మంచి ముగ్గొకటి వేసుకున్నట్టు, ఇల్లు నీటుగా పెట్టుకున్నట్టు మనమూ మన మెదడుని శుభ్రపరుస్తూ ఉండాలి.

నాయకులకు, ఈ మీడియాకు తాము బాగుపడడం, తమవారు బాగుపడడం, ఉన్నోడికే అన్నీ కట్టబెట్టడం అతి కీలకమని మనం తెలుసుకోవాలి. ప్రజలే కీలకమని వాళ్ల అనుకోరు కాబట్టి అలా అనుకునేవాళ్ళెవరో తెలుసు కోవడం ప్రజలకు కీలకం. గుడి కావాలా, బడి కావాలా, ఆసుపత్రి కావాలా? ఏది అందరికీ పనికొచ్చేది అనే ప్రశ్న అన్నింటికన్నా ఇంకా కీలకం. ఫొటో తీసేటప్పుడు వచ్చే ఫ్లాష్ లాగే ఈ ఫ్లాష్ న్యూసులెప్పుడూ కొందరి ప్రయోజనానికే కాని అవి ప్రజల జీవితాల్లో వెలుగులనివ్వవు. బ్రేకింగ్ న్యూస్ ఏమో కాని ప్రజల అమాయకత్వాన్ని పగలగొట్టే వార్తలు కావాలి. అందుకే కీలక ప్రకటన అని చదివినప్పుడల్లా అతి మామూలు ప్రకటన అని మనకు కనిపించాలి. అదే మనకు కీలకం.

జాతీయ లెప్రసీ వ్యాధి నిర్మూలన-అవగాహన



యం. అడివయ్య.
9490098713

లెప్రసీ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచడానికి జరుపుకుంటున్న ప్రత్యేక దినం. దీన్ని ప్రతి ఏడాది జనవరి చివరి ఆదివారం ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్నారు. భారతదేశంలో లెప్రసీ వ్యాధి నిర్మూలనకు నిరంతరం కృషి చేసిన చేసినందున గాంధీ వర్ధంతి రోజున జనవరి 30న లెప్రసీవ్యాధి వ్యతిరేక అవగాహనా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాము.ఇది లెప్రసీ వ్యాధి బాధితుల కోసం రూపొందించిన ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం. కుష్టు వ్యాధిని సాధారణంగా హాన్సెన్స్ వ్యాధి అని పిలుస్తారు. ఇది మైకోబాక్టీరియం లెప్రే వల్ల కలిగే దీర్ఘకాలికమైన అంటు వ్యాధి. ఇది మానవుల నాడీ వ్యవస్థపై దాడి చేసే నిర్దిష్ట బ్యాక్టీరియా. ఇది ఎక్కువగా చేతులు, పాదాలు, ముఖాన్ని ప్రభావితం చేస్తుంది. ఫ్రెంచ్ దేశంలో తొలిసారిగా రౌల్ ఫోల్లెరో 1953లో ప్రపంచ కుష్టువ్యాధి దినోత్సవాన్ని ప్రారంభించారు. హాన్సెన్స్ వ్యాధి అనే పదాన్ని గెర్హార్డ్-హెన్రిక్ అర్మౌర్ హాన్సెన్ అనే నార్వేజియన్ శాస్త్రవేత్త రూపొందించారు. అతను మైకోబాక్టీరియం లెప్రే వల్ల కుష్టు వ్యాధి వస్తుందని నిర్ధారించారు. లెప్రసీ వ్యాధిపై ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన, ప్రచారాలు, నిర్దిష్ట కార్య కలాపాలను రూపొందించి అమలు చేస్తున్నాయి. ప్రారంభంలోనే రోగ నిర్ధారణ చేసి సరైన చికిత్సను అందించి కుష్టువ్యాధిని నివారించవచ్చని ప్రచారం చేయడం, లెప్రసీ వ్యాధి దినోత్సవం, లెప్రసీ వ్యాధి వ్యతిరేక అవగాహనా దినోత్సవం ప్రధాన లక్ష్యం.

2024- ప్రపంచ లెప్రసీ డే థీమ్‌గా తీసుకున్నారు. కుష్టువ్యాధికి సంబంధించిన కళంకాన్ని తొలగించడం, వ్యాధి బారినపడిన వారిలో ఆత్మగౌరవం పెంపొందించే విధంగా కృషి చేయడం. "బీట్ లెప్రసీ" అనేది కుష్టు వ్యాధి పట్ల సామాజిక చైతన్యాన్ని పెంచడం, అనారోగ్యాన్ని నిర్మూలించడానికి వైద్యపరమైన కృషిని విస్తరింపచేయడం, కుష్టు వ్యాధి ప్రబలిన ప్రతి వ్యక్తి పట్ల ప్రేమ, గౌరవాన్ని చూపించే విధంగా ప్రజలల్లో చైతన్యం తేవడం. ప్రతియేటా ప్రపంచ లెప్రసీ దినోత్సవం సందర్భంగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నా అవేవి అమలుకు నోచుకోవడం లేదు. 2023లో లెప్రసీని అంతం చేయడం, 2022లో యునైటెడ్ ఫర్ డిగ్నిటీ, 2021లో లెప్రసీని ఓడించండి, కళంకాన్ని అంతం చేద్దాం, మానసిక క్షేమం కోసం సహాయం చేద్దాం, 2020లో వివక్ష, కళంకం పక్షపాతాన్ని అంతం చేయడం.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెప్రసీని 2005లోనే నిర్మూలించిన ప్రపంచ ప్రజారోగ్య సమస్యగా ప్రకటించింది. కానీ ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది రెండు లక్షలకు పైగా కొత్త కేసులు నమోదవుతున్నాయి. స్త్రీలలో 39.97శాతం లెప్రసీ కేసులు నమోదవుతున్నవి.బ్రెజిల్, ఇండియా, ఇండోనేషియా వంటి ఆఫ్రికన్, సౌత్-ఈస్ట్ ఆసియా ప్రాంతాలలో 2021లో అత్యధికంగా (74శాతం) కొత్త కేసులు నమోదయ్యాయి.

భారతదేశంలో, కుష్టువ్యాధి ప్రాబల్యం 10వేల జనాభాకు 0.4గా ఉంది. ప్రతి రోజు 40 కంటే



ఎక్కువ మంది బాలబాలికలు లెప్రసీ వ్యాధికి గురవుతున్నారు. నైపుణ్యం కలిగిన వైద్యులు లేకపోవడం వలన ముందస్తుగా వ్యాధిని గుర్తించలేకపోతున్నారు. లెప్రసీ వ్యాధిని ముందుగానే గుర్తిస్తే లెప్రసీ వలన కలిగే వైకల్యాన్ని నివారించవచ్చు. ప్రతి యేటా పద్నాలుగేండ్ల లోపు చిన్న పిల్లల్లో 6.8 శాతం లెప్రసీ వ్యాధి వ్యాపిస్తుంది. లెప్రసీ వ్యాధి వలన పిల్లలు జీవితాంతం అంగవైకల్యంతో బాధపడుతున్నారు. లెప్రసీ వ్యాధి పిల్లలకు సంక్రమించకుండా, కుష్టువ్యాధి కలిగిన వారికి వైకల్యం అభివృద్ధి చెందకుండా నిరోధించడం కోసం వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, మెరుగైన శస్త్ర చికిత్స చేయడం మొదటి ప్రాధాన్యతగా ఉండాలి. అప్పుడే లెప్రసీవ్యాధి నిర్మూలన కోసం చేస్తున్న కృషి ఫలిస్తుంది.

> 1983 సంవత్సరంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్‌ఎల్‌ఈపీ) ప్రారంభించినప్పటి నుండి లెప్రసీ వ్యాధి భారాన్ని తగ్గించడానికి కృషి జరుగుతోంది. ప్రజారోగ్య సమస్యగా కుష్టువ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని దేశం సాధించింది. అంటే డిసెంబర్ 2005 నాటికి జాతీయ ఆరోగ్య విధానం, 2002 ప్రకారం జాతీయ స్థాయిలో ప్రతి 10వేల మందిలో ఒక్కరికంటే తక్కువ మందికి వ్యాధి ఉండాలనే లక్ష్యాన్ని నిర్దేశించి అమలు చేయడం జరిగింది. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రాబల్యం తగ్గినప్పటికీ, కొత్త కేసులు నిరంతరం పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం.

1983 సంవత్సరంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్‌ఎల్‌ఈపీ) ప్రారంభించినప్పటి నుండి లెప్రసీ వ్యాధి భారాన్ని తగ్గించడానికి కృషి జరుగుతోంది. ప్రజారోగ్య సమస్యగా కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని దేశం సాధించింది. అంటే డిసెంబర్ 2005 నాటికి జాతీయ ఆరోగ్య విధానం, 2002 ప్రకారం జాతీయ స్థాయిలో ప్రతి 10 వేల మందిలో ఒక్కరికంటే తక్కువ మందికి వ్యాధి ఉండాలనే లక్ష్యాన్ని నిర్దేశించి అమలు చేయడం జరిగింది. జాతీయ, రాష్ట్రస్థాయిలో ప్రాబల్యం తగ్గినప్పటికీ, కొత్త కేసులు నిరంతరం పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం. జాతీయ లెప్రసీ వ్యాధి నిర్మూలన కార్యక్రమం అమలులో భాగంగా సున్నా లెప్రసీ కేసులు,సున్నా లెప్రసీ చైల్డ్ కేసులు, కొత్తగా వచ్చే లెప్రసీ కేసుల్లో సున్నా గ్రేడ్ 2 వైక ల్యాలు, లెప్రసీ వ్యాధి కలిగిన వ్యక్తులపై ఎలాంటి వివక్షత లేకుండా చూడడం, వంటివి అమలు చే యడం వలన మన దేశంలో 2030 నాటికి లెప్రసీ వ్యాధి రహిత దేశంగా మార్చాలని నిర్ణయించారు. దీని అమలుకు మనవంతు కృషి చేసి వ్యాధిని నిరోధించేందుకు ప్రయత్నించాలి.

(నేడు లెప్రసీ వ్యాధి వ్యతిరేక అవగాహనా దినోత్సవం)

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
5
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com



తమ్మినేనిని పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-ఖమ్మం

హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం సోమవారం ఆయన్ను హాస్పటల్‌లో కలుసుకొని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొన్నారు. తమ్మినేని వీలైనంత త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి త్వరగా రావాలని ఆకాంక్షించారు. తమ్మినేని వీరభద్రం అత్యంత వేగంగా రికవరీ అయ్యారని వైద్యులు తెలిపారు. పరామర్శించిన వారిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, యం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరావు, చింతలచెరువు కోటేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, విద్యా సంస్థల అధినేత ఐ.వి.రమణారావు పాల్గొన్నారు.

సుశీలమ్మకు పరామర్శ

హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న సిపిఎం పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు పి.సోమయ్య సతీమణి సుశీలమ్మను హైదరాబాద్‌లో సర్జరీ అనంతరం సోమవారం సిపిఎం జిల్లా ప్రతినిధి బృందం పరామర్శించారు. సుశీలమ్మ ఆరోగ్యం గురించి హాస్పిటల్ వైద్యులను, వారి కుటుంబ సభ్యులైన భర్త సోమయ్య, కుమార్తె స్వరాజ్యం లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



అనారోగ్యంతో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుని మృతి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ వడ్లమూడి రాములు (70) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. రాములు మృతదేహాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ సందర్శించి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. రాములు తన జీవితాంతం ఎర్రజెండా నీడలో బతికాడని, ఎం.వెంకటాయపాలెం గ్రామంలో సిపిఎం అభివృద్ధికి కృషి చేశాడని కొనియాడారు. రాములు పార్టీ పద్ధతుల్లో తాను ఉండటమే కాకుండా, తన కుటుంబాన్ని కూడా పార్టీ పద్ధతుల్లోనే ఉంచాడని తెలిపారు. రాముల కుటుంబానికి సిపిఎం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతునికి భార్య ఉప్పలమ్మ, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు వడ్లమూడి నాగేశ్వరరావు సిపిఎం ఖమ్మంరూరల్ మండల కమిటీ సభ్యుడుగా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. రాములు మృతదేహాన్ని సందర్శించే నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను, ఉరడీ సుదర్శన్ రెడ్డి, మడుపల్లి గోపాలరావు, నందిపాటి మనోహర్, సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, సీపీఎం నాయకులు పొన్నెకంటి సంగయ్య, చావా నాగేశ్వరరావు, అచ్యుతరావు, యండపల్లి వెంకటరామయ్య, వేగినాటి వెంకటనారాయణ, జక్కంపూడి నాగేశ్వరరావు, ఏపూరి వరకుమార్, పాపిట్ల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



16న దేశవ్యాప్త గ్రామీణబంద్ ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నేలకొండపల్లి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కార్మిక గ్రామీణ బందును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మికు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి, అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఐఎఫ్టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మతత్వ విధానాలను, మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రజలంతా ఐక్యం కావాలన్నారు. గ్రామీణ బంద్‌ను జయప్రదం కోరుతూ ఫిబ్రవరి 3న అఖిలపక్ష కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగే మండల స్థాయి సెమినార్‌ను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో అఖిలపక్ష నాయకులు సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ మండల కార్యదర్శి చెర్రీ బిక్షం, సిపిఎం మండల సీనియర్ నాయకులు సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి పగిడికత్తుల నాగేశ్వరరావు, ఆప్ పాలేరు నియోజకవర్గ నాయకులు పసుమర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, వెంకన్న, ఐఎన్టీయూసీ నాయకులు ఉపేంద్ర పాల్గొన్నారు.

స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు సాధించిన అన్నదమ్ములు

నవతెలంగాణ-వైరాటౌన్



వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో ఒకే ఇంటికి చెందిన ఇద్దరు అన్న దమ్ములు స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలను సాధించారు. గత రాత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామక ఫలితాల్లో ఇద్దరు అన్నదమ్ములు స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు ఎంపికైనారు. వివరాల్లోకి వెళితే వైరా మండలం సోమవారం గ్రామానికి చెందిన ఎల్ఐసి ఎజెంట్ ఎస్.కే గౌస్ మియా - మహబూబ్ బీ దంపతుల ఇద్దరు కుమారులు హనీఫ్ పాష, అసిఫ్ పాషాలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన స్టాఫ్‌నర్స్ ఉద్యోగ నియామక పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఒకే ఇంటి నుండి ఇద్దరు అన్నదమ్ములు స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో సోమవరం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ మన్నవ సుధాకర్ ఉద్యోగాలు సాధించిన అన్నదమ్ములకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.



విలేకరికి పితృవియోగం

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం విప్పాలమడక గ్రామానికి చెందిన ఏబీయన్ రిపోర్టర్ అక్కిశెట్టి రవి తేజ తండ్రి అక్కిశెట్టి క్రిష్ణయ్య అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైరా జర్నలిస్టులు విప్పాలమడక గ్రామం వెళ్ళి అక్కిశెట్టి క్రిష్ణయ్య భౌతిక ఖాయం సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టు పారుపల్లి క్రిష్ణారావు, ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, మేడ సంపత్, పులి క్రిష్ణార్జునరావు, గుడిమెట్ల మోహన్ రావు, గొల్లమందల విజయ్, చింతల వసంతరావు, ఎడునుతల బుచ్చి రామారావు, పెద్దప్రోలు నవీన్, అది శ్రీకాంత్, రేచర్ల నాగరాజు, అహుతుల్ళా, సుతకాని శ్రీకాంత్, సీతరాములు, రఫీ, దినేష్, గుండ్ల బాబురావు, వీరరెడ్డి, నల్లమేతు శ్రీనివాస్ రావు, వీలసాగరం నరేష్, నారపోగు కిరణ్ తదితరులు ఉన్నారు.

పరిశుభ్రత పాటించి వంట చేయాలి

ఐటీడీఏ డీడీ విజయలక్ష్మి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



పరిశుభ్రత పాటించి అధిక పోషకాలు, రుచితో కూడిన వంటకాలను విద్యార్థులకు అందించాలని ఐటీడీఏ డీడీ విజయలక్ష్మీ అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో వివిధ వసతిగహాల్లో విద్యార్థులకు వంట చేస్తున్న సిబ్బంది, నాలుగో తరగతి ఉద్యోగులకు మండల పరిధిలో గొల్లగూడెంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం కూరగాయాల కటింగ్, వంట చేసే పద్ధతిని పరిశీలించారు. కార్యక్రమంలో ఏటీడీఓఓ బహిరుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, వార్డెన్లు, ఫుడ్ సేఫ్టీ అధికారులు రత్నాకర్, సాంబశివరెడ్డి, వర్ధన తదితరులు పాల్గొన్నారు.

'మైనింగ్'లో మాయాజాలం

- ఆఫీసు విధుల్లో గందరగోళం
- పోస్టు ఒకటైతే డ్యూటీ మరొకటి..
- దీర్ఘకాలికంగా ఒకేచోట విధులు
- పెనాల్టీ లేకుండా వాహనాల రిలీజ్!
- ఇదీ ఖమ్మం జిల్లా గనుల శాఖ తీరు..

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ ఖమ్మం



రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు తీసుకుంటున్న మైనింగ్ శాఖ డేటా ఎంట్రీ ఆపరేటర్లలో ఒకరు ...

ఖమ్మం జిల్లా గనుల శాఖ అక్రమాలకు అడ్డాగా మారింది. ఈ శాఖలో దీర్ఘకాలికంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అడ్డగోలుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. జిల్లా కార్యాలయ విధుల్లోనూ గందరగోళ స్థితులు నెలకొన్నాయి. కొందరు పోస్టుతో సంబంధం లేని విధులు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. ఆఫీస్ సబార్డినేటర్‌ను డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా చూపించి అదనంగా వేతనం చెల్లిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కార్యాలయంలో మొత్తం 12 మంది సిబ్బంది వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్లుండగా...ఇందులో ఒకరిది ఆఫీస్ సబార్డినేట్ పోస్టైతే డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా చూపించి లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలున్నాయి. స్పెషల్ డ్యూటీస్ ఏమీ లేవంటూనే ఆఫీస్ సబార్డినేట్‌ను డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా చూపుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అనధికారిక సిబ్బంది కూడా కార్యాలయంలో ఉన్నట్లు తెలుస్తోంది.

ముడుపుల బాగోతం...

2016లో జిల్లాల విభజన సందర్భంగా విజిలెన్స్ వింగ్‌ను తీసివేశారు. నాటి నుంచి రెగ్యులర్ సిబ్బందే తనిఖీలతో పాటు కార్యాలయ విధులను నిర్వహించాల్సి వస్తోంది. అంతే అప్పటి నుంచి అక్రమాలు అధికమయ్యాయని ఆరోపణలున్నాయి. కార్యాలయ అటెండర్ మొదలు కలెక్టర్ సీసీ వరకు ప్రతి ఒక్కరికీ నెలవారీ మామూళ్లు మైనింగ్ శాఖ నుంచి ముడుతున్నట్లు తెలుస్తోంది. ఆఫీసులోని సిబ్బందికి అదమస్థాయిలో నెలకు రూ.10వేల వరకు వేతనంతో పాటు అదనంగా ముడుతున్నాయని సమాచారం. తనిఖీల్లో భాగంగా పట్టుబడిన వాహనాలను సైతం సరైన డాక్యుమెంట్స్ చూపించకుండానే వదిలివేస్తుండటం కూడా అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల రిజిస్ట్రేషన్ నంబర్ కూడా లేని ఓ వాహనాన్ని ఇలాగే వదిలివేశారని తెలుస్తోంది. పెనాల్టీ ఫైల్స్‌లో ఆ వాహనానికి సంబంధించిన ఆధారాలు సైతం వేరొక నెంబర్‌తో నమోదై ఉన్నట్లు సమాచారం.

మాజీ మంత్రి అనుచరుడిపై మమకారం..

రఘునాథపాలెం మండలానికి చెందిన, మట్టి డాన్‌గా ముద్ర పడిన మాజీ మంత్రి అనుచరుడిపై ఎనలేని మమకారం చూపుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇందుకుగాను ఆ మాజీ మంత్రి అనుచరుడి నుంచి భారీ స్థాయిలో ముడుపులు అందుతున్నట్లు సమాచారం. మండలంలోని గుట్టలన్నింటిలో అధికమొత్తాన్ని ఆ డాన్ తరలించినా ఒక్కసారి కూడా అతనిపై ఎలాంటి రైడింగ్ జరగకపోవడంపైనా అనుమానాలున్నాయి. ప్రభుత్వ సిబ్బంది రైడింగ్‌కు వస్తున్న విషయాన్ని మైనింగ్ డిపార్టుమెంట్ నుంచే సదరు డాన్‌కు చేరవేస్తుండటంతో జాగ్రత్త పడుతున్నాడని తెలుస్తోంది. జిల్లా మైనింగ్‌శాఖపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. సంజయ్‌కుమార్‌ను 'నవతెలంగాణ' వివరణ కోరింది. పలు ప్రశ్నలకు ఆయన నుంచి సరైన స్పందన లేకపోవడం గమనార్హం.

లోటుపాట్లుంటే సరిచేసుకుంటాం...

మా శాఖపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారు. అనధికారిక సిబ్బంది ఎవరూ లేరు. లోటుపాట్లుంటే సరిచేసుకుంటాం. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం. ఆఫీస్ సబార్డినేట్‌ను డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా కొనసాగిస్తున్నామనేది అబద్ధం. పట్టుబడిన వాహనాలకు సరైన ఆధారాలు లేకుండా ఎట్టిపరిస్థితుల్లో వదిలివేయం. మాజీ మంత్రి అనుచరుడికి కొమ్ముకాస్తున్నామనడంలో అర్థం లేదు.

- జి.సంజయ్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, ఖమ్మం

నలుగురు ఉపాధ్యాయులకు ఒక్కరే హాజరు

పాటిమీదిగుంపు టీచర్లకు సెలవుపై

ఎంపీడీవో ఆగ్రహం

నవతెలంగాణ-కారేపల్లి

గతంలో సెలవు కావాలంటే ఒక రోజు ముందుగానే హెచ్‌ఎం లేదా ఎంఈవోలకు సెలవు దరఖాస్తులు పెట్టుకునే వారు. అర్జంట్ అయితే ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి సెలవు మంజూరు చేయించుకునే వారు. కాలం మారింది, నేడు సెల్ ఫోన్ల ద్వారా వాట్సఫ్‌లలో సెలవుకు దరఖాస్తు పెడుతున్నారు. దానికి పై అధికారుల అంగీకారం ఉన్న లేకున్నా విధులు గైర్హాజవుతున్నారు. అలాంటి ఘటనే సోమవారం కారేపల్లి మండల పాటిమీదిగుంపులో చోటుచేసుకుంది. యూపీఎస్ పాటిమీదిగుంపులో 82 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. సోమవారం నల్గురిలో ఒకరు మాత్రమే విధులకు హాజరుకావటంతో కొందరు గ్రామస్తులు ఎంపీడీవో చంద్రశేఖర్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సీఆర్‌పీ సురేష్‌కు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నలుగురు ఉపాధ్యాయులలో ఇద్దరికి మాత్రమే సెలవు ఇవ్వాల్సి ఉండగా ముగ్గురికి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అత్యవసరమైతే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేశాం : ఎంఈవో

పాఠశాలలో సెలవు మంజూరు అధికారం సంబంధింత కాంప్లెక్స్ హెచ్‌ఎంకు ఉంటుందని ఎంఈవో జయరాజ్ తెలిపారు. పాటిమీదిగుంపు ఉపాధ్యాయుల సెలవులపై వివరణ ఇస్తూ పాటిమీదిగుంపు హెచ్‌ఎం సీతారాములు శనివారం నుండి సెలవులో ఉన్నాడు. మరో టీచర్ సరిత శనివారమే రెండు రోజులు సెలవు పెట్టింది. మరో ఉపాధ్యాయుడు హరి సోమవారం అత్యవసరంగా పని ఉందనే సెలవు పెట్టాడు. ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు. విషయం తెలుసుకొని వెంటనే మధ్యాహ్నం సమయానికి ఉపాధ్యాయుడిని సర్దుపాటు చేశాం.

ఉపాధి సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-ఖమ్మం



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం కలెక్టరేట్లో సోమవారం ఉపాధి సమస్యలు పరిష్కరించాలని, పేదలకు ఇళ్లు, స్థలాలు, ఇవ్వాలని జెసి మధుసూదన్ నాయక్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధిలో కఠిక నిబంధనలు తెస్తూ గత ప్రభుత్వం 14 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో 98 వేల కోట్లు కేటాయిస్తే, బిజెపి ఏటేటా కేంద్ర బడ్జెట్ పెరుగుతున్నా, ఉపాధికేటేటా తగ్గిస్తూ కేవలం 2023, 24 బడ్జెట్లో 53 వేల కోట్ల కేటాయించి ఉపాధి కార్మికులకు, పేదలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు, ఉపాధి పని పేదలకు లేకుండా చేయడం కోసం కఠిన నిబంధనలు తెస్తూ జీవోలు జారీ చేసి అమలు చేస్తుందని, వెంటనే వాటిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధిలో డ్రోన్ సిస్టంని రద్దు చేయాలని, కేంద్ర బడ్జెట్‌లో 2.64 వేల కోట్లు కేటాయించాలని, రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణ, కార్పొరేషన్‌లో కూడా ఉపాధి పనిని ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. ఉపాధి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంట్లు, మంచినీళ్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన కోరారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు, అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులు అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు సారంగి పాపారావు, రంగు హనుమంతాచారి తదితరులు పాల్గొన్నారు.

మెస్, కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్

నవతెలంగాణ- ఖమ్మం



పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న 7800 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలు, పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యారంగంలో ఖాళీగా ఉన్న 26 వేల ఉపాధ్యాయ పోస్టులు, ఉపాధ్యాయేతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉన్నత విద్యలో టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా ట్యూషన్ ఫీజు, మెస్ ఫీజులు రావట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్, 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ మెనూ అందించాలని, జిల్లాలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాలలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పర్వీన్, రాజు, జిల్లా నాయకులు తరుణ్, శరణ్య, శరీఫా, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



రాగూర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-వైరాటౌన్

స్థానిక ఠాగూర్ విద్యాలయంలో 2014-15 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ 10 సంవత్సరాలకు కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబ అభివృద్ధితోపాటు సమాజాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులలో స్థిరపడిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అధ్యాపకులు పారుపల్లి చంద్రశేఖర్, రామకృష్ణ, వేణు, నాగరాజు, రాంబాబు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

6న తీర్థాల సంగమేశ్వర ఆలయంలో వేలం పాట

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని తీర్థాల సంగమేశ్వర ఆలయంలో నిర్వహించనున్న జాతరకు సంబంధించిన వేలంపాట ఫిబ్రవరి 6 వ తేదీన ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ శేషయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆలయ ప్రాంగణంలో కొబ్బరి కాయలు, పూజాసామగ్రి, లడ్డు, పులిహోర, కొబ్బరి చిప్పలు పోగుచేసుకొనుట, మరమరాలు, రంగులరాట్నం నిర్వహణకుగాను వేలం పాట నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి ఉన్న వారు మరిన్ని వివరాలకు ఆలయంలో సంప్రదించాలని కోరారు.

యూటీఎఫ్ జిల్లా విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొణిజర్ల

ఫిబ్రవరి 4వ తేదీన నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగే యూటిఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ సోమవారం పిలుపునిచ్చారు. సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో టీఎస్ యుటిఎఫ్ కొణిజర్ల మండల అధ్యక్షులు షేక్ లాల్ సయ్యద్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రావు, కాంప్లెక్స్ కన్వీనర్ బి.హనుమ, సీనియర్ కార్యకర్తలు పి.విజయలక్ష్మీ, సీత, శారద, కృష్ణవేణి, శ్రీదేవి, శాంతయ్య, లావణ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సదస్సుకు మాధారం సర్పంచ్

నవతెలంగాణ-కారేపల్లి

ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో ఫిబ్రవరి 5,6 తేదిలలో జరిగే టీఎస్ఎఫ్ జాతీయ సదస్సుకు కారేపల్లి మండలం మాధారం సర్పంచ్ టీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులైన అజ్మీర నరేష్ హజరుకానున్నారు. దీనికి సంబంధించి టీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లి భాస్కర్ నుండి సదస్సుకు హాజరుకావటానికి ఆహ్వానం అందినట్లు సర్పంచ్ అజ్మీర నరేష్ తెలిపారు.

రైతులకు లాభసాటిగా...బుగ్గపాడు మెగా 'ఫుడ్‌పార్కు'

- ఇకపై వ్యవసాయ ఉత్పత్తులన్నీ అక్కడికే తీసుకెళ్లండి
- వచ్చే నెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రారంభిస్తాం
- రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-సత్తుపల్లి



రైతులకు ఇకపై బుగ్గపాడు మెగా ఫుడ్‌పార్కు లాభసాటిగా మారనుందని రాష్ట్ర వ్యవసాయశాఖ తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సత్తుపల్లి మండలం బుగ్గపాడులో ప్రారంభానికి సిద్ధమవుతున్న ఫుడ్‌పార్కును మంత్రి తుమ్మల సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణలతో కలిసి సోమవారం పరిశీలించారు. అక్కడ పూర్తయిన పనులు, ఇంకనూ చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, సదుపాయాలపై సంబంధిత ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ బాధ్యులు, పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్షించారు. అనంతరం మంత్రి తుమ్మల విలేకర్లతో మాట్లాడారు. రైతులు, ప్రాసెసర్లు, రిటైలర్లను ఏకతాటి పైకి తీసుకొచ్చి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు అనుసంధానించే యంత్రాంగాన్ని అందించడం లక్ష్యంగా బుగ్గపాడులో 2016లో మెగా ఫుడ్‌పార్కును ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మౌలిక సదుపాయాలు, శీతల గోదాములు, పరిపాలన భవనా నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయన్నారు. వివిధ వ్యవసాయ ఉత్పత్తుల యూనిట్స్ ఏర్పాటుకు ప్రాథమికంగా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం మామిడి, జీడిమామిడి పంటలకు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్స్ వచ్చాయన్నారు. త్వరలోనే అన్ని రకాల పంటలతో పాటు కూరగాయల ప్రాసెసింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎంతో శ్రమించి పండించిన పంటలకు సరైన స్టోరేజ్ సౌకర్యం లేకపోవడం వల్ల పొలాల్లోనే పంటలు పాడై పోతున్నాయన్నారు. ఫుడ్‌పార్కు వచ్చింది గనక ఇకపై ఆయా పంటలను అక్కడికి తీసుకెళ్లి స్టోరేజ్ చేసి వాటికి సంబంధించిన ఉత్పత్తులు తయారు చేస్తారన్నారు. ఈ విధానం ద్వారా రైతులకు మేలు ఒనగూరుతుందని తుమ్మల అన్నారు. ప్రతి పంట చేనులో వృధా కాకుండా శీతల గోదాములు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. దీంతో రైతు పండించిన ఏ పంటైనా సరే రైతులకు లాభసాటి ఉండటంతో పాటు డిమాండ్ కూడా పెరుగుతుందని తుమ్మల తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ మనవైపే చూస్తున్నాయన్నారు. ఎక్కడ ఏ పంటకు డిమాండ్ ఉందో, మార్కెటింగ్ వెసులుబాటు తదితర విషయాలను తెలుసుకోవడం ద్వారా అక్కడికి దిగుమతి చేసేలా రైతుల్లో అవగాహన కలగాలన్నారు. పంట పండించిన రైతు కంట కన్నీరు రాకుండా చూడటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విధమైన ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలతో మాట్లాడి ఒప్పందాలు కూడా చేసుకోవడం జరిగిందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రం కూడా మనల్ని చూసి నేర్చుకొనే విధంగా ఈ ప్రాంతాన్ని వ్యవసాయ, ఉద్యాన పంటలతో అభివృద్ధి సాధించాలని మంత్రి తుమ్మల అన్నారు.

వచ్చేనెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫుడ్‌పార్కును ప్రారంభిస్తాం

ఫుడ్‌పార్కులో దాదాపుగా మౌలిక వసతులు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో వచ్చేనెల (ఫిబ్రవరి)లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, లేకుంటే పరిశ్రమల మంత్రి చేతుల మీదుగా మెగా ఫుడ్‌పార్కును ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేయాలని మంత్రి పరిశ్రమలశాఖ అధికారులను, ఆయా ప్రాసెసింగ్ కంపెనీల బాధ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ, ఆర్డీవో అశోకచక్రవర్తి, పరిశ్రమలశాఖ జోనల్ మేనేజర్ పవన్‌కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్‌కుమార్, ఏసీపీ బొజ్జా రామానుజం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
6
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

లక్ష్మీనారాయణ కుటుంబానికి మంత్రి తుమ్మల పరామర్శ

నవతెలంగాణ-వేంసూరు

వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం మండల పరిధిలోని లింగపాలెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బొట్టు లక్ష్మీనారాయణ దశ కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం భీమవరంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. మంత్రితో పాటు వెల్ది జగన్మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షులు తక్కెళ్ళ పాటి గోపాలకృష్ణ, సర్పంచ్ ఎండి. ఫైజుద్దీన్, రాచూరి గంగరాజు, మామిళ్ళపల్లి వెంకటేశ్వరరావు, గన్నేనీ సురేష్, కొత్త సత్యనారాయణ, మోరంపూడి వెంకటేశ్వరరావు, వెల్ది ప్రసాద్, ముందపాటి కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.

సత్తుపల్లి ఎస్‌హెచ్‌వోగా కిరణ్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) గా తెల్లబోయిన కిరణ్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇప్పటి వరకు ఎస్‌హెచ్‌వోగా పనిచేసిన జిల్లెల్లమూడి మోహన్‌బాబు బదిలీ కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ సీఐగా పనిచేస్తున్న కిరణ్‌ను సత్తుపల్లికి బదిలీ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 2009 బ్యాచ్‌కు చెందిన కిరణ్‌కు వేంసూరు ఏస్సైగా మొదటి పోస్టింగ్ ఇచ్చారు. ఆ తరువాత అశ్వాపురం, కొండగట్టు, మల్యాల, కాటారం ఏస్సైగా విధులు నిర్వహించారు. ఆ తరువాత కాగజ్‌నగర్ సీఐగా ఉద్యోగోన్నతి పొందారు. మంచిర్యాల టాస్క్‌ఫోర్ సీఐగా పనిచేశారు. అక్కడి నుంచి మహదేవ్‌పూర్ సీఐగా పనిచేస్తున్న ఆయన్ను బదిలీచేస్తూ కిరణ్‌కు సత్తుపల్లి ఎస్‌హెచ్‌వోగా మల్టీజోన్-1 (ఎంజెడ్) ఐజీపీ హైదరాబాద్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. కొత్తగా ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన కిరణ్‌ను ఏస్సైలు శ్రావణ్‌కుమార్, కుశ్‌కుమార్, ఏఎస్సైలు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఉత్తమ గ్రామపంచాయితీగా కోటపాడు

- సర్పంచ్‌కి సన్మానం

నవతెలంగాణ-రఘునాథపాలెం



మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయితీనీ ఉత్తమ గ్రామపంచాయితీగా ఈనెల 26న జరిగిన గణతంత్ర దినోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీగా ప్రకటించటంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అయినా బాతుల రమణ, సుధాకర్‌లను సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు గ్రామాన్ని అన్ని విధాల శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండలస్థాయి, జిల్లా స్థాయి నాయకులతోపాటు గ్రామంలోని పెద్దలు, యువకులు, విద్యావంతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన ఏవో

నవతెలంగాణ-కూసుమంచి

మండలంలోని లింగారంతండ గ్రామంలో వరి పొలాలను సోమవారం మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా వరిలో అగ్గి తెగులు గమనించడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఈ తెగులు వ్యాప్తికి అనుకూలంగా ఉన్నాయని, ఈ తెగులు నివారణకు వరి పొలంలో, గట్ల మీద ఉన్న కలుపు మొక్కలను తీసివేయాలని సూచించారు. ప్రారంభ దశలో నివారించనట్లయితే తదుపరి దశలో మెడ విరుపు ఆశించి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలియజేశారు. ఈ తెగులు నివారణకు కార్బెండజిమ్ మందును ఎకరానికి 100 గ్రాములు చొప్పున లేదా ట్రైసైక్లజోల్ 75% ఎస్పీ ఎకరానికి 200 గ్రాములను పిచికారి చేయడం వల్ల నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

పట్టబద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-కల్లూరు

కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లోని పట్టబద్రులు ఎమ్మెల్సీకి డిగ్రీ పాసైన వారంతా దరఖాస్తు చేసుకొని ఓటు హక్కు పొందాలని ఆర్డీవో అశోక్ చక్రవర్తి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరగనున్న సందర్భంగా ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. 2020 నాటికి డిగ్రీ పాసై ఉన్న వారంతా గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడా మళ్లీ ఓటు హక్కు కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టభద్రులు అందరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

31న మహాశివరాత్రి షాపుల వేలం పాట

నవతెలంగాణ-కల్లూరు

కాశ్మీర్ మహాదేవ క్షేత్రం అప్పయ్య శివాలయంలో జరిగే మహాశివరాత్రి జాతరకు సంబంధించి షాపుల వేలం పాట ఈనెల 31వ తేదీన ఉదయం 11 గంటలకు దేవాలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆలయం మేనేజర్ ఎస్‌డివి. ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లడ్డు ప్రసాదం షాపు, కొబ్బరికాయలు షాపు, మిఠాయి షాపులకు పాట ధరావత్తు 10వేలు చొప్పున చెల్లించాలి, కొబ్బరి చెప్పులు ఏరుకునే హక్కు కోసం 3 వేల ధరావత్ చెల్లించాలి. పాటలో పాల్గొనేవారు ముందుగానే ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు. ఆలయ నిబంధన ప్రకారం వేలంపాట జరుగుతుందని తెలిపారు.

శ్రీపాద బుజ్జి మృతి పట్ల సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-మధిర



మధిర పట్టణంలో లక్ష్మి గోల్డ్ వర్క్స్, అధినేత శ్రీపాద బుజ్జి (బుజ్జి నరసింహారావు) హైదరాబాద్‌లో అనా రోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శీలం నరసింహారావు సంతాపం తెలిపి, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పడకండి మురళి, తేలపోలు రాధాకృష్ణ, పాపినేని రామ నరసయ్య, మద్దాల ప్రభాకర్, వడ్రానపు మధు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కార్యకర్త చంద్రయ్య మృతి

నవతెలంగాణ-ముదిగొండ



మండలపరిధిలో యండపల్లి లక్ష్మీపురం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) గ్రామశాఖ సభ్యులు ఆరేంపల చంద్రయ్య (55) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం చంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చంద్రయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు. మృతుడు చంద్రయ్యకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు మందరపు వెంకన్న, టిఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, గ్రామ శాఖ కార్యదర్శి నల్లమోతు సురేష్, సినియర్ నాయకులు మండాల రామయ్య, కిన్నెర ఉపేందర్, కిన్నెర రజిని, చెరుకుపల్లి రవి, చంద్రయ్య కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

బారికేడ్లను నిలిపివేయాలని ఆర్టీసీ ఆర్‌ఎంకి వినతి

నవతెలంగాణ-ఖమ్మం



పాత బస్టాండ్ ఆటో స్టాండ్ బారికెడ్లను నిలిపివేయాలని కోరుతూ సోమవారం ఆర్టీసీ ఆర్‌ఎంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ (ఐఎన్టీయుసీ) జిల్లా అధ్యక్షులు సిహెచ్. విప్లవ కుమార్ మాట్లాడుతూ పాత బస్టాండ్ ఆటో స్టాండ్‌పై ఆర్టీసీ ఆర్‌ఎం బారికేడ్లు పెట్టాలని, మార్కింక్ వేస్తుంటే దానిని ఆపాలని కోరుతూ ఐఎన్టీయుసీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్ కమర్తపు మురళి దృష్టికి తీసుకుని వెళ్ళి ఆర్‌ఎంతో చర్చించి బారికెడ్లను నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నగర ఉపాధ్యక్షులు గయాజ్ పాష, ఖాన్, సొందు, షకీల్, నగేష్, మోహన్ రావు, లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలి



నవతెలంగాణ-ఖమ్మం రూరల్

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు 60 లక్షల మందికి పైగా ఉన్నారని, వారందరికీ సమగ్ర వేతన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నెకంటి సంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంగయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఉపాధి పనులు కల్పించాలని, సంవత్సరానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని, కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల 64 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రాబోయేది ఎండాకాలమని, ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో మౌలిక వసతులు, మెడికల్ కిట్లు, మంచినీటి సౌకర్యం, టెంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు, తెల్ల రేషన్ కార్డు, కూలీ బంద్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో రవీందర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తోట నరేష్‌రెడ్డి, పడిశాల లక్ష్మణ్, గుంటి వెంకన్న, పగిడిపల్లి ఉపేందర్, రాంబాబు, మల్లికార్జున్, కత్రం ఉపేందర్, పగిడిపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



కామేపల్లి : ఉపాధి సమస్యలు పరిష్కరించాలని, కేంద్ర బడ్జెట్లో 2.64 వేల కోట్లు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావతు శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ సిహెచ్. సుధాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హూస్సేన్, ఏర్పుల శాంతయ్య, ఏనూటి రామనర్సయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



కూసుమంచి : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మండల వ్యవసాయ కార్మికుల సంఘం వ్యయవసాయ కార్మిక సంఘం మస్యలపై తహసీల్దార్ సంపత్ కుమార్‌కు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడు గన్య నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు బానోత్ హరిలాల్, మండల కమిటీ సభ్యులు అజ్మీర సైదులు తదితరులు పాల్గొన్నారు.



మధిర : రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వం 2.64 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజు పనిదినాలు కలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం మధిర రూరల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇచ్చిన వినతిలో అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. రోజుకి 600 రూపాయలు కూలి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తేలప్రోలు రాధాకృష్ణ, జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, రూరల్ మండల్ కార్యదర్శి, ఓటర్ శంకర్‌రావు, మండల నాయకులు పల్లెకంటి వెల్సన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బోనకల్ : ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నాయబ్ తహసిల్దార్ తిరుమల కర్నాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంధం శ్రీనివాస్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు ఉప్పర శ్రీను, కొమ్మినేని పురుషోత్తం, సుగంధం వెంకటనారాయణ, గంగుల రవి, ఏసుపోగు బాబు, దూబా భద్రాచలం, తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లి : ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని, ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు ఉన్నారు.



ముదిగొండ : అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ వ్యకాస ఆధ్వర్యంలో తాసిల్దార్ ఎర్రపాటి రామారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మర్లపాటి వెంకటేశ్వరరావు,నెమలి సైదులు, యండ్రాతి సితయ్య, బలంతు వెంకటనారాయణ, కుర్రి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

• జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థీయరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులకు, వొకేషనల్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు ఫిబ్రవరి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు 76 కేంద్రాలలో రెండు సెషన్స్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఆంగ్ల ప్రాక్టికల్ పరీక్షను ఫిబ్రవరి 16వ తేదీ ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 02 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు జనరల్ విద్యార్థులు 13,194 మంది, ఒకేషనల్ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం విద్యార్థులు 24, రెండవ సంవత్సరం 2188 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. ప్రతి ప్రయివేటు కళాశాలలో డివోలను, 4 ఫ్లయ్యింగ్ స్క్వాడ్ బృంధాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలకు హజరయ్యే విద్యార్థుల హాల్‌టికెట్స్ ఆపితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లలో ఉన్న పరీక్ష తేదీలు, సమయాలను పరిశీలించుకోవాలన్నారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ సంవత్సరం ఇంగ్లీషు ప్రాక్టికల్స్ ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ పరీక్షలకు 16న ఆయా కళాశాలలలో నిర్వహిస్తారన్నారు. ఎథిక్స్, హ్యూమన్‌వ్యాల్యూస్ పరీక్ష 17వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చి16 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. దీనికి గాను జిల్లాలో 70 పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం 18,468 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 18,072 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ షాపులను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సెల్‌ఫోన్‌లు అమనుతి లేదని, ఎలాక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతించబడవని ఈ విషయాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల గమనించాల్సిందిగా తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, జిల్లా ఇంటర్‌మీడియాట్ విద్యాశాఖ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, ఏసిపి ప్రసన్న కుమార్, ఎస్టీ. ఎస్సీ, బిసి గురుకులాల ఆర్‌సిఓలు, ఆర్టీసి, విద్యుత్, పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ బి.రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.



ఆదర్శ కమ్యూనిస్టు అద్దంకి అచ్చయ్య

స్తూపం ఆవిష్కరణ, సంస్మరణ సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం

నవతెలంగాణ-కొణిజర్ల

ఆదర్శ కమ్యూనిస్టు అద్దంకి అచ్చయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. అద్దంకి అచ్చయ్య కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంస్మరణ సభ స్థూపావిష్కరణ కార్యక్రమం సోమవారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం అచ్చయ్య స్థూపాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అచ్చయ్య మంచి కమ్యూనిస్టుగా అనేక ఆటుపోట్లు ఎదుర్కొని తుదిశ్వాస వరకు ఎర్రజెండా మార్క్సిస్టు పార్టీ సిద్ధాంతాలు ఆచరించిన నిబద్ధత ఉన్న నాయకుడిని కొనియాడారు. నేటి తరానికి అచ్చయ్య జీవితం ఆదర్శమన్నారు. అచ్చయ్య కూమారులను భూక్యా వీరభద్రం అభినందించారు. కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, దేశంలో పరిపాలిస్తున్న ఫాసిస్టు ప్రభుత్వాలు, కార్పొరేట్ రాజకీయాలకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమన్నారు. ఈ సంస్మరణ సభ షేక్ అఫ్జల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్, మండల, గ్రామ పార్టీ నాయకులు చింతనిప్పు చలపతిరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, మిద్దె రామారావు, న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసిం, గ్రామ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెనుబల్లి ఎస్ఐగా వెంకటేష్

నవతెలంగాణ-పెనుబల్లి

పెనుబల్లి మండలం వీఎం. బంజర్ ఎస్సైగా వెంకటేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సూరజ్ బదిలీపై ఖమ్మం వెళ్లడంతో నూతన ఎస్సైగా వెంకటేష్ పదవీ బాధ్యతలు చేపట్టారు. జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎస్ఐ సూరజ్ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తనదైన శైలిలో బందోబస్తు నిర్వహించారు. కేసులు పరిష్కరించడంలో, ప్రజలు, సిబ్బందితో మమేకమై విధులు నిర్వహించడం పట్ల ప్రత్యేక గుర్తింపు లభించింది.

డ్రామా పోటీలో జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-మధిర

టీవీఎం హైస్కూల్‌లో సోమవారం జరిగిన స్పెల్ విజార్డ్ మహాత్మ గాంధీ ఆఫ్ బ్రైన్ డ్రామా పోటీలో జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులు టి. దినేష్ కృష్ణ, డి. అఖిల్, వి. కార్తీక్, వై. వరుణ్ సందేశ్ మండల స్థాయిలో ప్రధమ స్థానం పొందారు. అలాగే స్పెల్ విజయ్ పోటీలో ఎన్.రమ్య నైన్త్ క్లాస్ నాలుగవ స్థానం పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం సిహెచ్. సాదు సమాధానం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇంగ్లీషు ఉపాధ్యాయులు తోట నరసింహారావు, తోట జ్యోతిర్మయి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారు.

శ్రీనాథరాజు కృష్ణంరాజుకు నివాళులు

నవతెలంగాణ-తల్లాడ

మండల పరిధిలోని బస్వాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎమ్మార్వో శ్రీనాథరాజు కృష్ణంరాజు(72) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. కాంగ్రెస్ మండల నాయకులు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో పైలూరి బాబు, మాజీ వైస్ ఎంపీపీ హన్మకొండరెడ్డి, పోతురాజు కోటయ్య తోటకూర రావు, కర్ణాటక కృష్ణారెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

తల్లాడ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కొండలరావు

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ ఎస్సైగా బీ. కొండలరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ పి. సురేష్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో కొండలరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, కోసం పనిచేస్తానని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలన్నారు.

హక్కులు సాధనకై అసంఘటిత కార్మికులు ఉద్యమించాలి

• సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

నవతెలంగాణ-ఖమ్మం



కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని, అసంఘటిత కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించాలని ఏఐటీయూసీ మాజీ జాతీయ నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలోని సిపిఐ కార్యాలయం (గిరిప్రసాద్భవన్లో) ఆటో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 137 సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినలను రద్దు చేస్తూ కార్మిక హక్కులను కలరాస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, యాజమాన్యాలతో బేరసారాల చట్టం, కనీస వేతనాల చట్టం, ప్రమాద నష్ట పరిహారం చట్టం, సంఘాలు పెట్టుకొనే హక్కు, కార్మిక శ్రేయస్సు కోసం తీసుకువచ్చిన చట్టాలను నేడు ప్రభుత్వాలు రద్దు చేసి కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. కార్మిక లోకం ప్రస్తుత ప్రభుత్వాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జానీమియా, రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, ఐటీయూసీ మాజీ నాయకులు మేకల శ్రీనివాసరావు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రావి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాద లక్ష్మీనారాయణ, సిపిఐ నగర నాయకులు ఎస్కే సైదా, ఏఐటీయూసీలో చేరిన కార్మిక నాయకులు పాషా, ఎస్కే జానీ, ఎస్కే మహమ్మద్, భీమ్‌రావు, ఏ. శంకర్, పి. రాజేష్, టి.సుమన్, ఎస్‌కె. మల్సూర్, వెంకన్న రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

• సైబర్ క్రైమ్ ఏసీపీ కే. శంకర్

నవతెలంగాణ-ఖమ్మం

సైబర్ మోసగాళ్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ కె.శంకర్ అన్నారు. సైబర్ నేరాల అవగాహన కోసం సోమవారం నగరంలోని ప్రభుత్వ ఉమెన్స్ జూనియర్ కళాశాల, పులిపాటి నర్సింగ్ కాలేజ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే సైబర్ నేరాలు విజృంభిస్తున్నాయని, ఈ తరహా నేరాల్లో మనుషులు కనిపించరని, వారి గొంతూ వినిపించదని, కానీ మోసాలు జరిగిపోతుంటాయన్నారు. ఈ సందర్భంగా అఫ్లికేషన్స్ మోసాలు, ఆన్‌లైన్ జాబ్ మోసాలు, కస్టమర్ కేర్ మోసాలు, క్రెడిట్ అండ్



డెబిట్ కార్డ్ మోసాలు, ఆధార్ ప్రామాణీకరణ మోసాలు, ఒలెక్స్ మోసాలు, డయల్ 1930, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ గురించి 24 గంటల్లో ఫిర్యాదు చేయడం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ విజయకుమార్, కళాశాలల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

కేజీబీవీలో చేతి పంపు ప్రారంభం

నవతెలంగాణ-బోనకల్



మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చేతిపంపును మండల ప్రాథమిక వైద్యాధికారిని వేముల స్రవంతి సోమవారం ప్రారంభించారు. ఖమ్మం పట్టణానికి చెందిన జిఎస్ఎస్ గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ వారు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ నీటి సమస్యను మండల కేంద్రంలో గల చర్చి ఫాదర్ ఎర్నస్ట్ పాలు దృష్టికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని బుడిపాటి కమల వాహిని తీసుకెళ్లారు. దీంతో ఎర్నెస్ట్ పాల్ జిఎస్ఎస్ గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు వెంటనే స్పందించి కేజీబీవీలో చేతి పంపు వేశారు. ఈ సందర్భంగా వేముల స్రవంతి, కమల వాహిని మాట్లాడుతూ బాలికల నీటి సమస్యను పరిష్కారం చేసినందుకు సంస్థకు అందుకు సహకరించిన పాస్టర్ ఎర్నెస్ట్ పాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛంద సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఎర్నెస్ట్ పాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I MOHAMMED RAZIUDDIN, (Old Name), S/o. Mohammed Khaja Mohiuddin, R/o. H.No.8-2-15, Nizampet, Khammam Urban, Khammam City & District. I Have changed my Name as **MOHAMMAD RAZIUDDIN** (New Name). Here after my name known as **MOHAMMAD RAZIUDDIN** (New Name), S/o. Mohammad Khaja Mohiuddin for all purposes.

నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

మంత్రి తుమ్మలను కలిసిన ఎస్పీ

నవతెలంగాణ-దమ్మపేట



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకునారు. మండల పరిధిలోని తుమ్మల స్వగ్రామమైన గండగులపల్లిలో తుమ్మల నివాసంలో ఎస్పీ కలిసి మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా తుమ్మల ఎస్పీతో మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను పోలీస్ సహకారాన్ని సామాన్యుడికి సైతం అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఉన్నారు.



53 ఏండ్ల తర్వాత అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

చినజియ్యర్ మఠం సమావేశ మందిరం నందు భద్రాచలంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో 1969-71 ఇంటర్మీడియేట్ మొదటి బ్యాచ్‌గా విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థిలు సమావేశమై పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకుని ఒకరినొకరు ఆలింగనాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. చిన్న నాటి సంఘటనలు అప్పటి ఆటలు, పాటలు గుర్తుచేసుకుని మరలా విద్యార్థులలా మారిపోయి సంతోషంగా రోజంతా గడిపారు. విద్యనభ్యశించిన జూనియర్ కాలేజిని సందర్శించి వారు చదివిన గదులలో కూర్చిన పాత స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. రోజు వారీ కార్యక్రమాలకు భిన్నంగా గడిపి అందరూ ఆత్మీయంగా సంతోషంగా తిరుగుప్రయాణమైనారు. ఈ కార్యక్రమానికి ఆద్యంతం తానై నిర్వహించిన పూర్వ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వ అవార్డ్ గ్రహీత లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు, యార్లగడ్డ హనుమంత రావులు, మిగతా మిత్రులు మల్లాది వెంకట రావు, కృష్ణ బాబు, వెంకటనరసయ, నాగభూషణం, సత్యనారాయణ రెడ్డి, ఆంజనేయ వర్మ, అప్పారావు, రమణ రెడ్డి, కృష్ణ కుమార్, సుబ్బారావు, శంకర్ రావు, శ్రీధర్, వర్మ, రాజు, రాంబాబు, ఉదయభాస్కర్, ప్రభాకర్, పటేల్, పద్మజ, శారద, వెంకటమ్మ, విజయలక్ష్మి, సీత, మిగతా మిత్రులు పాల్గొన్నారు.

16న సమ్మె...నోటీసు ఇచ్చిన సీఐటీయూ

నవతెలంగాణ-ఇల్లందు



నరేంద్ర మోడీ కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు ఎండగడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త జరుగు సమ్మె జరగనుంది. ఈ సందర్భంగా గ్రామీణ బంద్ నేపథ్యంలో సోమవారం రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి యూడీసి పద్మకు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, జిల్లా నాయకురాలు ఎస్.కే ఫాతిమా, ఆశా యూనియన్ నాయరాకులు జర్పుల అనిత పాల్గొన్నారు.

ముగిసిన కొబ్బరి వృక్ష మిత్రుల శిక్షణ

- ప్రతిభావంతులకు బహుమతులు
- యంత్రాలు పంపిణీ

నవతెలంగాణ-అశ్వారావుపేట

కొబ్బరి అభివృద్ధి మండలి ఆర్థిక సహకారంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ఆరు రోజులు పాటు 20 మంది కొబ్బరి వృక్ష మిత్రులకు నిర్వహించిన శిక్షణ సోమవారంతో ముగిసింది. ఇందులో శిక్షణ అర్హులకు మాస్టర్ ట్రైనర్‌లు రఘు, శ్రీనులు కొబ్బరి వృక్షాలు ఎక్కే యంత్రాన్ని ఒక్కొక్కరికీ ఒక్కొక్కటి పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ కనబలరిచిన పలువురుకు ప్రోత్సాహక బహుబతులు అందజేసారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల శాస్త్రవేత్త, ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ ఐ.వి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శిక్షణ అర్హులు అందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకోవాలి అని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి జయమ్మ అధ్యాపక సిబ్బంది నాగ అంజలి, రమేష్, పావని, పాల్గొన్నారు. ఈ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రొఫెసర్స్ కే.శిరీష, నీలిమ సమన్వయపరిచారు.

సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు మృతి

- పలువురి నేతల సంతాపం

నవతెలంగాణ-ఇల్లందు

స్థానిక 13వ నెంబర్ బస్తీకి చెందిన సీపీఐ(ఎం) ఆ ఏరియా కార్యదర్శి లక్క రాజేశ్వరరావు తల్లి లక్క కట్టమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న పార్టీ నాయకత్వం ఆమె బౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించింది. వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి రాలికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పార్టీ నేతలు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్, కూకట్ల శంకర్, మాదారపు వెంకటేశ్వర్లు, ఎస్ విజయ కుమార్, ఆర్‌బీజే రాజు, కుమారుడు లక్క రాజేశ్వరరావు, ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మండల స్థాయి ఎల్టా పోటీ పరీక్షలు విజయవంతం

- ఎల్టా జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ దస్తగిరి

నవతెలంగాణ-కొత్తగూడెం

ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సోమవరాం అన్ని మండల కేంద్రాలలో పోటీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు భద్రాద్రి జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ దస్తగిరి తెలిపారు. చుంచుపల్లి మండల స్థాయి పోటీ పరీక్షలను బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎల్టా మండల కన్వీనర్ రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ పాల్గొని ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు. స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలను ప్రకటించారు. జిహెచ్ఎస్ చుంచుపల్లి, జెడ్పీహెచ్ఎస్ రుద్రంపుర్, జిహెచ్ఎస్ బాబూ క్యాంప్ విద్యార్థులు మండల స్థాయి విజేతలుగా నిలిచారు. ఫిబ్రవరి 13న జిల్లా స్తాయి పోటీ పరీక్షలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఏల్టా జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ దస్తగిరి, మండల కన్వీనర్ రమాదేవి ఉపాధ్యాయులు కృష్ణవేణి, జానకీ దేవీ, చందర్ రావు, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఎంప్లాయిస్ డైరీ, క్యాలండర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరులోని బీటీపీఎస్‌లో సోమవారం (తెలంగాణ ఎలక్ట్రిసిటీ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్) నూతన సంవత్సర డైరీ, క్యాలండర్లను ఆ కర్మాగార చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి చీఫ్ ఇంజనీర్ ప్రసంగించారు. ఉద్యోగులందరూ క్రమశిక్షణ, అంకితభావంతో పని చేస్తూ కర్మాగారాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. సంస్థ భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగులందరి సమిష్టి కృషి వల్ల బీటీపీఎస్ లాభాల బాటలో పయనిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బిచ్చన్నను కార్యవర్గ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బీటీపీఎస్ రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.ఐలయ్య, డి.శ్రావణ కుమార్, కోశాధికారి సీతయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ వి.ఫణేంద్ర, వైస్ ప్రెసిడెంట్ వి.అనిల్, మహిళా సభ్యులు ఉమా దేవి, రమాదేవి, రమణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని 3న చలో ఢిల్లీ

ఇల్లందు : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఫిబ్రవరి 3న చలో ఢిల్లీ కార్యక్రమం జరగనున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూక్యా శ్యామ్, ఇర్ప రాజేష్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో 3న జరుగు ప్రొటెస్ట్ మార్చ్ పోస్టర్ను ఆవిష్కరించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పవన్, సమత, పూజిత, నాగేశ్వరి, ప్రమీల, రంజిత్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు జామాయిల్ తోటకు నిప్పు

- అదుపు చేసిన ఫైర్ సిబ్బంది

నవతెలంగాణ-కొత్తగూడెం

ప్రమాద వశాత్తు జామాయిల్ తోటలో నిప్పుపడి తోట దగ్ధమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కొత్తగూడెం మండలం చిట్టిరామవరం గ్రామానికి చెందిన బానోత్ రాందాస్ 3 ఎకరాల జామాయిల్ తోటకు సోమవారం నిప్పు అంటుకుంది. ఈ విషయం తెలుసుకున్న రైతు రాందాస్ వెంటనే కొత్తగూడెం ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.20 వేల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని బాధితరైతు తెలిపారు. ఫైర్ సిబ్బంది త్వరగా స్పందించడంతో భారీ నష్టాన్ని నివారించారని రైతు రాందాస్ తెలిపారు. ఈ సందర్భంగా లీడింగ్ ఫైర్ మెన్ సైదులు మాట్లాడుతూ...ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగినప్పుడు వెంటనే ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయాలన్నారు. ఈ ప్రమాద నివారణ చర్యలో ఫైర్ సిబ్బంది కార్తీక్, ఎస్‌కె. యాసిన్, అజార్, శివ కృష్ణ, రైతులు మంగ్య, సొమ్లి, అచ్చమ్మ, మంజ్యా, సాల్లి, రాము, శ్రీను, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ సవరణను పకడ్బందీగా నిర్వహించాలి

- ఓటరు జాబితా పరిశీలకురాలు బాలమాయ దేవి
- పార్లమెంట్ ఎన్నికలకు తుది ఓటర్ జాబితా రూపకల్పన
- 6 నుంచి 22 వరకు జాబితా పై అభ్యంతరాల స్వీకరణ
- ఫిబ్రవరి 8న సుది ఓటర్ జాబితా ప్రకటన

నవతెలంగాణ-పాల్వంచ



ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని ప్రకడ్బందీగా నిర్వహించాలని ఓటరు జాబితా పరిశీలకురాలు బాలమాయ దేవి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశపు హాల్లో రిటర్నింగ్ అధికారుల సహాయ రిటర్నింగ్ అధికారులతో ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమం ఓటర్ జాబితా రూప కల్పన పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గాల వారిగా ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు నమోదు ప్రక్రియ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ప్రకటించే ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల పరిధిలో 972858 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 6వ తేదీ నుండి 22వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ జాబితా అభ్యంతరాలను స్వీకరించినట్లు చెప్పారు. అలాగే 20, 21 తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక క్యాంపుల్లో ఫారం 6-1149 ఫారం 7-382 ఫారం 8-860 దరఖాస్తు వచ్చినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం ఫారం సిక్స్ సెవెన్ ఎయిట్లకు 59658 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 47612 దరఖాస్తు విచారణ ప్రక్రియ పూర్తికాగా 4454 దరఖాస్తులు తిరస్కరించాలని 7589 దరఖాస్తులు విచారణ దశలో ఉన్నట్లు చెప్పారు. వచ్చేనెల 6వ తేదీ డేట్ అఫ్ ప్రక్రియ పూర్తి చేసి ఎనిమిదో తేదీ తుది ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి సంబంధించి తుది ఓటర్ జాబితా రూపకల్పన చేయనున్నట్లు ఆమె వివరించారు. ఓటర్ జాబితా ప్రక్రియ రూపకల్పన పై నియోజకవర్గాల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రకటించిన ముసాయిదా ఓటర్ జాబితా ప్రకారం 14075 మంది దివ్యంగా ఓటర్లు ఉన్నారని చెప్పారు. అలాగే 18-19 సంవత్సరాల వయసు ఉన్న ఓటర్లు 27490 మంది, 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు 13106 మంది ఉన్నట్లు చెప్పారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో 8 హ్యాబిటేషన్లలో ఉన్న అర్హులైన కొండరెట్లు 692 మంది ఓటు హక్కు నమోదు చేసినట్లు చెప్పారు. యెన్‌జిఆర్ఎస్ పోర్టల్‌కు వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ నమోదు ఫిర్యాదులు వస్తున్నాయని ఎప్పటికప్పుడు పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం సాధన సభ ఎన్నికల ప్రక్రియ నిర్వహించిన తీరును అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు.

అనంతరం కలెక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ.. జిల్లాలో మరణించిన ఓటర్లు జాబితా నుండి తొలగింపుకు ఫారం సెవెన్ జారీ చేస్తున్నామని చెప్పారు. నోటీసులు జారీ చేసిన ఏడు రోజులు తదుపరి తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మరణించిన వ్యక్తులు ఆధారంగా మరణ ధ్రువీకరణ అందుబాటులో లేని సందర్భంలో కుటుంబ సభ్యులు తీసుకొని తొలగిస్తున్నట్లు చెప్పారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతూ భద్రపరిచినట్లు చెప్పారు.

ఈ సమావేశంలో ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ రాంబాబు, కొత్తగూడెం భద్రాచలం ఆర్డీవోలు శిరీష మంగీలాల్, ప్రత్యేక ఉప కలెక్టర్ కాశయ్య, ఎన్నికల విభాగం తహసీల్దార్ ప్రసాద్, నయా తహసిల్దార్ రంగా ప్రసాద్, నియోజకవర్గ కేంద్రాల తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో రూపా స్కూల్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



తెలంగాణ ఆంధ్ర ఉమ్మడి రాష్ట్రాల ఓపెన్ కరాటే పోటీలలో భద్రాచలం పట్టణంలోని రూపా స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచే 2024 ఛాంపియన్‌గా నిలిచారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కరాటే పోటీలలో రూపాస్కూల్ విద్యార్థులైన భార్గవరాం (5) తన ప్రతిభను చూపించి కరాటే పోటీలో ఛాంపినగా నిలిచి మొదటి బహుమతిని అందుకున్నారు. అదేవిధంగా మరో విద్యార్థి నాగిని వర్ధన్ కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి 2024 ఛాంపినగా పిలిచాడు. రెండు రాష్ట్రాలలో చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ కరాటే పోటీలలో ఛాంపిన నిచ్చిన విద్యార్థులను కృపా స్కూల్ ఆవరణలో కరెస్పాండెంట్ ముని కేశవ్ అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యుత్‌తో పాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూపాస్కూల్ ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజుపేటని సింగరేణి పునరావాస గ్రామంగా ప్రకటించాలి

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరు ఓసీ వల్ల తీవ్ర కాలుష్యం బారిన పడ్డ రాజుపేట గ్రామాన్ని పునరావాస గ్రామంగా ప్రకటించి, ప్రజల ప్రాణాలను కాపాడాలని తెలంగాణ భూ నిర్వాసితుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాజుపేట గ్రామంలో నిర్వాసితుల సదస్సు సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ మణుగూరు ఓపెన్ కాస్ట్ వల్ల రాజుపేట గ్రామ తీవ్రంగా కాలుష్యం బారిన పడిందన్నారు. అనేక రకాల ఉదరకోశ, శ్వాసకోశ సంబంధమైన జబ్బులతో ప్రజలు బాదపడుతున్నారని అన్నారు. మణుగూరు ఓసి ప్రారంభంలో ప్రాజెక్ట్ వల్ల ఈ గ్రామాన్ని నిర్వాసిత గ్రామంగా ప్రకటించి సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే పునరావాసం ప్రకటించి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజలందరినీ ప్రాజెక్ట్ వల్ల నష్టపోయిన కుటుంబాలుగా గుర్తించి నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని అన్నారు. ఈ డిమాండ్ల సాధనకు భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించడం కోసం పోరాట కమిటీని ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల నాగమణి, బొల్లం రాజు, సీఐటీయూ నాయకులు నర్సింహారావు, నిర్వాసితులు ప్రభాకర్, మున్నా, సతీష్, భూక్యా కవిత, వెంకట్రాములు, మణికంటి సీతమ్మ భావ్ సింగ్, పవన్, మల్లీశ్వరి, వెంకన్న, సౌందర్య, పూజిత, నాగార్జున, రామకృష్ణ, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు

- ప్రభుత్వం గత పాలకుల తప్పిదాలు చేయొద్దు
- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-పాల్వంచ





భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. వేలాది మందిగా విద్యార్థులు హాజరయ్యారు. కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాల నుండి నూతన కలెక్టరేట్ భవనం వరకు విద్యార్థి మహా ప్రదర్శన నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం గేటు ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. లోనికి అనుమతించాలని నినాదాలు చేయడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. కలెక్టరేట్ ఎదుట విద్యార్థులను ఉద్దేశించి వీరభద్రం మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న 7800 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యారంగంలో ఖాళీగా ఉన్న 26 వేల ఉపాధ్యాయ పోస్టులు, ఉపాధ్యాయేతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. జిల్లాలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ములకలపల్లి సుజాత నగర్, కొత్తగూడెం మండల కేంద్రాల్లో వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక అలాకు మెమొరాండం అందజేశారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేందర్, బయ్యా అభిమన్యు కె.సందీప్, బి.అభిమిత్ర, జిల్లా సహాయ కార్యదర్శి మంద నాగకృష్ణ, జిల్లా నాయకులు యశ్వంత్, రామ్ చరణ్, ప్రవీణ్, పవన్, చరణ్, భవాని, సుధీర్ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి సాగర్, నాయకులు నిఖిల్, ప్రణయ్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్‌కు 10 లక్షలు మంజూరు

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్‌కు రూ.10 లక్షల నిధులను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంజూరు చేయించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్‌లో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఎంపీ నిధుల నుండి వీటిని మంజూరి చేశారు. వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్‌లో కిడ్నీ జబ్బుతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకోవడానికి వచ్చే బాధితులకు సరిపడా బెడ్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం కేవలం ఐదు బెడ్స్ మాత్రమే ఉండడంతో తక్షణ వైద్యం పొందాల్సిన బాధితులు సకాలంలో వైద్య అందక ప్రాణాలు విడుస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రకారం వరుస క్రమంలో ఉన్న వారు చికిత్స పొందాలి అంటే ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారిలో ఒకరు చనిపోతే తప్ప మరొకరికి అవకాశం దొరకని దుర్భర పరిస్థితి ఉంది. ఈ విషయమై ఇటీవల కొందరు డయాలసిస్ అవసరమైన కిడ్నీ వ్యాధి బాధితులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రని కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎంపీ స్థానిక ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ కుమారస్వామితో మాట్లాడి డయాలసిస్ సేవలు మెరుగుపరిచేందుకు, మరి కొంతమందికి తక్షణ వైద్యం అందేందుకు అవసరమైన పనులతో కూడిన ఎస్టిమేషన్ అందజేయాలని కోరారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు మంజూరి ధృవ పత్రాలను అందజేశారు. తమ ఆవేదనను అర్థం చేసుకొని వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపీ రవిచంద్రకు కిడ్నీ జబ్బు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

16న జరిగే సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనాలి

- జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇచ్చిన నాయకులు

నవతెలంగాణ-కొత్తగూడెం



కనీస వేతనం రూ.26,000లు చెల్లించాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు పరచాలని, రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం కొత్తగూడెం ఏఐటీయూసీ కార్యాలయంలో సింగరేణి కాంట్రాక్టర్ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం యర్రగాని కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే పోరాటంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా కదలాలని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని విచ్చిన్నం చేసి ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను తిప్పి కొట్టాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 22 ప్రకారం కనీస వేతనాలను అమలు చేయాలని, 2022లో జేఏసీ ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు సిఐటియు ప్రధాన కార్యదర్శి బి.మధు, ఎస్‌డి.రాసుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఐఎఫ్‌టియు, ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న ఐఎఫ్‌టియూ, ఐఎఫ్‌టియు అధ్యక్షులు ఎస్‌కె.యాకూబ్ షావలి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌లో పర్సనల్ డీజీఎం కె.వి.ఎల్ వరప్రసాద్‌కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు క్రిష్టా ఫర్, గౌని నాగేశ్వరరావు, పి.సతీష్, డి.వీరన్న, జి.శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

- మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చామర్తి

నవతెలంగాణ-దమ్మపేట



ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలలోని పట్టభద్రుల ఎన్నికల కోసం అర్హులైన వారందరూ ఓటర్ నమోదు చేసుకోవాలని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చామర్తి గోపి శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ నల్గొండ పట్టభద్రులు ఎన్నికల కోసం అర్హులైన వారందరూ ఫిబ్రవరి 6వ లోపు 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన అందరూ ఫారం 18 ద్వారా ఆన్ లైన్‌లో అయితే https://ceotserms2.telangana. gov.in/mlc/form18.aspx ఈ లింక్ ద్వారా లేదా ఆఫ్ లైన్‌లో అయితే స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇంతకుముందు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసిన వారు కూడా ఇప్పుడు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు.

జన్యు లోపం మొక్కలు ఇచ్చిన రైతులకు ఆయిల్ఫెడ్ నష్టపరిహారం చెల్లించాలి

- ఆయిల్ ఫాం సొసైటీ డిమాండ్

నవతెలంగాణ-అశ్వారావుపేట



జన్యు లోపం ఉన్న మొక్కలు సరఫరా చేసి రైతులకు అవి గెలలు రాకపోవడంతో ఏళ్ళ తరబడి రైతులు నష్టపోతారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ స్టేట్ ఆయిల్ఫెడ్ అశ్వారావుపేట జోన్ పామాయిల్ సాగు దారులు (గ్రోవర్స్) సొసైటీ ఆయిల్ఫెడ్‌ను డిమాండ్ చేసింది. ఈ సొసైటీ విస్తృత స్థాయి సమావేశం తుంబూరు ఉమామహేశ్వర రెడ్డి అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర రెడ్డి, పుల్లయ్యలు మాట్లాడుతూ పలు డిమాండ్‌లను పత్రికా ముఖంగా వ్యక్తం చేసారు. పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయిల్ఫెడ్ యాజమాన్యం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొన్నింటిని పరిష్కరించుకున్నామని అన్నారు. మిగిలిన సమస్యలు సైతం స్వతహాగా పామాయిల్ రైతు అయిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిసి పరిష్కరించాలని కోరతామన్నారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో పామాయిల్ గెలలును క్రషింగ్ చేసి ఓఈఆర్ నిర్ధారించే మిల్లును ఏర్పాటు చేయాలని కోరారు. పామాయిల్ సాగుపై రైతులకు శిక్షణ, ఆయిల్ ఫాం పరిశోధనా కేంద్రాన్ని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు అనుబంధంగా నెలకొల్పాలని అన్నారు. పామాయిల్ సాగుకు అవసరమైన అన్ని రకాల సాగు సామగ్రి (పరికరాలు) రాయితీ పై ఇవ్వాలని కోరారు. పోడు భూములకు నీటి వసతి, డ్రిప్ వసతి కల్పించాలన్నారు. 2019 నుంచి పామాయిల్ మొక్కలు ఇచ్చిన రైతులకు రాయితీ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ప్రతి నెల గ్రామాల వారీగా రైతులకు పామాయిల్ సాగుపై శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో దారా తాతారావు, ఆళ్ల నాగేశ్వరరావు, జలసూత్రం శివరామ్ ప్రసాద్, చెలికాని సూరిబాబు, ఇనుగంటి రాంబాబు, శెట్టి వినోదలు పాల్గొన్నారు.

పీఓ ఔదార్యం

- గిరిజన మహిళ కంటి పరీక్షల కోసం సొంత వాహనంలో ఏరియా వైద్యశాలకు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం ఐటీడీఏ పీఓ తన వద్దకు వివిధ సమస్యలపై వచ్చే ఆదివాసీల పట్ల ఔదార్యం చాటుతున్నారు. దుమ్ముగూడెం మండలం సీతానగరం (నడిగడ్డ) గ్రామానికి చెందిన గిరిజన మహిళ పూనెం భద్రమ్మ సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో కంటి వైద్యం కోసం ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్‌ను అభ్యర్థించింది. వెంటనే స్పందించిన పీవో వైద్యులతో మాట్లాడి తన సొంత వాహనంలో భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు పంపించారు. హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ పర్యవేక్షణలో నూతనంగా ఏర్పాటుచేసిన కంటి వైద్యశాల డాక్టర్ సంతోష్ పూనెం భద్రమ్మకు కంటి పరీక్షలు నిర్వహించి వచ్చేనెల 2వ తేదీన కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. పీవో గిరిజన మహిళ పట్ల చూపించిన ఔదార్యాన్ని ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

నవతెలంగాణ-ములకలపల్లి




రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలైన సంఘటన మండల పరిధిలోని కంపగూడెం క్రాస్రోడ్లో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై రాజమౌళి తెలిపిన వివరాల ప్రకారం... పూసుగూడెం పంచాయతీ ఒడ్డు రామవరం గ్రామానికి చెందిన పద్దం వంశీ(22), పద్ధం విష్ణు (24) ఇద్దరు యువకులు ద్విచక్రవాహనం)పై ఆదివారం మండలంలోని రాజాపురం, ముత్యాలపాడు గ్రామాల్లో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లారు. అక్కడే అర్ధరాత్రి వరకు స్థానిక యువకులతో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సోమవారం తెల్లవారుజామున ఇంటికి బయలుదేరారు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో కంపగూడెం క్రాస్రోడ్ సమీపానికి రాగానే వాహనం అదుపుతప్పి కిందపడ్డారు. వంశీ, విష్ణులు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై రాజమౌళి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. చేతికి వచ్చిన కొడుకులు మృతిచెందడంతో రామవరం గ్రామంలో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, బంధువుల రోధనలు మిన్నంటాయి.

విద్యార్థి దశలోనే ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించాలి

- హెడ్ మాస్టర్ కె.శాంతారావు

నవతెలంగాణ - ఆళ్ళపల్లి

ప్రస్తుత ఈ పోటీ ప్రపంచంలో భవిష్యత్తులో ఉద్యోగ రీత్యా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటినుంచే ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించాలని, దాంతో కొన్ని మంచి అవకాశాలు వస్తాయని ఆళ్ళపల్లి హైస్కూల్ హెడ్ మాస్టర్ కె.శాంతారావు పిల్లలకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ అసోసియేషన్ (ఈఎల్టీఏ) వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హై స్కూల్‌లో ఆళ్ళపల్లి, అనంతోగు, మర్కోడు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, ప్రభుత్వ గిరిజన బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలల్లో చదివే 8వ, 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షల్లో పి.మౌనిక అనే ఆళ్ళపల్లి హైస్కూల్ 9వ తరగతి విద్యార్థినికి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి అనంతోగు గ్రామంలోని కేజీబీవీకి చెందిన ఎస్.హర్షిత అనే 9వ తరగతి విద్యార్థిని సాధించారు. అలాగే తృతీయ బహుమతి ఆళ్ళపల్లి హై స్కూల్ లో చదువుతున్న వై.చరణ్య అనే 8వ తరగతి విద్యార్థిని సాధించింది. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు బి.బావుసింగ్, బి.వీరన్న, బి.సుమతి, బి.రజిని, హైమావతి పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి దేవాలయంలో కొత్వాల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పాల్వంచ

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జగన్నాధపురం పెద్దమ్మతల్లి దేవాలయంలో చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాలకు పెద్దమ్మతల్లి దేవాలయం ధర్మకర్తలు, పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగుడి డైరెక్టర్లు ఎస్‌విఆర్‌కె ఆచార్యులు, గంధం వెంగళరావు, కిలారు నాగమల్లేశ్వరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, సర్పంచ్ బానోత్ అనిత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ - ఆళ్ళపల్లి

ఈ నెల 25న అర్ధరాత్రి మండల కేంద్రంలోని కిరాణం జనరల్ స్టోర్ షాపు అనుమానాస్పద రీతిలో దగ్ధమైన విషయం తెలిసిందే. సోమవారం బాధితులు నరెడ్ల ప్రవీణ్ – సరిత దంపతులను స్థానిక ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి దంపతులు వారి ఇంటికి చేరుకుని ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని, పరామర్శించారు. వారి వెంట స్థానిక వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సహాయ కార్యదర్శి ఎండీ.ఖయ్యుం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కసనబోయిన నరేష్, కీసరి కిరణ్, తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువత మృతి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన ఓ గిరిజన యువతి పురుగు మందు తాగి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. గ్రామానికి చెందిన మచ్చా పుల్లయ్య చిన్న కూతురు శాధిక (20) టీటీసీ చేసి ప్రస్తుతం భద్రాచలంలో కంప్యూటర్ కోర్స్ చదువుతోంది. ఈ నెల 25న నుండి ఏదో బాధలో ఉన్నట్లు ప్రవర్తిస్తూ ఎవ్వరితోనూ మాట్లాడకుండా వుంది. ఈ క్రమంలో ఈ నెల 28న మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో శాధిక పురుగులమందు తాగి కింద పడి పోయింది. గమనించిన కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయిందని వైద్యులు తెలిపారు. తన కూతురి మరణంపై మా కుటుంబ సభ్యులకు అనుమానం ఉందని, తన కూతురి చావుకి కారణాలపై పూర్తి స్థాయి విచారణ చేసి న్యాయం చేయాలని కోరుతూ మృతురాలి తండ్రి పుల్లయ్య పిర్యాదు మేరకు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర ఆధ్వర్యంలో ఎల్ఈడీ విద్యుత్ లైట్లు ఏర్పాటు

నవతెలంగాణ -బూర్గంపాడు

ఐటిసి అనుబంధ సంస్థ, రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర, సారపాక ఆధ్వర్యంలో మండలం ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ లో ప్రినిపాల్ విజ్ఞప్తి మేరకు, పాడై పోయిన విద్యుత్ బల్బుల స్థానంలో కొత్తగా 8 ఎల్ఈడీ విద్యుత్ బల్బులు సోమవారం అందజేశారు. పని చేయని బల్బులను మార్చారు. స్కూల్ బాలికలు తమ సంతోషం వ్యక్తం చేశారు. కాలేజ్ ప్రిన్సిపాల్, టీచర్ సిబ్బంది రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి చెంగల్ రావు, నాగ మల్లేశ్వరరావు, చాంద్ బాషా, పాకాల దుర్గా ప్రసాద్, వివిఎన్ ప్రసాద్, మహేశ్వర రెడ్డి, మురళి కృష్ణ, కే వీ ఆర్, ఎసోబ్, దిలీప్, సుధాకర రెడ్డి, ఇతర రొటేరియన్లు తమ వంతు సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం ప్రస్తుత ఐటీసీ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్. జయంత్ కుమార్ దాస్, సెక్రెటరీ కెవిఎస్ గోవిందరావు నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన అన్నారుఇటువంటి సేవా కార్యక్రమానికి ఐటీసి రోటరీ క్లబ్ వారు ఎప్పుడూ తోడుగా వుంటుందని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

- తహసీల్దార్ అనంత రామకృష్ణ

నవతెలంగాణ-చర్ల



పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 6 లోపు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని చర్ల తహసీల్దార్ అనంత రామకృష్ణ అన్నారు. సోమవారం నవతెలంగాణతో మాట్లాడుతూ గతంలో నమోదు చేసుకున్న వారు సైతం మరలా ఇప్పుడు ఎమ్మెల్సీ ఓటు తప్పకుండా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆన్లైన్లో ఓటు నమోదు చేసుకోకపోతే తమ తమ ఓటును వినియోగించుకోవడానికి అర్హత కోల్పోతారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఓటు నమోదుకు డిగ్రీ మెమో, ప్రొవిషనల్ తోపాటు ఆధార్, ఓటు గుర్తింపు కార్డుతో పాటు పాస్పోర్ట్ సైజ్ ఫొటో అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. కాబట్టి పట్టబద్రులందరూ కూడా వారి వారి ఎమ్మెల్సీ ఓటును సక్రమంగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డిప్యూటీ తాసిల్దార్ బి .భరణి బాబు, ఆర్టైలు వెంకటేశ్వర్లు, వరలక్ష్మి ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నరసింహారావు

నవతెలంగాణ - జూలూరుపాడు

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అరిగేల నరసింహారావుని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అరిగెల నరసింహారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

19న దేశవ్యాప్త సమ్మె

నవతెలంగాణ పాల్వంచ



ఫిబ్రవరి 19న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనేందుకు ఐసీడీఎస్ డీడబ్ల్యూకి సమ్మె నోటీస్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) సోమవారం అందజేసింది. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి.పద్మ మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, మెరుగైన పౌష్టికాహారం అందించే విధంగా బడ్జెట్ ఉండాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ సౌకర్యం పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పకడ్బందీ అమలు చేయాలి, గ్రాడ్యుటీ చట్టం ప్రకారం రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలి, ప్రతినెల పదివేలు పెన్షన్ చెల్లించాలి, అంగన్వాడీలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టులో పెట్టిన 18000 అమలు చేయాలి, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఈ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నామని నోటీస్ ఇచ్చారు. ఈ సమ్మెలో టీచర్స్, హెల్పర్స్, మిని టీచర్స్ పాల్గొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా కమిటీ సభ్యులు కళావతి, శైలజ, జ్యోతి, సావిత్రి, లక్ష్మి, పద్మ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా
- అధికారులకు ఆదేశం
- జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలు
- మొదటి సంవత్సరం 10200 మంది,
- 2వ సంవత్సరం 9277 మంది విద్యార్థులు

నవతెలంగాణ-పాల్వంచ



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెల 28 నుండి మార్చి 3వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్నాయని చెప్పారు. మొదటి సంవత్సరం 10200 మంది, 2వ సంవత్సరం 9277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 16 పోలీస్ స్టేషన్స్ లో ప్రశ్న పత్రాలను బద్రపరచనున్నట్లు చెప్పారు. 36 మంది ఛీఫ్ సూపరిన్టెండ్లు, 36 మంది శాఖాపరమైన అధికారులు, 13 మంది అదనపు పర్యవేక్షకులు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ఐదు కస్టోడియన్స్ నియమిస్తున్నట్లు చెప్పారు. 550 మంది ఇన్విజిలేటర్లకు విధులు కేటాయించినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని చెప్పారు. సమీపంలోని జిరాక్సు కేంద్రాలను మూసివేయించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లుపై చెక్ లిస్టు తయారు చేయాలని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర వైద్యసేవలకు వార్డులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. సురక్షిత చల్లటి మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని, ఇతర డిపోల నుండి బస్సులు నడిపేందుకు ఆయా డిపో మేనేజర్లకు లేఖలు రాయాలని చెప్పారు. విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా, ధైర్యంగా పరీక్షలు వ్రాసేందుకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని చెప్పారు. నూరుశాతం ఫలితాలు సాధించు విధంగా కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులు కానీ, విధులు నిర్వహించే సిబ్బంది కానీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలాక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు,

జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డిఆర్ఓ రవీంద్రనాథ్, డిపిఓ రమాకాంత్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డీఈఓ వెంకటేశ్వరా చారి, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

పినపాక అభివృద్ధిలో ఎంపీఓ పాత్ర మరువలేనిది

- ఎంపీఓ వెంకటేశ్వరరావుకు ఘనంగా సన్మానం
- ఎంపీఓను సన్మానించిన జర్నలిస్టులు,
- సర్పంచులు ఎంపీటీసీలు, రాజకీయ నాయకులు

నవతెలంగాణ-పినపాక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారుమూల ఏజెన్సీ మండలమైన పినపాక ఎంపీఓగా బాధ్యతలు నిర్వహిస్తూ మండలానికి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఎంపీఓ వెంకటేశ్వరరావును పినపాక మండలంలో సర్పంచులు, సెక్రటరీలు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో 8 నెలలలోనే నడిపించిన ఘనత ఎంపీఓకు దక్కుతుందని తెలియజేశారు. ఇలాంటి మంచి ఆఫీసర్ పినపాక మండలంలో చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంపీఓ కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం అభినందనీయమన్నారు. మండలంలో సమస్యలపై ఆయన స్పందన, పరిష్కరించే తీరును అభినందించారు. అనంతరం సర్పంచుల సంఘం అధ్యక్షులు నరసింహారావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సమస్యలు పరిష్కరించడంలో, సర్పంచులకు మార్గదర్శకం చూపించడంలో ఎంపీఓ సేవలను కొనియాడారు. ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు చింతపంటి సత్యం మాట్లాడుతూ ఎంపీవో చేస్తున్న శ్రమకు గుర్తింపు ఉత్తమ ఆఫీసర్ గా గుర్తింపురావడం అన్నారు. అనంతరం పొట్లపల్లి సర్పంచ్ కళ్యాణి మాట్లాడుతూ సర్పంచులకు మార్గదర్శకం చూపించడంలో పాటు విధివిధానాలు తెలపడంలో ఎంపీఓ సేవలు మరువలేనివి అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, నిశాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో సైతం ఆయనను సన్మానించారు. అనంతరం పినపాక జర్నలిస్టులు గంగాధర్, భరత్, బృహస్పతి, సారయ్య, పలువురు జర్నలిస్టులు ఎంపీఓను ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమం అనంతరం ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. తనకు సహకరించిన సెక్రటరీలకు, కంప్యూటర్ ఆపరేటర్లకు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డ్ అందరి శ్రమకు గుర్తింపు తెచ్చిందన్నారు. మండల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని తెలియజేశారు. కుర్చీలో నాలుగు గోడల మధ్య కూర్చొని పనిచేసే తత్వం, సమస్య వద్దకు వెళ్లి చూసి, పరిష్కరించే దిశగా పనిచేసే తత్వం తనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిటెంట్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ శేఖర్, సర్పంచ్ లు గోగ్గల నాగేశ్వరరావు, కొరస కృష్ణంరాజు, నాగభూషణం, పాల్గొన్నారు.



సామాజిక అభివృద్ధిలో కీలక పాత్రధారులు కార్మికులే

- సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి
- సీఐటీయూ నాయకులు అర్జున్

నవతెలంగాణ-అశ్వారావుపేట

హమాలీ కార్మికులు మేలు కోరుతూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 50 ఏళ్ళు నిండిన హమాలీ కార్మికులకు ఫింఛన్ సౌకర్యం కల్పించాలని సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. సోమవారం హమాలీ అడ్డా వద్ద నాగేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ పాలకులు ఎవరు ఉన్నా హమాలీ కార్మికులు సంక్షేమం కోసం చేసింది ఏమీ లేదని వాపోయారు. ఇప్పటికే ఉన్న కార్మిక చట్టాలు ఏవి వీరికి వర్తించవని, సామాజిక ఉత్పత్తిలో కీలక భాగస్వామ్యం వహిస్తున్న ఈ కార్మికుల పట్ల ఏ పాలకులకు చిత్తశుద్ధి లేదని అన్నారు. పెరుగుతున్న ధరలు తగ్గించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో హమాలీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు ఏసు, రాంబాబు, రమేష్, హనుమంతరావు, మారేశ్వరావు పాల్గొన్నారు.

గిరిజన హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాల్సింది మీరే

- పిసా మొబలైజర్‌లతో ఎంపీఓ సమావేశం

నవతెలంగాణ-పినపాక

గిరిజన హక్కులు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పిసా మొబలైజర్‌ల పైన ఉందని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పినపాక ఎంపీఓ కార్యాలయంలో పిసా మొబలైజర్స్ తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పిసా మొబలైజర్ లు ప్రతి గ్రామ సభకు హాజరై గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలియజేయడం భాద్యత అని తెలియజేశారు. హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన గిరిజనులకు పీసా ప్రత్యేక చట్టం వరంగా మారిందన్నారు. ఈ చట్టం వారి తలరాతలను మార్చిందని తెలిపారు. గిరిజనుల సంస్కృతిక, సంప్రదాయాలకు అనుగుణంగా, వారి అభివృద్ధికి దోహదపడేలా కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని రూపొదించిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసా మొబలైజర్లు గోగ్గల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎలుగుబంటి దాడి స్థలాన్ని పరిశీలించిన రేంజర్ ఎల్లయ్య

నవతెలంగాణ-చంద్రుగొండ

ఎలుగుబంటి దాడి చేసిన ప్రదేశాన్ని చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎల్లయ్య సందర్శించారు. అనంతరం గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. అడవికి సమీపంలో ఉన్న రహదారులపై తెల్లవారుజామున వాకింగ్ చేసే వారు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చేతిలో కర్రలాంటిది పెట్టుకోవాలన్నారు. అలాగే ఏదైనా అడవి జంతువులు కనిపించినా కూడా వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే అడవి జంతువులపై దాడులు చేయడం, వాటిని చంపడం వంటివి చేయరాదన్నారు. జంతు సంరక్షణ కూడా మన అందరి బాధ్యత అన్నారు.

పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోండి : మెచ్చా

నవతెలంగాణ-చంద్రుగొండ

పట్టభద్రులందరూ 6వ తేదీ లోపు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరరావు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నం రామకృష్ణ పాల్గొన్నారు.

కుక్కల శ్రీనివాస్‌కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ

ఇటీవల విద్యుత్ ఘాతంలో మృతి చెందిన కుక్కల శ్రీనివాస్ కు అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు నివాళులర్పించారు. సోమవారం రావికంపాడు గ్రామంలో కుక్కల శ్రీనివాసరావు దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెచ్చా పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా
- జిల్లా అధికారులకు ఆదేశాలు

నవతెలంగాణ-పాల్వంచ

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల దరఖాస్తు వివరాలు చూస్తే నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ స్కూల్ నందు 800 బాలికలు చదువు కొనసాగిస్తున్నారు. ఈ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా సరైన నీటి వసతి లేదు. ఆడపిల్లలు స్నానానికి, బట్టలు ఉతకడానికి నీరు సరిపోక చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున పేరెంట్స్ కమిటీ తరపున పాఠశాలలోబోరు, మోటార్, సీసీ రోడ్డు త్వరగా ఏర్పాటు చేయగలరని రాసిన దరఖాస్తు మున్సిపల్ కమిషనర్ పాల్వంచకు ఎండార్స్మెంట్ చేశారు. పలువురు దరఖాస్తులు దాఖలు చేయగా వాటిని ఆయా శాఖల అధికారులకు బదిలీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు



కలెక్టర్ మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డైరీ డిజైన్, నాణ్యత ప్రమాణాలు బాగుంది

- ఎంపీపీ మంజు భార్గవి

నవతెలంగాణ - ఆళ్ళపల్లి



నూతన సంవత్సరం 2024 సంబంధించిన నవతెలంగాణ డైరీ డిజైన్, నాణ్యత ప్రమాణాలు చాలా బాగున్నాయని ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షురాలు, స్థానిక ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి, ఆళ్ళపల్లి అక్షర సమిధ ట్రస్ట్ వ్యవస్థాపకులు పూకె కిశోర్ బాబు దంపతులు కొనియాడారు. ఈ మేరకు సోమవారం నవతెలంగాణ దినపత్రిక శ్రేయోభిలాషులు, పాఠకులైన కిశోర్ బాబు – మంజు భార్గవి దంపతులు మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్ లో ఆళ్ళపల్లి నవతెలంగాణ రిపోర్టర్ మహమ్మద్ ఫయీమ్ చేతుల మీదుగా నవతెలంగాణ డైరీని అందుకోవడం జరిగిందన్నారు.

ఆ రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టండి

- పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పాయం

నవతెలంగాణ-పినపాక

మండలంలోని దేవనగరం నుండి మద్దులగూడెం గ్రామాల మధ్యలో ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. గత సంవత్సరం క్రితం వరదతో రహదారి కొట్టుకుపోవడం తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజల సమస్యలు గమనించిన స్థానిక శాసనసభ్యులు ఉపాయం ఆ రహదారికి, కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు.



కస్తుర్భా విద్యార్థినీలకు బంగారు పతకాలు

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలు ఏ క్రీడలో అయిన పురుషులు కంటే మేము ఎక్కడ తక్కువ కాదు అని నిరూపిస్తూ ఎక్కువ పతకాలు సాధించడంలో అన్నపురెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయం బాలికలు ఎంతో ముందు ఉంటున్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల స్థాయిలో రిపబ్లిక్ డే సందర్భంగా జరిగిన కరాటే పోటీల్లో మొత్తం 30 మంది అన్నపురెడ్డిపల్లి పాఠశాల నుండి పోటీల్లో పాల్గొనగా 23 మంది విద్యార్థులు బంగారు పతకాలను, ముగ్గురు రజితం, నలుగురు కాంస్యం పతకాలు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని కస్తూర్బా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ పెనుబల్లి కవిత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో బాలికలకు పవన్ రెడ్డి శిక్షణ ఇవ్వడంతో బాలికలు ఎంతో ఉత్సాహంగా కరాటే నేర్చుకున్నారని అదే ప్రతిభను రాష్ట్ర స్థాయిలో చూపించి పాఠశాలకు 30 మంది పోటీలో ఉండి అందరూ పతకాలు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఇన్ని పతకాలు ఒకే పాఠశాలకు రావడంతో ఓవరాల్ చాయంపియన్ షిప్ కప్ రావడం జరిగిందని ఇంతటి కృషికి కారణమైన కరాటే మాస్టర్ పవన్ రెడ్డికి, పాఠశాల, కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. పథకాలు సాధించిన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలియజేశారు.

విజయం సాధించిన సీఎంఓఏఐ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జీఎం

నవతెలంగాణ-ఇల్లందు



ఏరియాలో నిర్వహించిన కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలలో గెలుపొందిన వారికి ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు ఏరియా బ్రాంచ్ ప్రెసిడెంట్‌గా ఎ.జి. శివప్రసాద్ అడిషనల్ మేనేజర్, జెకెఓసి, వైస్ ప్రెసిడెంట్లుగా ఎం.చిన్నయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్, జెకెఓసి, మధుసూదన్, ఎస్.ఇ కోయగూడెం, ఏరియా సెక్రటరీ కె.శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జాయింట్ సెక్రటరీలుగా పి.పవన్ కుమార్, డి.వై. ఎస్.ఇ, బి. నాగేశ్వరరావు, సర్వే ఆఫీసర్, జెకెఓసి, ట్రెజరర్ గా వి.సందీప్, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్, జాయింట్ ట్రెజరర్ గా బోడ. నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లను అభినందించారు.

దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

- ఆళ్ళపల్లి ఎస్సై రతీష్

నవతెలంగాణ - ఆళ్ళపల్లి



ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై అకారణంగా దాడులకు పాల్పడితే పోలీస్ శాఖ తరుపున కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై ఈ.రతీష్ సోమవారం ఓ ప్రకటనలో ఆకతాయిలకు హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు ఇల్లందు డీఎస్పీ రమణమూర్తి, టేకులపల్లి సీఐ ఇంద్ర సేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రతీష్ ఇటీవల కాలంలో మర్కోడులో ప్రభుత్వ అధికారులపై తిరగబడిన ముగ్గురిపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. అందులో భాగంగానే ఎస్సై వారిని సోమవారం రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులపై తిరగబడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువకులు ఎలాంటి మత్తు పదార్థాలు సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

కక్ష సాధింపు చర్యలను మానుకోవాలి

• విలేకరుల సమావేశంలో కీర్తన రెడ్డి

నవతెలంగాణ-బూర్గంపాడు



తనపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాటం కీర్తనరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్లో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్మీ పురంలోని ఓ వ్యక్తికి సంబంధించిన స్థలం 14 మందికి విక్రయించాడని, అందులో భాగంగా దుగ్గ కరుణ 2005లో సదరు వ్యక్తి నుంచి స్థలం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అయితే దుగ్గ కరుణ నుంచి తాను 99 సెంట్లు భూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. మా భూమిలో గల పాత రేకుల షెడ్కి స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి హౌస్ నెంబర్ తీసుకున్నామన్నారు. అయితే భూమి విలువ పెరగడంతో దుగ్గ కరుణకు భూమి అమ్మిన సదరు వ్యక్తి, వారి కుటుంబ సభ్యులు 15 మంది భూమి తమదే అంటూ మాపై, మాకు స్థలం విక్రయించిన వారిపై దాడులకు పాల్పడు తుండగా వారిపై పోలీసుల ఫిర్యాదు సైతం చేశామని ఆమె పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు కావడం జరిగిందన్నారు. అయితే తాను ఈవిషయం పై కోర్టును ఆశ్రయించడం జరిగిందని ఈ భూమి సమస్య కేసు కోర్టులో ఉందని ఆమె అన్నారు. అత్యాశతో వారు అధికారులపై, మాపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. సమస్య కోర్టులో ఉండగా మళ్ళీ ఓ కుల సంఘ నాయకులను వారి అబద్ధపు మాటలతో ఏమారుస్తు నిరసనలు, ధర్నాలను చేస్తున్నారని ఆమె ఆరోపించారు. సదరు వ్యక్తి 14 మందికి తనకున్న భూమిని అమ్మకం జరిపి ఎవరికి అమ్మ లేదంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు. తాను ఒంటరి మహిళలను అని గ్రహించి వారికున్న కుల సంఘం నాయకులతో కలిసి భూమి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయం పై అధికారులు తానకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈసమావేశంలో దుగ్గ కరుణ, దుగ్గ వెంకటేశ్వ రరెడ్డి, కాటం రాజశేఖర్రెడ్డి పాల్గొన్నారు.

బెస్ట్ ప్రిన్సిపాల్ దేవదాసుకు ఘన సన్మానం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థ ప్రిన్సిపల్ ఎం.దేవదాసు బెస్ట్ ప్రిన్సిపాల్గా ఎంపికై రిపబ్లిక్ డే రోజున కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న నేపథ్యంలో సోమవారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ప్రిన్సిపల్ దేవదాసును ఘనంగా సన్మానించారు. గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభలో వక్తలు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ పాఠశాల, కళాశాల బాలికలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. తమ పాఠశాల, కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ కు బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

సన్మాన గ్రహీత ప్రిన్సిపల్ ఎం.దేవదాసు మాట్లాడుతూ... పాఠశాల, కళాశాలకు చెందిన అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం సమన్వయంతో వ్యవహరించి విద్యా ప్రగతికి దోహదం చేస్తున్నారని, విద్యార్థినీలు కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని ప్రశంసించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ ఈ అవార్డు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి.బసవ కుమారి, ఎల్.సరస్వతి, సీనియర్ అధ్యాపకులు జోష్న, వసంత కుమారి, శారద, అరుణ కుమారి, జగన్మోహిని, జీవిఎల్, రాంబాబు, వీరభద్రం, తోటమల్ల బాలయోగి, టీచర్స్ సరోజినీ, ఝాన్సీ, సుజాత, దుర్గ, అకౌంటెంట్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర క్రీడల్లో అశ్వారావుపేట విద్యార్థుల విజయం

• అభినందించిన బోధనా సిబ్బంది

నవతెలంగాణ-అశ్వారావు పేట

క్రీడల్లో ప్రత్యేకమైన తర్ఫీదు, వ్యక్తిగత ప్రోత్సాహం లేనప్పటికీ అంతర్రాష్ట్ర స్థాయి ఆటల పోటీల్లో అశ్వారావుపేటలో మారుమూల గిరిజన విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు. ఇటీవల అయిదు రోజులు పాటు ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్లో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు అంతర్రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ కళాశాలకు చెందిన హెచ్ఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఊకే బాబూరావు రన్నింగ్, లాంగ్ జంప్ల విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. హెచ్ఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థినీ తెల్లం స్వప్న చెస్లో మూడో స్థానంలో నిలిచిన వీరు గోల్డ్ మెడల్స్ సాధించారు. సోమవారం ఈ విద్యార్థులను ప్రిన్సిపాల్ సాగర్, బోధనా సిబ్బంది అభినందించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

• ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

జాతీయ స్థాయి రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా, వాహనచోదకులకు ట్రాఫిక్ పై అవగాహనా కార్యక్రమాన్ని స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సోమవారం భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్డు మీద తమ వాహనాలను వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. వాహనాన్ని నడిపే డ్రైవర్లు కంటి చూపుపై అశ్రద్ధ చూపవద్దని దగ్గరచూపు, దూరపుచూపు లోపాలు ఉంటే కంటి వైద్యులను సంప్రదించి చూపించుకోవాలని కోరారు. బైక్లపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ అదే విధంగా కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐలు వెంకన్న, శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.



సమాజాన్ని మార్చగలిగే శక్తి సాహిత్యానికుంది

- అక్షరాల తోవ 6వ వార్షికోత్సవంలో వక్తలు

నవతెలంగాణ-ఖమ్మం

సమాజాన్ని మార్చగలిచే శక్తి సాహిత్యానికుందని ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఆరో వార్షికోత్సవ సభలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్ ప్రాంగణంలో అక్షరాల తోవ సాహిత్య సంస్థ ఆరో వార్షికోత్సవ సభ నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన కథలు, కవితలతో ప్రచురించిన వార్షికోత్సవ సంచికను ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి, వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద, ప్రముఖ కవులు రౌతు రవి, లెనిన్ శ్రీనివాస్, అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, కొమ్మవరపు కృష్ణయ్య, మేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, షకూర్, తోట సుభాషిణి, ఇబ్రహీం నిర్గుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో క్రీడలు ఆడాలి

నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్

నవతెలంగాణ-ఖమ్మం

ప్రశాంతమైన వాతావరణంలో క్రీడలు ఆడాలని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ అన్నారు. సోమవారం ఖమ్మంలో సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాజీవ్గాంధీ మెమోరియల్ రాజీవ్ట్రోఫీ క్రికెట్ పోటీలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మనిషి మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, గజ్జి సూరిబాబు, ట్రోఫీ స్పాన్సర్ పి.బాబురావు, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, విహెచ్ఆర్, సుబ్బారెడ్డి, సక్రు, వెంకట్, టోర్నమెంట్ నిర్వాహకులు మతీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో, వీడియోస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు

నవతెలంగాణ-మణుగూరు

మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం సజావుగా జరిగాయి. అధ్యక్ష పదవి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ ఎన్నికల్లో 46 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 45 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ అనంతరం వేణు రెస్టారెంట్లో కౌంటింగ్ ప్రక్రియ ముగిసింది. వన్నం కృష్ణ మోహన్కి 38 ఓట్లు పడగా మరో అభ్యర్థి సత్యనారాయణకి 7 ఓట్లు వచ్చాయి. సత్యనారాయణ పై కృష్ణ మోహన్ 31 ఓట్ల మెజారిటీతో భారీ విజయం పొందారు. గెలుపొందిన నూతన అధ్యక్షుడు కృష్ణ మోహన్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కమిటీ సభ్యుల ముందు నూతన ప్రధాన కార్యదర్శిగా పుసులూరి శ్రీనివాస్, కోశాధికారిగా ఎంఆర్ఎస్ శ్రీనివాస్లను ఎన్నుకున్నారు. జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీకి నియామకపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వేముల నర్సింహా రావు, గుణగంటి సారయ్య, జిల్లా అధ్యక్షుడు కీసర సుధాకరరెడ్డి, జిల్లా కోశాధికారి రామకృష్ణ, జిల్లా ఎన్నికల అధికారి పంపన రమేష్ మణుగూరు మండల ఎన్నికల అధికారులు కరుణాకర్, సీరియాల సురేష్, మణుగూరు మండల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పామాయిల్ రైతుల ఆర్థిక పురోగతికి కృషి

రాష్ట్రంలోనే ఆదర్శంగా అప్పారావుపేట కర్మాగారం

• మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-దమ్మపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ రైతుల ఆర్థిక పురోగతికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, కార్మిక శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పారావు పేట పామాయిల్ కర్మాగారాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కర్మాగారంలో ఆయిల్ రికవరీ శాతం, ఫ్రూట్ నిల్వలు, వ్యర్థాల వినియోగం ఇతర అంశాలపై ఆయిల్ఫెడ్ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అప్పారావుపేట పామాయిల్ కర్మాగారంతో ఉభయ రాష్ట్రాలకు చెందిన రైతులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఆయిల్ రికవరీ శాతం ఎక్కువగా రావడం వలన రైతుకు టన్ను పామాయిల్ ధర అధికంగా వచ్చిందన్నారు. ఈ కర్మగారాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దాదాపు రూ.100 కోట్లతో నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పామాయిల్ సాగు విస్తరణకు రైతులు ముగ్గు చూపారని ఆ విధంగా పామాయిల్ విస్తరణకు బీజం పడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కర్మాగార సార సామర్థ్యం 60 టన్నులు ఉండగా ఇక్కడ వస్తున్న పామాయిల్ గెల డిమాండ్ను అనుసరంగా మరో 30 టన్నులు పెంచుతూ మొత్తం 90 టన్నుల సామర్థ్యాన్ని ఇక్కడ అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. వచ్చే సీజన్ నాటికి ఇవి అందుబాటులో వస్తాయన్నారు. అంతేకాకుండా పవర్ ప్లాంట్ నిర్మాణంతో వచ్చు వ్యర్థాలను రీసైకిలింగ్ చేసి వచ్చే మంచినీటిని తిరిగి కర్మాగారానికి వినియోగించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వచ్చు పౌడర్ను కాటిల్ ఫీడ్ తయారు చేసి వాటిని పశుమేతకు ఉపయోగించడం ద్వారా పాల ఉత్పత్తి పెరగడంతో పాటు ఫ్యాట్ కంటెంట్ కూడా పెరుగుతుందని అన్నారు. ఈ ప్లాంట్ రూ.30 కోట్లతో ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని ద్వారా వచ్చే ప్రతి పైసా రైతుకు చెందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మరో ఐదు కొత్త పామాయిల్ కర్మకారాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ఇవి త్వరలో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ధావోస్లో పలు కంపెనీలతో మాట్లాడి దానికి అనుగుణంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మనం సీడ్లు ఇతర దేశాల నుంచి తెచ్చుకుంటున్నామని అలా కాకుండా గోద్రెజ్ కంపెనీ సీడ్ కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఈ కంపెనీ మన ప్రాంతంలో ఏర్పాటు జరిగేటట్లు చూస్తున్నట్లు తెలిపారు. దీనివలన రైతులకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయిల్ దిగుమతి సుంఖం తగ్గించడం వలన పామాయిల్ ధర తగ్గిందని దీనిపై మన తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలతో కలిసి కేంద్రంపై ధరల స్థిరీకరణ పై ఒత్తిడి తీసుకురావడానికి అన్ని విధాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా టన్ను పామాయిల్ ధర రూ.18వేలు రావటమే లక్ష్యంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో పామాయిల్ ద్వారా అంతర పంటలు అనేకం సాగు అవుతున్నాయని అందుకు అప్పారావుపేట కర్మాగారం కేంద్ర బిందువుగా ఉందని అన్నారు. రాష్ట్రంలోనే అప్పారావుపేట కర్మాగారం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ఫెడ్ జీఎం సుధాకర్, డివిజనల్ మేనేజర్ బాలకృష్ణ, అప్పారావు పేట అశ్వరావు పేట కర్మాగారాల మేనేజర్లు కళ్యాణ్ శ్రీకాంత్, పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు అత్తులూరి వెంకటరామారావు, రమేష్, అచ్యుతరావు, కె.వి తదితరులు పాల్గొన్నారు.



మందలపల్లి పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-దమ్మపేట

పంచాయతీ పాలకవర్గ బాధ్యతలు ఈనెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని మందలపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఎంపీఓ రామారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 6000 జనాభా కలిగిన పెద్ద గ్రామంలో పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చెయ్యడం గొప్ప విషయమని గ్రామస్తులు పాలకవర్గం పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పాలకవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. సర్పంచ్ మడివి దుర్గ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సమావేశాలలో నిర్ణయాలకు ఏకగ్రీవంగా ఆమోదించిన పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప సర్పంచ్ గారపాటి సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామాన్ని సర్వతో ముఖంగా అభివృద్ధి పథంలో నడపడానికి తోడ్పడిన సెక్రెటరీ వెంకటేశ్వరరావును, వార్డు సభ్యులను అభినందించారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, సెక్రెటరీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అజయ్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు సుభాని, వార్డ్ సభ్యులు వెంకయ్య, సునీత, లక్ష్మి, రఫీ, తిరుపతయ్య, శేషారత్నం, పోలమ్మ, రామకృష్ణమ్మ, రామకృష్ణ, సీత, మరియమ్మ, నాగరాజు, నాగమణి, సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

19 ఏండ్ల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

• కలెక్టర్ ప్రియాంక అలా

• వైద్యాధికారిణి శిరీషకు బెస్ట్ పెర్ఫార్మింగ్ అవార్డు అందజేసిన కలెక్టర్

నవతెలంగాణ-పాల్వంచ



ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో 1-19 వయస్సు వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో జాతీయ నులి పురుగుల నివారణపై జిల్లా టాస్క్ పోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1-19 సంవత్సరాల వయసున్న వారు 336136 మంది ఉన్నట్లు చెప్పారు. వైద్య సిబ్బంది పర్యవేక్షణలో 1-2 వయసున్న వారికి సగం మాత్ర, తదుపరి వయసున్న వారికి మొత్తం మాత్ర వేయాలని చెప్పారు. ఏదేని కారణాల వల్ల మాత్ర తీసుకోలేక పోయిన వారి కోసం ఫిబ్రవరి 19వ తేదీన 'మాపప్'రౌండ్ నిర్వహిస్తారని ఆ రోజున తప్పక మాత్ర వేయించాలని చెప్పారు. ప్రతి అంగన్వాడీ సెంటర్లు, ప్రయివేటు, గవర్నమెంట్ పాఠశాలలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం అందుచాలని విద్యా, మహిళా సంక్షేమ శాఖల అధికారులకు సూచించారు. ప్రతి ప్రైవేటు గవర్నమెంట్ పాఠశాలలో ఉన్న పిల్లలందరికీ 100 శాతం ఆల్బెండజోల్ మాత్రలు వేయించే బాధ్యతను తీసుకోవలసినదిగా, అదేవిధంగా ఐసీడీఎస్ అధికారులు జిల్లాలోని అన్ని అంగన్వాడి సెంటర్లలో కూడా 100శాతం శాతం మాత్రలు వేయించ వలసినదిగా తెలిపారు. అదే విధంగా ఏమైనా చిన్న చిన్న రుగ్మతలు కడుపునొప్పి వాంతులు, విరోచనాలు ఉన్నా కూడా ఈ మాత్రలు వేయవచ్చని కంగారు పడాల్సిన అవసరం లేదని తెలియజేశారు. అత్యవసర సేవలకు ఆర్బి ఎస్కె, 108 వాహనాలను వినియోగించాలని చెప్పారు. వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే మాత్రలు వేయాలని ఇళ్లకు ఇవ్వొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, డీఆర్ఓ రవీంద్రనాథ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జే.వి.ఎల్ శిరీష, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుకృత, ఇమినైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరన్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, సీహెచ్ఓ నాగభూషణం, హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికకైన సందర్భంగా జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ జె.వి.ఎల్ శిరీషకు బెస్ట్ పెర్ఫార్మింగ్ అవార్డును కలెక్టర్ అందచేశారు. అదేవిధంగా ఎన్క్వాస్ విభాగంలో రాష్ట్రంలో మన జిల్లాలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరోగ్య కేంద్రాలైన కరకగూడెం, ఎంపీ బంజర, ఎర్రగుంట, సత్యనారాయణపురం, కొమరారం, హెల్త్ వెల్నెస్ సెంటర్లు సర్వారం, జగదీష్ కాలనీ, ఏఎస్ఆర్ కాలనీ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు శేఖరం బంజర, రామవరం, సఫాయిబస్తీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పాల్వంచ, ఏరియా హాస్పిటల్ భద్రాచలం వైద్యాధికారులకు కలెక్టర్ అవార్డులను అందచేశారు.

విద్యతోనే ఉన్నత స్థాయి : ఎస్ఐ

నవతెలంగాణ-కారేపల్లి



విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. సోమవారం కారేపల్లి హైస్కూల్లో కందుకూరి గురప్ప జ్ఞాపకార్థం అయన కుమారుడు కందకూరి వరప్రసాద్ కారేపల్లి హైస్కూల్ విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన ప్యాడ్లు, స్కేలు, పెన్ను, పెన్సిల్, యరైజర్ వంటి స్టేషనరీని ఎస్సై పుష్పాల రామారావు చేతుల మీదిగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా హెచ్ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదువటం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. పరీక్షల కాలంలో విద్యార్థులు తమ సమయాన్ని చదువుకోసమే వినియోగించాలని సూచించారు. ధనం ఉన్నా సేవ చేసే గుణం లేకుంటే వ్యర్థమన్నారు. విద్యార్థులకు స్టేషనరీ అందజేసిన వరప్రసాద్ను ఎస్సై అభినందించారు. ఈకార్యక్రమంలో కందుకూరి రమేష్, విశ్రాంత ఉపాధ్యాయులు వీ.రాములు, ఎండీ.బాబు పాల్గొన్నారు.

సోయం వెంకప్పకు దయానంద్ నివాళి

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లి మండలం పాత గంగారం గట్టుబజారుకు చెందిన సోయం వెంకప్ప ఇటీవల గుండెపోటుతో మరణించగా సోమవారం ఆయన దశదిన కర్మకాండలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్కుమార్ పాల్గొన్నారు. వెంకప్ప చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకట్రామిరెడ్డి (చిట్టినాయన), నాయకులు కోలగట్ల చెన్నకేశవరావు, ఊకే రమేశ్ (కరాటే), చిన్న వెంకటేశ్వరరావు, జల్లిపల్లి వాసు, సోయం నాగేశ్వరరావు, ఊకే కన్నారావు, కాకా రామచంద్రరావు, సోయం కోటేశ్వరరావు, వాడే మల్లేశ్, వాడే రాజా, సోయం వెంకన్నబాబు పాల్గొన్నారు. బేతుపల్లి-గంగారం మత్స్య సహకార సంఘం వెంకప్ప కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ దశదిన కార్యక్రమ నిర్వహణకు రూ. 9వేలు ఆర్థిక చేయూతను అందించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంకప్ప దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకప్ప చిత్రపటానికి నివాళులర్పించారు.

ఘనంగా ఉర్సు మహోత్సవాలు

వైరాటౌన్ : వైరా బ్రాహ్మణపల్లిలో హజరత్ సయ్యద్ యాకూబ్ షా వలీ ఉర్సు మహోత్సవాలు రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. ఉర్సు మహోత్సవాలను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా బొర్రా రాజశేఖర్, ముళ్ళపాటి సీతారాములు, వార్డు కౌన్సిలర్ పనితి ఉషతో పాటు పనితి సైదులు, పలువురు ప్రముఖులు యాకూబ్ షా వలి దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. దర్గా ముజావర్ షేక్ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

రిపోర్టర్ కిషోర్కి మాతృ వియోగం

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

మాజీ జవాన్ భార్య, మండల రిపోర్టర్ ప్రజా పక్షం విలేకరి ఇమ్మడి కిషోర్ కుమార్ మాతృమూర్తి ఇమ్మడి తులసమ్మ(73) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించడంతో సోమవారం అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వారి నివాస గృహం వద్ద ఆమెకు సాంప్రదాయ పద్ధతిలో అంతిమ యాత్ర చేయించారు. పలువురు రిపోర్టర్లు, ప్రజా ప్రతినిధులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-తిరుమలయపాలెం

మండల పరిధిలోని హైదర్ సాయిపేట గ్రామంలో ఓ విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన లూనావత్ వెంకన్న అతని కుమారులు లూ నావత్ మోహన్ లూనావత్ మురళి రైతు తాను వేసిన జొన్న చేనుకు కోతులు వస్తున్నాయని చుట్టూ విద్యుత్తు తీగలు పెట్టడంతో హైదర్ సాయి పేటకు చెందిన షేక్ యాకూబ్ పాషా అనే రైతు మోటర్ పెట్టేందుకు కాలినడక దారిలో వెళ్ళుతుండగా జొన్న చేనుకు చుట్టూ అమర్చిన విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మతునికి భార్య కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలానికి సీఐ జితేందర్రెడ్డి, స్థానిక ఎస్సై వరాల శ్రీనివాస్ సంఘటన స్థలానికి వెళ్లి పంచినామా నిర్వహించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై వరాల శ్రీనివాస్ తెలిపారు.

ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పెనుబల్లి

2024 నూతన సంవత్సరంతో మండల సర్వేసభ్య సమావేశానికి ఎంపీటీసీల కాలపరిమితి ముగియటంతో సోమవారం చివరి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ లక్కినేని అలేఖ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాల తన హయాంలో అనేక అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. సహకరించిన అధికారులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జడ్పిటిసి చక్కిలాల మోహన్రావు మాట్లాడుతూ 33 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచులు తాము చేసిన పని రికార్డు చేయించుకోవాలని, చేసిన పనులకు రికార్డు ఉంటే నిధులు తప్పక వస్తాయని చెప్పారు. చిన్న, సన్న కారు రైతులు అందరికీ రైతుబంధు నిధులు అందుకున్నట్టు రైతులు సమాచారం తెలిపారని వ్యవసాయ అధికారి ప్రసాదరాజు తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఆమె ఎంతో కృషి చేశామని, ప్రభుత్వ నుండి రావాల్సిన బకాయిలు పేరుకుపోవడం వలన అప్పులు మిగిలాయని, చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీడియో శ్రీనివాస్, తాసిల్దార్ గంట ప్రతాప్, ఈఓఆర్డి వాల్మీకిషోర్, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు వితరణ

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని పేరువంచ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రముఖ సామాజిక సేవా సంస్థ, తోపుడబండి అధినేత సాధిక్ ఆలీ స్టడీ మెటీరియల్ ఆల్ ఇన్ వన్ గైడ్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాధిక్ ఆలీ ప్రసంగిస్తూ, విద్యార్థుల తల్లి తండ్రులు గర్వపడే విధంగా ఉన్నత చదవాలని కోరారు. ఆ విధంగా చదివే పేద విద్యార్థులకు తాను ఆర్థిక చేయూత నందిస్తూ అండగా ఉంటానని అన్నారు. పది పరీక్షల ప్రారంభం వరకూ సాయంత్రపు స్టడీ హవర్ నందు విద్యార్థులకు అల్పాహారం అందించడంతో పాటు, పరీక్షలలో 10/10 ఉత్తీర్ణత సాధించిన ప్రతీ విద్యార్థికీ 25 వేలు ప్రత్యేక బహుమతిని ప్రకటించారు. అలాగే వృత్తి విద్యలో భాగంగా పాఠశాలకు 3 క్రొత్త కుట్టు మిషన్లను ఇస్తానని ప్రకటించినారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఎండీ. మౌలానీ, ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ చొరవతో పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం, విలువైన స్టడీ మెటీరియల్ అందించిన సాధిక్ ఆలీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శిరీష, సుజాత, రామానాయక్, సాగర్, మధుశ్రీ, హేమలత, జానీ పాల్గొన్నారు.

జనరల్ ఫిజీషియన్స్ తమ వైద్య నైపుణ్యాన్ని పెంచుకోవాలి

అధ్యక్షులు డాక్టర్ శోభన్కుమార్, కార్యదర్శి డాక్టర్ కొల్లి అనుదీప్

నవతెలంగాణ-ఖమ్మం



భవిష్యత్తులో జనరల్ ఫిజీషియన్స్ అందరూ తమ వైద్య నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు డాక్టర్ శోభన్కుమార్, కార్యదర్శి డాక్టర్ కొల్లి అనుదీప్ అన్నారు. సోమవారం నగరంలోని జిల్లా వైద్య విభాగంలో అతి ముఖ్యమైన జనరల్ ఫిజీషియన్స్ ప్రథమ జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ సభలో వారు మాట్లాడుతూ భవిష్యత్తులో జనరల్ ఫిజీషియన్స్ అందరూ తమ వైద్య నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, అలాగే వైద్యశాస్త్ర పురోగతిలో ఖమ్మం వైద్యులు కూడా తమ తమ నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, అదే విధంగా వైద్యులందరూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలంటే ఒక యూనియన్గా ఏర్పడాలని భావించారని అన్నారు. ఇందుకు అనుగుణంగానే ఖమ్మం జిల్లా ఫిజీషియన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ డివిసి.శోభన్కుమార్, కార్యదర్శిగా డాక్టర్ కొల్లి అనుదీప్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా డాక్టర్ రావెళ్ళ రంజిత్తో పాటు 8 మంది జిల్లా సభ్యులుగా ఎన్నికయ్యారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి ఫిజీషియన్స్ మహాసభలను ఖమ్మంలో నిర్వహించాలని తీర్మానించారు. ఈ జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె. రమేష్, సీనియర్ డాక్టర్స్ కె. శివరామకృష్ణ, సి. హనుమంతరావు, కృష్ణ సుమంత్, నారాయణమూర్తి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చర్యలు

సత్తుపల్లి ఎంవీఐ వెంకటపుల్లయ్య

నవతెలంగాణ-పెనుబల్లి



మైనర్లు వాహనాలను నడిపినట్లైతే మైనర్లపైన అదేవిధంగా తల్లి దండ్రులపైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ససత్తుపల్లి మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మండలం లోని చింతగూడెం (ముత్తగూడెం) లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మోహనరావు అధ్యక్షతన రహదారి భద్రత- అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను, తద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోయిన లేదా అంగ వైకల్యం చెందిన ఆయా కుటుంబాలలోని కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిదని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టి వారి విలువైన ప్రాణాలనుకాపాడుకోవాలని అదేవిధంగా రోడ్డు మీద ప్రయాణించే తోటి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న సమ్మెలోకి మీ సేవా ఉద్యోగులు

- ఐటీ కార్యదర్శి జయేశ్ రంజన్‌కు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరుగనున్న గ్రామీణ భారత్ బంద్, సమ్మెలో తాము పాల్గొంటున్నామని తెలంగాణ మీ సేవా ఎంప్లాయిస్ యూనియన్ ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఐటీ కార్యదర్శి జయేశ్ రంజన్‌కు ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు జె.వెకంటేశ్ నేతృత్వంలో బృందం సమ్మె నోటీసును అందజేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపింది. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో మీసేవా ఉద్యోగులందరూ పాల్గొంటారని జయేశ్ రంజన్ దృష్టికి తీసుకెళ్లారు.

బిజినెస్

ఓలెక్ట్రా గ్రీన్‌టెక్ ఆదాయంలో 33% వృద్ధి



హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఒజీఎల్) ఆదాయం 33 శాతం పెరిగి రూ.342.4 కోట్లకు చేరింది. ఇదే సమయంలో కంపెనీ నికర లాభాలు 77 శాతం పెరిగి 27.11 కోట్లుగా నమోదయ్యాయి. బస్సుల సరఫరా సంఖ్య పెరగటంతో మెరుగైన వృద్ధి రేటును సాధించినట్లు ఆ కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు 1615 విద్యుత్ వాహనాలను డెలివరీ చేయగా 8088 బస్సుల ఆర్డర్‌ను కలిగి ఉన్నట్లు వెల్లడించింది. 2022-23లో తొమ్మిది మాసాల్లో 142 విద్యుత్ బస్సులను సరఫరా చేయగా.. 2023-24లో ఇప్పటి వరకు 178 బస్సులను అందించినట్లు తెలిపింది. సోమవారం జరిగిన బోర్డు సమావేశంలో డైరెక్టర్ల బోర్డు అధికారికంగా ఫలితాలను ఆమోదించించినట్లు ఓలెక్ట్రా తెలిపింది. 2023 డిసెంబరు 31తో ముగిసిన తొమ్మిది నెలలకు కంపెనీ ప్రతి షేరుకు రూ.7.69 ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గత ఏడాది ఇదే సమయానికి రూ.4.70గా ఉంది. 2023-24 తొలి మూడు త్రైమాసికాల్లో ఓలెక్ట్రా ఆదాయం 21 శాతం పెరిగి రూ.865.33 కోట్లుగా చోటు చేసుకుంది. అదే సమయంలో నికర లాభాలు 62 శాతం వృద్ధితో రూ.63.76 కోట్లుగా నమోదయ్యాయి. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికాల్లోని ఆదాయంలో బలమైన వృద్ధిని నివేదించడం మాకు సంతోషంగా ఉంది. మా బస్సుల ఉత్పత్తి సామర్థ్యాన్ని, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడంపై దృష్టి సారిస్తాము. 150 ఎకరాల విస్తీర్ణంలో సీతారాంపూర్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు సాగుతున్నాయి." అని ఒజీఎల్ ఛైర్మన్, ఎండి కెవి ప్రదీప్ తెలిపారు.

బీపీసీఎల్ ఫలితాలు ఆకర్షణీయం

- క్యూ3లో రూ.3,181.42 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ప్రముఖ చమురు కంపెనీ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. 2023-24 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 82 శాతం వృద్ధితో రూ.3,181.42 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.1,747.01 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.1.33 లక్షల కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన త్రైమాసికంలో రూ.1.33 లక్షల కోట్లుగా నమోదయ్యింది. రెవెన్యూ తగ్గిన లాభాలు పెరగడం విశేషం. గడిచిన అక్టోబర్ - డిసెంబర్ త్రైమాసికంలో సంస్థ వ్యయాలు రూ.1.26 లక్షల కోట్లకు తగ్గాయి. 2022-23 ఇదే క్యూ3లో రూ.1.31 లక్షల కోట్ల ఖర్చులు చూపింది. తాజా ఫలితాలతో మరో త్రైమాసికంలోనూ మెరుగైన ప్రగతిని కనబర్చామని నిరూపణ అయ్యిందని బీపీసీఎల్ ఛైర్మన్, ఎండి జి క్రిష్ణ కుమార్ పేర్కొన్నారు. నిర్వహణలో మరింత ప్రగతి కనబర్చడంతో పాటుగా వృద్ధిలోనూ రాణించడంపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. సోమవారం ఎన్ఎస్ఇలో బీపీసీఎల్ షేర్ ధర 3.92 శాతం పెరిగి రూ.493 వద్ద ముగిసింది.

సలాసర్ టెక్నోకు పీఎస్‌యూల ఆర్డర్లు

హైదరాబాద్ : తమ సంస్థకు ప్రభుత్వ రంగంలోని రైల్వే, విద్యుత్ రంగాల నుంచి పలు ఆర్డర్లు దక్కాయని ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్స్ సంస్థ సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ తెలిపింది. కొత్త ఆర్డర్ల స్థితిని పంచుకోవడంపై సంతోషంగా ఉందని పేర్కొంది. ఇప్పటి వరకు వివిధ పిఎస్‌యుల నుంచి రూ.731.03 కోట్ల కాంట్రాక్టులను దక్కించుకున్నట్టు వెల్లడించింది. మరిన్ని అదనపు ఒప్పందాలను పూర్తి చేయడానికి ముందస్తు దశలో ఉన్నట్టు పేర్కొంది.

మ్యాన్ ఇన్‌ఫ్రా 3.50 కోట్ల వారెంట్ల కేటాయింపు

హైదరాబాద్ : నిర్మాణ నిర్వహణ, రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ సంస్థ మ్యాన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ నిధుల సమీకరణ కోసం 3,50,46,100 వారెంట్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. రూ.155 ధరతో వారెంట్ ఇష్యూ ధరతో మొత్తం రూ.543 కోట్లు నిధులను పొందనున్నట్టు వెల్లడించింది. దీనికి ఆ సంస్థ బోర్డు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. ఈ ఇష్యూలో పెట్టుబడులు పెట్టడానికి క్వాంట్ మ్యూచువల్ ఫండ్, ఫోర్బ్స్ ఇఎంఎఫ్, సియోస్ గ్లోబల్ ఆఫర్చూనిటీస్ ఫండ్, అరీస్ ఆపర్చూనిటీస్ ఫండ్ తదితర సంస్థలు ముందుకు వచ్చినట్లు మ్యాన్ ఇన్‌ఫ్రా తెలిపింది.

పేదలకు రెన్యూ 2 లక్షల దుప్పట్ల పంపిణీ

హైదరాబాద్ : ప్రముఖ డీకార్బనైజేషన్ సొల్యూషన్స్ కంపెనీ అయిన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ 'గిఫ్ట్ ఆర్మ్‌త్' 9వ ఎడిషన్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా 2 లక్షల మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలపింది. సమాజంలోని అట్టడుగు వర్గాలకు చలికాలంలో మద్దతును ఇచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 19,000 దుప్పట్లను పంపిణీ చేసినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు తాము 6.25 లక్షల దుప్పట్లను అందించామని.. 2025 నాటికి 10 లక్షల దుప్పట్లను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ సంస్థకు చెందిన సస్టైనబిలిటీ చైర్‌పర్సన్ వైశాలి నిగమ్ సిన్హా పేర్కొన్నారు.

తునికాకు టెండర్లు పిలవండి

- పెండింగ్ బోనస్ వెంటనే చెల్లించాలి : టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్
- డీఎఫ్ఓ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తునికాకు వెంటనే టెండర్లు పిలవాలని, అప్పటి వరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట సోమవారం ఆదివాసులతో కలిసి సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేదల పొట్టగొట్టే అటవీ శాఖ ఆలోచనను విరమించుకోవాలని, తునికాకు టెండర్లు వెంటనే పిలవాలని డిమాండ్ చేశారు.

తునికాకు కూలీల పెండింగ్ బోనస్ చెల్లించాలని కోరారు. వ్యవసాయం తర్వాత తునికాకు సేకరణ రెండో పంటగా అటవీ ప్రాంతంలో ఉందని, ఆకు సేకరణ ద్వారా ఆదివాసులు, ఇతర పేదలు ఉపాధి పొందుతారని తెలిపారు. జిల్లాలో 30వేల మంది ఉపాధి పొందుతారని, కూలీలతో పాటు కళ్లేదారులు, గోడౌన్ కార్మికులు, కాంట్రాక్టర్లు కూడా ఆదాయం పొందుతారన్నారు. పెద్ద పులులు సంచరిస్తున్నాయన్న పేరుతో ఈ సీజన్‌లో తునికాకు యూనిట్లను రద్దు చేయాలని అటవీ అధికారులు ప్రభుత్వానికి సిఫారసులు చేశారని, ఈ నిర్ణయం వల్ల పేదలు నష్టపోతారని అన్నారు. జిల్లాలో రెండు డివిజన్‌ల పరిధిలో మొత్తం 25 యూనిట్లు ఉండగా.. మైనింగ్, కవాల్ టైగర్ కారిడార్, కడంబ టైగర్ కారిడార్ పేరుతో ఇప్పటికే చాలా యూనిట్లను తగ్గించిన పరిస్థితి ఉందని, తగ్గిన యూనిట్ల పరిధిలో కూలీలు ఉపాధి కోల్పోతున్నారన్నారు. పులుల సాకు చూపి పేదల కడుపు కొడితే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు పునరాలోచించాలని, దీనిపై ఎమ్మెల్యేలు స్పందించాలని కోరారు. అదే విధంగా 2016 నుంచి తునికాకు బోనస్ పెండింగ్‌లో ఉందని, ఇంకా 6300 మందికి కోట్ల రూపాయలు రావాల్సి ఉందని.. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కోరేంగ మాలశ్రీ, జిల్లా సహాయకార్యదర్శి నల్లి దామోదర్, తునికాకు కళ్లేదారుల సంఘం అధ్యక్షులు చన్నపురి కాశీనాథ్, నాయకులు కమలాకర్, మడే శైలేష్, దిగిడ శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, జిల్లా అధ్యక్షులు గేడం టికానంద్, జిల్లా కోశాధికారి దుర్గం రాజ్ కుమార్, సీఐటీయూ జిల్లా నాయకులు ముంజం ఆనంద్ కుమార్, వివిధ గ్రామాల తునికాకు కూలీలు పాల్గొన్నారు.

అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందనీ, ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపై భారం తగ్గుతుందని తెలిపారు. ఎయిమ్స్‌ను సందర్శించి పూర్తిస్థాయి రిపోర్టు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ పూర్తిస్థాయి వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి వివరిస్తానని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం హైదరాబాద్ పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి విస్తరణపై కోర్టు సూచనల ప్రకారం ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఫార్మా కంపెనీలు ముందుకు రావాలి

మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ కోసం పెద్ద పెద్ద ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులను ఉపయోగించాలని సీఎం కోరారు. తద్వారా ఆయా సేవలను మెరుగుపరచాలని సూచించారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఏదో ఒక ఆసుపత్రిలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

రూ.270 కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లుల విడుదల

బోధనాస్పత్రులు, ప్రభుత్వాస్పత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.270 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వాస్పత్రులకు ఇక నుంచి ప్రతి నెలా ఆయా బిల్లులను విధిగా విడుదల చేయాలనీ, అదే విధంగా ప్రయివేటు ఆస్పత్రులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లించేలా ఒప్పందం చేసుకోవాలని సూచించారు. జూనియర్ డాక్టర్లు , ఆశా వర్కర్లు, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెల క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 108,102 సేవల పనితీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆరా తీశారు. వాటి ద్వారా మెరుగైన సేవలు అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

సస్పెండ్ చేస్తే నాకేంటి?

- జాతీయ క్రీడలు నిర్వహిస్తున్న రెజ్లింగ్ సమాఖ్య
- దానిపై ఎప్పుడో వేటు వేసిన క్రీడా శాఖ
- అయినా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న సంజయ్ సింగ్

న్యూఢిల్లీ : దేశంలోని మల్లయోధులు అయోమయం, గందరగోళంలో పడిపోయారు. బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ విధేయుడైన సంజయ్ సింగ్ నేతృత్వంలోని భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ)పై సస్పెన్షన్ వేటు పడినప్పటికీ పూనేలో సీనియర్ జాతీయ పోటీలు నిర్వహిస్తుండడం ఈ పరిస్థితికి కారణమైంది. అయితే ప్రముఖ క్రీడాకారుల్లో చాలా మంది ఈ పోటీల్లో పాల్గొనడం లేదు. కేంద్ర క్రీడా మంత్రి ఏర్పాటు చేసిన అడ్‌హాక్ కమిటీ వచ్చే నెల ప్రారంభంలో జైపూర్‌లో నిర్వహిస్తున్న నేషనల్స్‌కు వారంతా హాజరవుతున్నారు.

బ్రిజ్ భూషణ్‌పై కనీసం ఏడుగురు మహిళా మల్లయోధులు లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అయితే పోలీసులు ఆయనపై ఎలాంటి చర్య తీసుకోలేదు. బ్రిజ్ భూషణ్ లోక్‌సభ సభ్యుడిగా కొనసాగుతూనే ఉన్నారు. దేశంలోని ప్రముఖ రెజ్లర్లు సుదీర్ఘకాలం నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో ఆయన్ని డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్ష పదవి నుండి తప్పించారు. బ్రిజ్ భూషణ్ విధేయుడైన సంజయ్ సింగ్ ఆ పదవికి ఎన్నికవడంతో రెజ్లర్లు మరోసారి ఆందోళన బాట పట్టారు. దీంతో రెజ్లింగ్ సమాఖ్యపై క్రీడా మంత్రిత్వ శాఖ సస్పెన్షన్ వేటు వేసింది. సమాఖ్య కార్యకలాపాల పర్యవేక్షణకు అడ్‌హాక్ కమిటీని నియమించింది. అయితే తనపై విధించిన సస్పెన్షన్‌ను గుర్తించబోనని సంజయ్ సింగ్ తెగేసి చెబుతూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అంతటితో ఊరుకోని సంజయ్ సింగ్ పూనేలో సోమవారం నుండి సీనియర్ నేషనల్స్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఇవి బుధవారం వరకూ కొనసాగుతాయి. అయితే పోటీలు నిర్వహించే వేదిక వద్ద దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. రెజ్లింగ్ కేటగిరీల్లో పేరెన్నికగన్న క్రీడాకారులు చాలా మంది అక్కడ కన్పించడం లేదు. గత సంవత్సరం జూలైలో ఆసియా క్రీడల ట్రయల్స్‌లో రవి దహియాను ఓడించిన మహారాష్ట్ర మల్లయోధుడు అతిష్ తోడ్కర్ ఒక్కడే అక్కడ కన్పించాడు. రైల్వే సర్వీసెస్ జట్టు రంగంలో లేకపోవడంతో పోటీలు కళ తప్పాయి. సంజయ్ సింగ్‌కు మద్దతుగా 24 రాష్ట్రాలలోని రెజ్లింగ్ సమాఖ్యల నుండి మల్లయోధులను పంపేందుకు కొన్ని వర్గాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, అసోం మినహా అనేక రాష్ట్రాల నుండి పూర్తి స్థాయి జట్లు జైపూర్ వెళుతున్నాయి. అక్కడ జరిగే నేషనల్స్‌లో పాల్గొంటాయి. వారం రోజుల వ్యవధిలో రెండు పోటీలు జరుగుతుండడంతో మల్లయోధులు అయోమయంలో పడిపోయారు. కొందరు రెండు పోటీలలోనూ పాల్గొంటున్నారు. అయితే స్వల్ప వ్యవధిలో రెండు పోటీల్లో పాల్గొనడం మల్లయోధులకు అంత తేలికైన విషయం కాదు.

ఆ సీఎంల సర్టిఫికెట్ అవసరం లేదు : కాంగ్రెస్

- హిమంత వ్యాఖ్యలపై మండిపడిన జైరాం రమేష్

న్యూఢిల్లీ : అసోం, బీహార్ ముఖ్యమంత్రుల నుండి తమ పార్టీకి సర్టిఫికెట్ అవసరం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎత్తిపొడిచారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని బీజేపీ 'స్టార్ క్యాంపెయినర్'గా అభివర్ణిస్తూ అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. జేడీయూ అధినేత నితీష్ కుమార్ బీహార్‌లోని మహా కూటమికి గుడ్‌బై చెప్పి బీజేపీతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మరునాడే రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆ రాష్ట్రంలో ప్రవేశించింది. ఈ నేపథ్యంలో జైరాం రమేష్ ఈ వ్యాఖ్యలు చేశారు.

'భారత్ జోడో న్యాయ్ యాత్రకు అసోం ముఖ్యమంత్రి నుండి చాలా ప్రచారం లభించింది. నితీష్ కుమార్ నమ్మకద్రోహం తర్వాత బీహార్‌లోని కిషన్‌గంజ్ ప్రజలు రాహుల్ యాత్రకు ఎంతో ఉత్సాహంతో స్వాగతం పలికారు. అసోం సీఎం నుండి, బీహార్ సీఎం నుండి మాకు సర్టిఫికెట్ అవసరం లేదు' అంటూ జైరాం రమేష్ సోమవారం విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించారు. కాగా రాహుల్ అరేనియాలోని జీరో మైల్ నుండి చాందినీ చౌక్ వరకూ నాలుగు కిలోమీటర్ల దూరం కాలినడకన యాత్రను కొనసాగించారు. అంతకుముందు కిషన్‌గంజ్‌లో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతాలు దేశంలో హింసను, విద్వేషాలను వ్యాప్తి చేస్తున్నాయని విమర్శించారు. సోదరులు తమలో తాము కొట్టుకుంటున్నారని, వేర్వేరు మతాలకు చెందిన వారు తలపడుతున్నారని, కులం, భాష ప్రాతిపదికన కూడా కొట్లాటలు జరుగుతున్నాయని రాహుల్ చెప్పారు.

అక్రమ నిర్మాణాలంటూ దళితుల ఇండ్ల కూల్చివేత

నవతెలంగాణ - ముషీరాబాద్

హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానంద నగర్‌లో పేదల గుడిసెలను అక్రమ నిర్మాణాలంటూ జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం కూల్చేశారు. అడ్డుకోబోయిన ప్రజాసంఘాల నేతలను అరెస్టు చేశారు. దాంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

స్వామి వివేకానంద నగర్‌లో కొందరు దళితులు దాదాపు 70 ఏండ్లుగా ఇండ్లను నిర్మించుకొని నివాసముంటున్నారు. సోమవారం ఉదయం జీహెచ్ఎంసీ అధికారులు తమ సిబ్బంది.. పోలీసులతో వచ్చి ఇండ్లను కూల్చివేశారు. స్థానికులు ఆందోళనలు నిర్వహించే అవకాశం ఉండటంతో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. కూల్చివేతల సమయంలో ఆందోళన చేసిన పలువురు ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. 70 ఏండ్లుగా నివాసం ఉంటున్న తమ గుడిసెలను తొలగించడంపై కాలనీవాసులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. నోటీసులు ఇవ్వడం తప్ప తమ నివాసానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఇండ్లను కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇంట్లో సామాన్లను సైతం తీయకుండానే.. ఒకేసారి ఇండ్లను పూర్తిస్థాయిలో నేలమట్టం చేసి తమకు నిలువ నీడ లేకుండా చేశారని తెలిపారు. 1990లో శతాబ్ది అపార్ట్‌మెంట్ వారు ఇక్కడ నాలా పక్కన స్థలాన్ని తీసుకొని, నాలా స్థలాన్ని కూడా కబ్జా చేసి అపార్ట్‌మెంట్ నిర్మించుకున్నారని ఆరోపించారు. దళితులమనే తమను కించపరుస్తూ అపార్ట్‌మెంట్ వాసులు తమపై దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. వారికి విశాలవంతమైన రోడ్ల కోసం తమ ఇండ్లను కూల్చేశారని ఆరోపించారు. 23 కుటుంబాలు జీవిస్తున్న ఇక్కడ రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నామని, అందరం పనులు కడుతున్నామని తెలిపారు. కోర్టు నుంచి స్టే ఆర్డర్ వస్తుందని తెలుసుకొని ముందుగానే ఇండ్లను పూర్తిస్థాయిలో నేలమట్టం చేశారని వాపోయారు. ప్రభుత్వ అధికారులు కూడా శతాబ్ది అపార్ట్‌మెంట్ వారి మాటలు విని తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వివేకానంద నగర్ కాలనీ వాసులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించే వరకు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఆందోళన తీవ్రం చేస్తామని బస్తీ వాసులు అన్నారు.

KVB కరూర్ వైశ్యా బ్యాంక్
Smart way to bank
నల్లగొండ బ్రాంచ్
నెం.6-2-659, 6-2-660, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ నెం.2, జగిని ఆర్కేడ్, హైదరాబాద్ రోడ్డు, నల్లగొండ, తెలంగాణ-508001.

సవరణ

SARFAESI యాక్ట్ ప్రకారం నిర్వహించనున్న కారు వేలం తేదీని 04-02-2024గా పేర్కొంటూ 25-01-2024 తేదీ నాటి ప్రకటనలో ప్రచురించబడింది. కాగా, వేలం తేదీని 07-02-2024గా సవరించుకోగలరని మనవి. సదరు ప్రకటనలో ప్రచురితమైన ఇతర నియమ నిబంధనల్లో ఎలాంటి మార్పులేదని గమనించగలరు.

సం/- బ్రాంచ్ మేనేజర్, కరూర్ వైశ్యా బ్యాంక్
తేదీ:30-01-2024
ప్రదేశం:నల్లగొండ

ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచ్ ఆఫీసు: 2వ అంతస్తు, ప్లాట్ నెం.141, విడిఓ కాలనీ, గట్టయ్య సెంటర్, ఖమ్మం-507001.

(రూల్ 8(6) నియమం చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో పాటుగా చదువగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ [illegible]

క్ర.సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ చట్టబద్ధ వారసుల పేరు/ రుణ ఖాతా నెం.	తెలిసిన రుణ భారాలతో సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు	బాకీ ఉన్న మొత్తం	రిజర్వ్ ధర / ధరావత్తు	ఆస్తి తనిఖీ తేదీ & సమయం	వేలం తేదీ & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	లకావత్ శ్రీహరి (రుణగ్రహీత) [illegible] LHKHA00001397860	సోమవరం రెవెన్యూ గ్రామం, [illegible] ఖమ్మం జిల్లా, ఖమ్మం-507003.	Rs. 29,68,706/- 16.జనవరి,2024 నాటికి	Rs. 31,94,223/- / Rs. 3,19,430/-	05.ఫిబ్రవరి, 2024 ఉ. 11.00గం. నుండి మ. 12.00గం.	16.ఫిబ్రవరి, 2024 మ. 02.00గం. నుండి సా. 03.00 గం. వరకు

[illegible] https://BestAuctionDeal.com [illegible] https://www.icicihfc.com/

తేదీ:30, జనవరి,2024
ప్రదేశం: ఖమ్మం

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

అప్రమత్తంగా లేకుంటే... కేరళలోనూ మణిపూర్ తరహా హింస

- రాజకీయ ఆర్థికవేత్త పరకాల హెచ్చరిక
- మోడీ పాలనలో అంతా వినాశనమే
- వారు చెప్పేవన్నీ అబద్ధాలే
- పేదరికం, నిరుద్యోగం,రుణభారంపెరిగిపోతున్నాయి

కొచ్చి : అప్రమత్తంగా లేకుంటే ఈ రోజు మణిపూర్‌లో జరుగుతున్న హింసే దక్షిణాది రాష్ట్రమైన కేరళలోనే జరగవచ్చునని ఆర్థిక రాజకీయవేత్త పరకాల ప్రభాకర్ హెచ్చరించారు. కేరళలోని కొచ్చిలో ఎస్.రమేశన్ స్మారకోపన్యాసం ఇచ్చిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారు. పరకాల సతీమణి నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. తన భార్య కేంద్ర మంత్రి అయినప్పటికీ ఆయన బీజేపీ ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలు సంధించడం గమనార్హం.

మణిపూర్‌లో కొనసాగుతున్న మతపరమైన హింసాకాండను పరకాల ప్రస్తావిస్తూ 'దీనికి అడ్డుకట్ట వేయకపోతే ఈ రోజు మణిపూర్‌లో జరుగుతున్నదే ఎక్కడైనా జరగవచ్చు. ఎక్కడైనా, ఏదైనా జరుగుతుంది కానీ కేరళలో జరగదన్న భావనతో ఉండవద్దు' అని అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో ఒక్క ముస్లిం మంత్రి కూడా లేకపోవడం, ఎన్నికల్లో మైనారిటీలకు పార్టీ టిక్కెట్లు ఇచ్చేందుకు కాషాయ పార్టీ నిరాకరించడం వంటి పరిణామాలను ప్రస్తావిస్తూ దేశంలో నివసిస్తున్న మైనారిటీల అవసరమే లేదని వారు స్పష్టం చేస్తున్నారని చెప్పారు.

'ఇవాళ ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి. రేపు క్రైస్తవులు, ఆ తర్వాత జైనులపై జరగొచ్చు. మనం అప్రమత్తంగా లేకపోతే కేరళలోనూ అలా జరగవచ్చు' అని పరకాల హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను, లౌకికతత్వాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. పేదరికం, నిరుద్యోగం, దేశ రుణభారం పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. '1947 నుండి 2014 వరకూ మన దేశ రుణం 50 లక్షల కోట్ల రూపాయలు. గత తొమ్మిది సంవత్సరాల్లో అది 150 లక్షల కోట్లకు పెరిగింది. నిరుద్యోగం కూడా పెరిగిపోతోంది. ఇది ఈ రోజు మనం ఎదుర్కొంటున్న సంక్షోభం. 1990 తర్వాత దేశంలోనే తొలిసారిగా 30 కోట్ల మంది ప్రజలు పేదరికంలోకి వెళ్లిపోయారు. ప్రభుత్వం మాత్రం తాను 23 కోట్ల మందికి పేదరికం నుండి విముక్తి కల్పించామని చెప్పుకుంటోంది. వరల్డ్ హంగర్ సూచిక మన దేశానికి అతి తక్కువ ర్యాంక్ ఇచ్చింది. ప్రభుత్వమేమో అది తప్పని, ఆ సూచిక ఇచ్చిన వారు భారత వ్యతిరేకులని అంటోంది. వాస్తవాలు మాట్లాడే వారందరూ ప్రభుత్వ దృష్టిలో దేశ వ్యతిరేకులే' అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

దేశంలో పేదరిక నిర్మూలనపై ప్రభుత్వ వాదన నిజమే అయితే మరో ఐదేండ్ల పాటు ఉచిత రేషన్ ఇవ్వడంలో అర్థమేముందని పరకాల ప్రశ్నించారు. 'ఇవాళ ప్రభుత్వం ఏం చెప్పినా నమ్మలేము. ఎందుకంటే అది ఇచ్చే సమాచారం విశ్వసనీయమైనది కాదు. వారు అన్నింటినీ మార్చేస్తారు. గతంలో నాలుగు లైన్ల రోడ్డులో ఒక కిలోమీటరు రోడ్డు పూర్తయితే దానిని కిలోమీటరుగా పరిగణించే వారు. కానీ ఇప్పుడు దానిని నాలుగు కిలోమీటర్లు అంటున్నారు. రోడ్లకు సంబంధించి ఎంతో చేశానని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. మీరు ఏదైనా సమాచారాన్ని అడిగితే అబద్ధాలు చెబుతారు లేదా అసలు చెప్పనే చెప్పరు' అని అన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యల్ని పరిష్కరిస్తాం

- డైరీ ఆవిష్కరణలో డాక్టర జి.గంగాధర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలంగాణ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డు కార్యదర్శి, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ డాక్టర్ జి.గంగాధర్ హామీనిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని టంగుటూరి అంజయ్యభవన్(కార్మిక శాఖ సంక్షేమ భవన్)లో తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ అనుబంధం) డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాంమోహన్, ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు, రాష్ట్ర నాయకులు కె.జంగయ్య, తుపాకీ ఆంజనేయులు, ఎం.రాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట

- ముందస్తు బెయిల్ సవాల్ పిటీషన్ కొట్టివేత
- దర్యాప్తుకు నిరాకరిస్తే బెయిల్ రద్దుకు పిటిషన్ దాఖలు చేయొచ్చు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సుప్రీంకోర్టులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఊరట లభించింది. ముందస్తు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. చంద్రబాబుకు మంజూరైన ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరుచేయగా.. దీన్ని సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆ పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. గతంలో సుప్రీంకోర్టు ఇదే కేసులో దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని రద్దు చేసిన నేపథ్యంలో చంద్రబాబు బెయిల్ రద్దు పిటీషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. ఏపీ హైకోర్టు అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకునే ఉత్తర్వులు ఇచ్చిందని ధర్మాసనం అభిప్రాయపడింది. కేసు దర్యాప్తుపై ముందస్తు బెయిల్ ప్రభావం ఉండదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. చంద్రబాబు విచారణకు సహకరించకపోతే బెయిల్ రద్దు పిటిషన్ వేసుకోవచ్చుని తెలిపింది. దీనిపై చంద్రబాబుకు నోటీసులు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరిస్తూ.. ప్రస్తుతం ఈ దశలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

శ్రీమంతుడు సినిమా దర్శకుడు కొరటాల శివకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

శ్రీమంతుడు సినిమా దర్శకుడు కొరటాల శివకు సుప్రీంకోర్టులో చుక్కెదురు అయింది. స్థానిక కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసు ఎదుర్కోవాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. స్వాతి పత్రికలో ప్రచురించిన కథను కొరటాల కాపీ చేశారని రచయిత శరత్ చంద్ర హైదరాబాద్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. శరత్ చంద్ర పిటిషన్‌పై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు దర్శకుడు కొరటాల శివపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ దర్శకుడు కొరటాల శివ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కథను కాపీ కొట్టారనేందుకు ఉన్న ఆధారాలను రచయిత శరత్ చంద్ర కోర్టుకు సమర్పించారు. శరత్ చంద్ర సమర్పించిన ఆధారాలను నిర్ధారిస్తూ.... రచయిత సంఘం ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ హైకోర్టు, నాంపల్లి కోర్టు ఉత్తర్వులను సమర్థించింది. దీంతో కొరటాల శివ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారించింది. సినిమా విడుదల అయిన 8 నెలల తరువాత శరత్ చంద్ర కోర్టును ఆశ్రయించారని, హైకోర్టు, స్థానిక కోర్టు తమ వాదనలను ఎక్కడా పరిగణనలోకి తీసుకోలేదని కొరటాల శివ తరపున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.

నవతెలంగాణ మానవి
www.navatelangana.com
ఖమ్మం

ఇటీవల వస్తున్న సినిమాలన్నీ కేవలం డబ్బు సంపాదన కోసం వస్తున్నవే. సమాజానికి ఉపయోగపడే చిత్రాలు చాలా తక్కువగా వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కమర్షియల్ పాయింట్ ఆఫ్‌లో కాకుండా, సమాజానికి అవసరమైన సబ్జెక్ట్‌తో, రావాల్సిన మార్పును కోరుతూ, మహిళల్లో ఒక నూతన ఉత్తేజాన్ని నింపే ప్రయత్నం చేసిన చిత్రం 'నెరు' అసలు ఆ సినిమాలో ఏముందో తెలుసుకుందాం...



నిశ్శబ్దాన్ని బద్దలు కొడుతూ.. 'నెరు'

సమాజంలో అడుగడుగునా ఆడపిల్లల ఎదుగుదలకు లింగవివక్షత, విద్య, పనిచేసే చోట, వరకట్నం మొదలగు సమస్యల రూపంలో అవరోధాలు ఎదురవుతూనే ఉన్నాయి. అయినా మహిళలు మొక్కవోని ధైర్యంతో సుప్రీంకోర్టు కేంద్రంగా చంపకం దొరై రాజన్(1951), షాబానో కేస్(1985), స్టేట్ ఆఫ్ రాజస్థాన్ వర్సెస్ జగ్గురామ్ కేస్ (2008), మోతీలాల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎంపి(2008), ఉత్పల్ & ANR.V. కేస్(2010), బచ్‌పన్ బచావో ఆందోళన్ (2011), వాలంటీర్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ పంజాబ్ కేస్ (2013), వరకట్న వేధింపుల వ్యతిరేక చట్టం 498-ఎ, నిన్న మొన్న వెలువడిన బిల్కిస్ బానోలాంటి కేసులను సైతం ఇంటి గుమ్మాలను బద్దలుకొట్టి, ఆటంకాలను అధిగమించి విజయం సాధించారు.

కాలం మారింది

మహిళలు ఎదుర్కొంటున్న జటిలమైన సమస్యల పరిష్కారంగా అనేక తీర్పులు, చట్టాలు వెలువడ్డాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్లు ఏర్పాటు చేశాయి. ఇంతటి పరిణామాలు చోటుచేసుకుంటున్న పీక నొక్కి వేయబడుతున్న ఉదంతాలు ఉంటూనే ఉన్నాయి. ఈ కోణంలో దర్శకుడు జీతూ జోసెఫ్ "అవమాన భారాన్ని తమలోనే దిగమింగుకుని, విధి అనుకుని మనస్సును తేలిక పరుచుకుని నిశ్శబ్దంగా ఉండిపోవాలని మీరు అంటున్నారా? కాలం మారింది సార్. ఈ తరం అమ్మాయిలు అలా అనుకోవటం లేదు. వాళ్ల చాలా ధైర్యంగా చెప్పేస్తున్నారు. ఎవరు, ఎక్కడ, ఏం చేశారనేది. అది ఒప్పుకోకపోవడం మీ వయసు, మీ సంకుచిత మనస్తత్వమే కారణం' అనే బలమైన మాటలతో తెరకెక్కించిన చిత్రమే 'నెరు'.

కథలోకి వెళితే...

తన తండ్రి సాయంతో సారా అనే అమ్మాయి పన్నెండేళ్లకే sculptor art (మనిషి రూపురేఖలు గీయగలిగే) ప్రావీణ్యం సంపాదిస్తుంది. ప్రమాదవశాత్తూ చూపును కోల్పోతుంది. ఒకరోజు తల్లిదండ్రులు పెండ్లికి వెళ్ళడంతో ఇంట్లో ఒక్కతే ఉన్న సారాపై లైంగిక దాడి జరుగుతుంది. ధైర్యం చేసి కోర్టు వరకు వెళ్ళినా వ్యాపారవేత్త కుమారుడు కావటం వల్ల మొదట్లోనే కేసు ఓడిపోయే స్థితికి చేరుకోవటమేకాక తండ్రినే ముద్దాయిగా తేల్చే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేస్ టేకాఫ్ తీసుకున్న మోహన్ లాల్ (విజయ్ మోహన్‌గా లాయర్ పాత్రలో) ఎలా చేధించడానికి ప్రయత్నించాడనేది మిగతా కథ. అలా అని మోహన్ లాల్ హీరోలా రెచ్చిపోయి వాదించగానే కేస్ గెలిచేయలేదు. డిఫెన్స్ పాత్రలో నటించిన ప్రియమణి (పూర్ణిమ), తండ్రి పాత్రలో సిద్దిఖ్ (లాయర్) చివరివరకూ ఓడిపోవడానికే అవకాశాలు సృష్టిస్తారు. స్టేషన్‌లో ఉన్న మెమరీ కార్డ్, వీడియోలు మాయం చేయిస్తారు. మోహన్ లాల్ టీమ్ ఎంతో రిస్క్ చేసి ఆధారాలు సంపాదిస్తారు. మోహన్ లాల్ కోర్టులో చెప్పిన డైలాగ్ 'నేరం చేసిన వాడికి శిక్ష పడకుండా ఉంటే చూపు లేనటువంటి ఈ అమ్మాయి శక్తినంతా కూడదీసుకుని, చేతులనే కళ్ళు చేసి నేరస్తుని Sculptor ద్వారా ప్రపంచముందు నిలబెట్టడానికి, తన మనోధైర్యాన్ని, పోరాటతత్వాన్ని అవమానపరిచినట్టవుతుంది' లాంటి మాటలు ఆలోచించేలా చేస్తాయి. సినిమాలో ఎక్కువ భాగం కోర్టు ఆవరణలో, ముగ్గురు లాయర్లు సిద్దిఖ్, ప్రియమణి, మోహన్ లాల్ అయిన అనస్వర రాజన్ (సారా పాత్ర) నటన చిత్రానికి ప్లస్ పాయింట్. సాక్ష్యాధారాలతో, సెక్షన్లతో వాదప్రతివాదనలతో రసవత్తర పోటీ నడుమ తీసిన చిత్రం ఇది.

మార్పు చాలా అవసరం

సినిమా పాయింట్‌లో చివరికి న్యాయమే గెలిచిందనే అంశంపై కన్నా ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని పోరాడినా, న్యాయమే అన్యాయమవడానికి ఎన్ని రకాల కారణాలు చూపెట్టవచ్చో వెతికిపట్టి దర్శకుడు జీతూ జోసెఫ్ (దృశ్యం చిత్రం ద్వారా మనకు సుపరిచితుడు) ఇతను దర్శకత్వం వహించిన మమ్మీ అండ్ మీ చిత్రం మలయాళ సినీ చరిత్రలో అత్యంత విజయవంతమైన నిలిచింది. నెరును నిర్మించినతీరు ప్రశంసించదగ్గది. కచ్చితంగా సమాజంలో ఇంకా మార్పు రావలసిన అవసరం ఉన్న విషయంపై స్పష్టత ఇస్తూ తీసిన చిత్రం. చిత్ర యూనిట్ అంతా ఎవరి పరిధిలో వారు అద్భుతంగా మనసులు గెలిచారనే చెప్పాలి. ఆడపిల్లలకు స్ఫూర్తిని, చైతన్యాన్ని కలిగించే గొప్పనైన చిత్రం.

- మహేష్ బోగిని, 8985202723
హైదరాబాద్ విశ్వవిద్యాలయం


బిడ్డ ఆశకు జీవం పోసింది

ప్రభుత్వ ఉద్యోగం వస్తే కాలు మీద కాలేసుకొని బతకొచ్చనేది చాలా మంది భావన. అందుకే యువత సర్కారీ కొలువు కోసం విపరీతంగా శ్రమిస్తుంటారు. ఉద్యోగం పొందినవారిలో కొందరు సక్రమంగా చేసుకుంటే.. మరికొందరు అడ్డదారుల్లో లంచాలకు అలవాటు పడి అక్రమంగా సంపాదిస్తుంటారు. అలా లెక్కకు మించి అక్రమార్జనతో దొరికిపోయిన ప్రభుత్వ ఆఫీసర్లు ఎంతో మంది ఉన్నారు. ఆదాయానికి వందల రెట్లు అధికంగా ఆస్తులు సంపాదించిన తీరు చూసి మనం విస్తుపోయాం. కానీ అదే ప్రభుత్వ ఉద్యోగం కోసం తన సొంత ఆస్తులను త్యాగం చేసిన వారి గురించి ఇప్పటి వరకు ఎవ్వరూ విని వుండరు. కానీ తమిళనాడులో ఓ మహిళా ప్రభుత్వ అధికారిణి తన కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్ని ఓ మంచి పని కోసం ప్రభుత్వానికి ఇచ్చేసి ఆదర్శంగా నిలిచారు. ఇంతకీ ఆమె దేనికోసం ఆ స్థలాన్ని ఇచ్చిందో చూద్దాం..

ఆమె పేరు **ఆయి అమ్మాళ్ అలియాస్ పూర్ణమ్.** ఉండేది తమిళనాడులోని మధురై జిల్లాలో. ఒకరోజు ఉన్నట్టుండి జిల్లా విద్యాశాఖాధికారి ఆఫీసుకెళ్లారు. సంచిలో నుంచి నాలుగు కాగితాలు తీసి టేబుల్‌పై పెట్టారు. ఆ డాక్యుమెంట్స్ చూసిన వెంటనే ఆయన కళ్లల్లో నీటిచారలు. తన ఎకరంన్నర స్థలం.. సుమారు రూ.7 కోట్ల విలువ చేస్తుంది. ఆ స్థలాన్నే గవర్నమెంట్ స్కూల్‌కి ఇచ్చేశారు అమ్మాళ్. పంచాయతీ స్కూల్‌ను హైస్కూల్‌గా మార్చమని కోరారు. సక్రమంగానో.. అక్రమంగానో ఆస్తులు కూడ బెట్టుకోవడం తప్ప మరో ఉద్దేశం లేని మనిషులకు లేని రోజుల్లో రూ.7 కోట్ల భూమిని ఊరి పిల్లల చదువు కోసం ఇచ్చేశారు.

కూతురిపై ప్రేమతో...

కూతురు డిగ్రీ చదువుకుంటూ పేదల కోసం పోరాడుతుండేవారు. మురికివాడల్లో పిల్లలకు చదువు చెప్పేది. చదువు మాత్రమే బడుగుల జీవితాలను మారుస్తుందని ఆ బిడ్డ తల్లికి ఎప్పుడూ చెబుతుండేది. అలాంటి బిడ్డ చిన్న వయసులోనే కాలం చేసింది. కూతురు చనిపోయినా ఆమె ఆశయానికి జీవం పోసింది అమ్మాళ్. ఎప్పుడో పుట్టింటోళ్లు పెండ్లి కానుకగా ఇచ్చిన స్థలాన్ని పాఠశాల భవనం కోసం ప్రభుత్వానికి ఇచ్చేసింది. కెనరా బ్యాంక్‌లో క్లర్క్‌గా పని చేస్తున్న ఆమెకు నోట్ల కట్టలు చూడటం కొత్త కాదు. అయినా రూ.7 కోట్ల విలువైన భూమిపై ఆమెకు ఎలాంటి ఆశాలేదు. పేద పిల్లల చదువుల్లో తన బిడ్డను చూసుకోవాలనుకుంది ఆ తల్లి. ఇంతటి గొప్ప పని చేసినందకు రిపబ్లిక్ డే సందర్భంగా తమిళనాడు సీఎం స్టాలిన్.. ఆమె నిలువెత్తు సేవకు సెల్యూట్ చేశారు. ఆమెది ఎంత పెద్ద మనసో ఆ మోపుపై చెరగని చిరునవ్వు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఇప్పుడు ఆమె గొప్ప మనసు గురించి సోషల్ మీడియా వేదికగా ఎంతో మంది కామెంట్లు పెడుతున్నారు.





సహజ సిద్ధంగా...

- కొబ్బరినూనె, నిమ్మరసం సమపాళ్లలో కలిపి మాడుకు పట్టించాలి. 15 నిమిషాల తర్వాత తలను రసాయనాలు తక్కువగా ఉన్న షాంపూతో శుభ్రం చేసుకోవాలి. ఇది చుండ్రును తొలగించటమే కాక జుట్టు సహజంగా నిగనిగలాడేలా చేస్తుంది.
- పెరుగులో లాక్టిక్ యాసిడ్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. తాజా పెరుగును తలకు పట్టించండి. అది కురులకు రక్షణ కవచంలా సాయపడుతుంది. దీంట్లో కొద్దిగా మిరియాల పొడిని కలిపితే యాంటీ ఫంగల్‌గా పనిచేస్తుంది. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. జుట్టుకు కావాల్సిన తేమ అందుతుంది.
- తాజా వేపాకులకు, నానబెట్టిన మెంతులు కలిపి మెత్తగా పేస్టు చేసుకొని తలకు పట్టించాలి. వీటిల్లోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు శిరోజాలు రాలడం, చిట్లడం వంటి సమస్యలను కూడా తగ్గిస్తాయి. లేకపోతే కొన్ని ఆకులను నీళ్లలో వేసి కాచి చల్లారిన తర్వాత వాటితో తలను కడిగినా చుండ్రు నుంచి పరిష్కారం లభిస్తుంది.
- కలబంద ఎన్నో చర్మ సమస్యలతో పాటు దురద, దద్దుర్లు వంటి వాటినీ తగ్గిస్తుంది. కలబంద గుజ్జును తలకు రాసుకోండి. అర్ధగంట తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేస్తే సరి. మాడుకు చల్లదనాన్నివ్వడమే కాదు చుండ్రును తొలగించి, కురులను మెరిసేలా చేస్తుంది.

మణిపూర్‌లో మళ్లీ హింస

ఇంఫాల్ : జాతి ఘర్షణలతో అట్టుడికిన మణిపూర్‌లో హింసాకాండ కొనసాగుతూనే ఉంది. తాజాగా ఖమెన్‌లోక్ ప్రాంతంలో జరిగిన ఘటనలో కుకీ తెగకు చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. అనేక ఇళ్లు, చర్చిలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గ్రామానికి రక్షణగా ఉన్న ఇద్దరు వ్యక్తులపై అస్సాం రైఫిల్స్‌కు చెందిన వారు కాల్పులు జరిపారని గిరిజన సంస్థ ఐటీఎల్ఎఫ్ తెలిపింది. అస్సాం రైఫిల్స్ కేంద్ర ప్రభుత్వానికి చెందిన పారామిలటరీ దళం. ఖమెన్‌లోక్ ప్రాంతం అత్యంత సమస్యాత్మకమైనది. ఇంఫాల్ లేదా సైకుల్ మీదుగా ఈ ప్రాంతానికి వెళ్లవచ్చు. గత నెలలో 'ది వైర్' పోర్టల్ ప్రతినిధులు ఆ ప్రాంతాన్ని సందర్శించేందుకు ప్రయత్నించగా కేంద్ర, రాష్ట్ర బలగాలు నిలువరించాయి. ఖమెన్‌లోక్‌లో అనేక చర్చిలు ఉన్నాయి. అవన్నీ మంటల్లో తగలబడుతుంటే కొందరు పైశాచిక ఆనందం పొందుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. మైతీ తెగకు చెందిన అరమ్‌బాయ్ తెంగాల్ గ్రూపు ఈ ప్రాంతంలోని అనేక గ్రామాలను తగలబెట్టిందని కుకీలు ఆరోపించారు. ఈ గ్రూపుకు చెందిన వ్యక్తులు సైకుల్‌లోని సెనమ్ కోమ్ ప్రాంతంపై దాడి చేశారని, గ్రామ వాలంటీర్లపై కాల్పులకు తెగబడ్డారని, రెండు గంటల పాటు కాల్పులు కొనసాగాయని కొందరు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా అరమ్‌బాయ్ తెంగాల్ సభ్యులు మణిపూర్ పీసీసీ అధ్యక్షుడిపై దాడి చేశారంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఓ లేఖ రాశారు. కేంద్ర బలగాలు, భద్రతా దళాలు, ఇంటెలిజెన్స్ సిబ్బంది ఉన్నప్పటికీ ఈ దాడి జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకూ దీనిపై ఎలాంటి చర్య తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇదిలావుండగా సరిహద్దు పట్టణమైన మోరెహ్‌లో కుకీ తెగకు చెందిన వారు పెద్ద సంఖ్యలో ధర్నా చేశారు. తమ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో గత ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న హింసాకాండలో 300కు పైగా చర్చిలు దగ్ధమయ్యాయి. 200 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదైనప్పటికీ చాలా వాటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

బీహార్‌లోకి రాహుల్ యాత్ర

కిషన్‌గంజ్ : కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర సోమవారం బీహార్‌లోకి ప్రవేశించింది. ఉదయం 8 గంటలకు పశ్చిమబెంగాల్‌లోని సోనాపూర్ నుంచి ప్రారంభమైన యాత్ర ఉదయం 11 గంటలకు బీహార్ సరిహద్దులోని కిషన్‌గంజ్ చేరుకుంది. ఈ సందర్భంగా కిషన్‌గంజ్ జిల్లాల్లో జరిగిన ర్యాలీల్లో రాహుల్ మాట్లాడుతూ బీజేపీ, ప్రధాని మోడీపై విమర్శలు ఎక్కుపెట్టారు. అయితే నితీష్‌కుమార్ ఇండియా వేదిక నుంచి బయటకు వెళ్లడంపై రాహుల్ స్పందించలేదు. మోడీ ప్రభుత్వానిది 'విద్వేష భావజాలం' అయితే, తమది ప్రేమ అనే భావజాలం అని అన్నారు. కొంత మంది ఎంపిక చేసిన బిలియనర్లకు దేశంలో ప్రజలందరీ డబ్బును మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్రంలో 90 మంది ఐఏఎస్ అధికారులు ఉంటే వారిలో ముగ్గురు మాత్రమే ఓబీసీలని అన్నారు. దేశ జనాభాలో 50 శాతం ఉన్న ఓబీసీలకు ఉద్యోగ, విద్యా అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణన అనేది దేశానికి ఎక్స్‌రే లాంటదని, అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన నిర్వహిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ఈ దేశంలో పేదలు అన్యాయానికి గురవుతున్నారని, వారికోసమే ఈ యాత్ర అని రాహుల్ చెప్పారు. బీహార్‌లోని తూపమారి గ్రామం వద్ద యాత్రకు మధ్యాహ్న భోజన విరామాన్ని ప్రకటించారు. సాయంత్రం 4:30 గంటలకు మళ్లీ యాత్ర కొనసాగింది. కాగా, మంగళవారం బీహార్‌లో కాంగ్రెస్ పార్టీ ర్యాలీని నిర్వహించనుంది. ఈ ర్యాలీలో మహాకూటమికి చెందిన నాయకులు హాజరుకానున్నారు.

రేపటి నుంచి బడ్జెట్ సమావేశాలు

(మొదటిపేజి తరువాయి)

9 వరకూ జరగనున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి బుధవారం ప్రసంగించనున్నారు. ఆ తరువాత ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అనంతరం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపే తీర్మానంపై చర్చ ఉంటుంది. అలాగే మధ్యంతర బడ్జెట్‌పై కూడా చర్చించనున్నారు. పార్లమెంట్ సమావేశాలు కేవలం పది రోజులే కావడంతో, ఈ స్వల్ప కాలంలో ఏయే అంశాలు లేవనెత్తాలనే అంశంపై ప్రతిపక్షాలు చర్చిస్తున్నాయి. 17వ లోక్‌సభ గడువు జూన్ 16న ముగియనున్న విషయం తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల ముందు పార్లమెంట్ సమావేశం కావడం ఇదే చివరిసారి.

అటవీ, రెవెన్యూ భూసమస్యలు కొలిక్కి వచ్చేనా?

(మొదటిపేజి తరువాయి)

నిపుణులు అంటున్నారు. రాష్ట్రంలో అటవీ, రెవెన్యూ శాఖల మధ్య ఎన్ని ఎకరాల భూమి వివాదంలో ఉందనే సమాచారం రెవెన్యూశాఖ వద్ద గాని, ఇతర ప్రభుత్వ శాఖ వద్దగాని లేదు. స్వచ్ఛంద సంస్థలు, ఇతర భూ నిపుణుల అంచనా ప్రకారం తెలంగాణలో దాదాపు 2 లక్షల ఎకరాలు ఈ రెండు శాఖల మధ్య వివాదంలో ఉన్నాయి. చాలా వరకు అసైన్మెంట్ భూముల్లోనే ఈ వివాదం ఎక్కువగా ఉంది. ఎమ్మెల్యేల అధ్యక్షతన అప్పుడున్న అసైన్మెంట్ కమిటీలు మూడు దఫాలుగా రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు స్థానిక పరిస్థితులను బట్టి 20 గుంటల నుంచి 2 ఎకరాల వరకు భూమిని పంపిణీ చేశారు. వాటికి లావోణీ పట్టాలు ఇచ్చిన రెవెన్యూశాఖ అధికారికంగా హద్దులు చూపించలేదు. లావోణీ పట్టాలు పొందిన వారికి స్థానిక పట్వారీలు ఇదే నీ సరిహద్దు అంటూ ఖాళీ ఉన్న స్థలాలను చూపించారు. భూమిని సాగు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. సదరు భూమి అటవీ శాఖకు చెందినది అంటూ చాలా గ్రామాల్లో నిరుపేదలు, చిన్న సన్నకారు రైతులను బెదిరించి, కేసులు పెట్టి బలవంతగా కందకాలు తవ్వడం, కంచెలు వేయడం లాంటి చర్యలు చేపట్టారు. తమకు రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టా ఉందంటూ లబ్ధి దారులు ఎమ్మార్వో, ఆర్డీవోలకు ఫిర్యాదు చేశారు. దాంతో కొన్ని ప్రాంతాల్లో అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు. ఆ సర్వేలో ఇరు శాఖల మధ్య సయోధ్య కుదరక పోవడంతో 30 ఏండ్లుగా సమస్య కొలిక్కి రాలేదు.

అటవీ భూముల గుర్తింపులో ఏక పక్షం

రాష్ట్రంలో 1930కి ముందు నిజాం హయంలో సమగ్ర భూసర్వే చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సర్వే జరగలేదు. ఆ తర్వాత పలుమార్లు సర్వే కోసం సర్కార్ విఫలయత్నం చేసింది. పాత రెవెన్యూ రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 95 శాతానికి పైగా భూములకు టిపనీ ఉంది. అయితే చాలా భూములు ఎందుకు వివాదంగా మారాయనేది చర్చనియాంశంగా మారింది. అటవీ శాఖ అధికారుల తీరుతోనే వివాదాలు ఎక్కువయ్యాయని విమర్శలు ఉన్నాయి. అటవీ భూములు నిర్ధారించేందుకు చాలా ప్రాంతాల్లో సరైన హద్దులు లేవు. దాంతో రిజర్వు ఫారెస్టు హద్దులు గుర్తించడం కష్టంగా మారింది. అటవీ అధికారుల సర్వే మెకానిజం ప్రకారం ఏక పక్షంగా గుర్తించారు. అయితే రెవెన్యూశాఖ ఇవేమి పట్టించుకోకుండా పట్టాలు పంపిణీ చేయడంతోనే సమస్యలు ఎక్కువగా ఉత్పన్నమయ్యాయనే అభిప్రాయాలు ఉన్నాయి.

మధ్యంతర నివేధిక మరింత ఆలస్యం

ధరణి కమిటీ ఇప్పటి వరకు ఐదు సార్లు సమావేశాలు నిర్వహించింది. అందులో తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన సమస్యలను రెండు భాగాలుగా విభజించింది. చిన్న సమస్యలను తహసీల్దార్, ఆర్డీవో స్థాయి అధికారులకు, రెండవ స్థాయిలో కలెక్టర్లకు ఈ బాధ్యతలను అప్పగిస్తే కొంతవరకు తగ్గుతాయని కమిటీ ప్రాథమికంగా గుర్తించింది. వీటి పరిష్కారానికి ఈ నెలాఖరులోగా మధ్యంతర నివేదిక ఇవ్వాలని భావించినప్పటికీ ఇప్పట్లో అది సాధ్యం కాదని తెలుస్తోంది. వీటికి తోడు కమిటీ సభ్యుల మధ్య సమన్వయం లేక పోవడం కూడా ఆలస్యానికి కారణమని భావిస్తున్నారు. కమిటీ పనితీరు పట్ల రాష్ట్ర ప్రభుత్వం సైతం అసంతృప్తిగా ఉందని సమాచారం.

సమగ్ర భూసర్వేనే సమస్యకు పరిష్కారం



సమగ్ర భూసర్వే జరిపితే తప్ప రాష్ట్రంలో భూముల సమస్యకు పరిష్కారం లభించదు. ఎందుకంటే భూమి హద్దులు, గుర్తించకుండా ధరణిలో ఎన్ని మార్పులు చేసినా ప్రయోజనం ఉండదు. ఒక వైపు భూ సర్వే చేస్తూనే ఇతర సమస్యలపై దృష్టి పెట్టాలి. అసైన్మెంట్ ల్యాండ్‌కు సంబంధించి మోఖమీద భూమి ఉండి పట్టాలు లేని వారికి. పట్టాలు ఉండి మోఖ మీద భూమి లేని వారికి సమగ్ర సర్వే జరిపి భూములు కేటాయించాలి. ఆ తర్వాత మిగులు భూమి ఉంటే ఇతర పేదలకు పంచాలి.

సాదిక్ అలీ, హైకోర్టు న్యాయవాది, భూ నిపుణులు

ప్రమాణ స్వీకారం కోసం ఎమ్మెల్సీల ఎదురు చూపు

(మొదటిపేజి తరువాయి)

చూసినా చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాకపోవడం వివాదంగా మారింది. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ విపరీతంగా ట్రోల్ చేసింది. సీఎం కేసీర్ ఒత్తిడితోనే మండలి చైర్మెన్ రాలేదని విమర్శలు గుప్పించింది. అయితే ఈ ఆరోపణలను గుత్తా ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. కోదండ రామ్, అలీఖాన్ ఇద్దరూ తనకు కనీసం సమాచారం ఇవ్వకుండా మండలికి వచ్చారని తెలిపారు. తాను ఈ నెల 25 నుంచి గొంతు నొప్పితో బాధపడుతున్నానని తెలిపారు. గవర్నర్ ఎట్‌హోం కార్యక్రమంతో పాటు 27,28, 29 తేదీల్లో ముంబాయిలో జరిగిన అల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌కు కూడా వెళ్ళలేదని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సంధ్భంగా మండలిలో మహేష్ కుమార్ గౌడ్ కలిసి ప్రమాణ స్వీకారోత్సవానికి సమయం ఇవ్వాలని అడగగా, ఈ నెల 31న సాయంత్రం 3.30 గంటలకు సమయం ఇచ్చానని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అదే రోజు వస్తే అందరితో ప్రమాణ స్వీకారం చేయిస్తానని తెలిపారు. శాసన మండలి చైర్మెన్‌గా పక్షపాతం లేకుండా వ్యవహరిస్తున్నాననీ, మీడియా ప్రతినిధులు తొందరపడి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు.

ప్రక్షాళనలో భాగంగా నూతన కమిటీలు

(మొదటిపేజి తరువాయి)

ద్వారా సోషల్ మీడియా టీమ్‌లను బలోపేతం చేయాలని కేసీఆర్ ఆదేశించారు. ఇందుకోసం ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. రెండు మూడు జిల్లాల్లో సమావేశాలను సైతం నిర్వహించారు. దీంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు స్పందించేందుకు వీలుగా మీడియా కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలపై కార్యకర్తలు, నాయకులకు శిక్షణనిచ్చేందుకు వీలుగా 'రీసెర్చ్ వింగ్స్'ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇందులో భాగంగా నిపుణులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని సమాచారం. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు వీలుగా పార్టీలోని ఉన్నత విద్యావంతులు, మేధావులు, విశ్లేషకులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యులతో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయనున్నారు. వీటన్నింటిపై లోతైన అధ్యయనం, పరిశీలన అనంతరం, ఆయా కమిటీలు, టీమ్‌లను, బాధ్యులను అధికారికంగా ప్రకటిస్తారని తెలంగాణ భవన్ వర్గాలు తెలిపాయి.

రావులకు తెలంగాణ భవన్ బాధ్యతలు...

మరోవైపు పార్టీ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్ బాధ్యతలను మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డికి అప్పగించారు. ఆయనకు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సీనియర్ నేతలు బాలమల్లు, మారెడ్డి శ్రీనివాసరెడ్డి తోడ్పాటునందిస్తారు. టీడీపీలో సీనియర్ నేతగా ఉండి, ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించిన రావుల... ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్వహణలో సుదీర్ఘకాలం క్రియాశీలక పాత్ర పోషించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బీఆర్ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే. తెలంగాణ భవన్‌ను కూడా ఎన్టీఆర్ ట్రస్టు భవన్ తరహాలోనే నడపాలని భావిస్తున్న గులాబీ బాస్...

రావులకు ఉన్న అనుభవాన్ని ఆ మేరకు ఉపయోగించుకోవాలని భావించారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు తెలంగాణ భవన్ బాధ్యతలను అప్పగించినట్టు తెలిసింది. ఇప్పటి వరకూ ఆ బాధ్యతల్లో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి ఉన్న సంగతి విదితమే. దీంతోపాటు తెలంగాణ భవన్‌లో టీ-న్యూస్‌ను నిర్వహించటాన్ని తప్పుబడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆ ఛానల్ యాజమాన్యానికి నోటీసులిచ్చింది. ఈ క్రమంలో ఆ ఛానల్‌ను పూర్తిగా ఖాళీ చేయించి, మొత్తం భవనాన్ని పార్టీ కార్యకలాపాలకే వినియోగించుకోవాలని కేసీఆర్ నిర్ణయించినట్టు బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికలు

(మొదటిపేజి తరువాయి)

వరకు పోలింగ్ జరగనున్నది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. అనంతరం ఫలితాలు ప్రకటిస్తారు. కాగా ఏప్రిల్ మొదటి వారంలో 56 మంది సభ్యుల పదవీ కాలం పూర్తికానుంది. ఇందులో తెలంగాణ నుంచి మూడు స్థానాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు స్థానాలు ఖాళీకాబోతున్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ నుంచి పది మంది పదవీ విరమణ చేయనున్నారు. బీహార్, మహారాష్ట్రాల్లో ఆరు స్థానాల చొప్పున, పశ్చిమ బెంగాల్‌లో ఐదు, గుజరాత్, కర్నాటక రాష్ట్రాల్లో నాలుగు స్థానాల చొప్పున, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాల్లో మూడేసి చొప్పున, హర్యానా, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరఖండ్ రాష్ట్రాల్లో ఒక్కో స్థానం ఖాళీ కానుంది.

తెలంగాణ నుంచి వీళ్లే

(మొదటిపేజి తరువాయి)

మూడు స్థానాలు బీఆర్ఎస్‌కు చెందినవి. అసెంబ్లీలో ప్రస్తుత సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్‌కు రెండు, బీఆర్ఎస్‌కు ఒక స్థానం లభించే అవకాశముంది. పదేండ్ల తర్వాత తొలిసారి తెలంగాణ కాంగ్రెస్ నుంచి రాజ్యసభలో అడుగు పెట్టనున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి వీళ్లే...

(మొదటిపేజి తరువాయి)

జరిగితే తొలిసారి రాజ్యసభలో టీడీపీ సభ్యుడు లేకుండా పోయే పరిస్థితి ఉంది.

విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లకు ఉద్వాసన

(మొదటిపేజి తరువాయి)

నాలుగు నెలలుగా డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు. ఒక్క గంప గోపాల్ మాత్రమే రెండు సంవత్సరాల ఐదు నెలలుగా పదవిలో ఉన్నారనీ, ఇతన్ని గత సర్కార్ 23 జులై 2021లో డైరెక్టర్‌గా నియమించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా నియమించబడిన డైరెక్టర్లను తొలగిస్తూ జారీ చేసిన ఈ ఉత్తర్వు వెంటనే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. కొత్త డైరెక్టర్ల నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇరు సంస్థలు వారి స్థానాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. కొత్త వారి ఎంపిక కోసం ప్రభుత్వ నిబంధనలకు అనుగునంగా నోటిఫికేషన్ జారీ చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

అందరి సహకారంతోనే : డీఎస్ చౌహాన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వ్యూహాత్మక ప్రణాళికలను అమలు చేయడం ద్వారా ముందెన్నడూలేని విధంగా మిల్లర్ల నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను సేకరిస్తున్నట్టు పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎంఆర్ విషయంలో తీసుకున్న చర్యలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలతో, ఏండ్ల తరబడి బియ్యం అప్పగింతలో మిల్లర్లు చేస్తున్న జాప్యాన్ని నివారించడానికి చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు. దీంతో సీఎంఆర్ రికార్డుస్థాయిలో సేకరించినట్టు పేర్కొన్నారు. అధికారులందరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎందుకు సరిగ్గా ఆలోచించలేకపోయారు?

- మీరే చెప్పాలి :మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తనకు ఓటు వేయని 80 వేల మంది (సంగారెడ్డి నియోజకవర్గం) ఓటర్లు పునరాలోచించుకోవాలని సంగారెడ్డి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన టి.జగ్గారెడ్డి కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను సంగారెడ్డి నియోజకవర్గం అభివద్ధికి, అక్కడి ప్రజల సంక్షేమం, సంతోషం కోసం ఎంతో చేశానని గుర్తుచేశారు. 70 వేల మంది ఓటర్లు నిరంతరం తనకు ఓటు వేస్తున్నారనీ, మిగిలిన వారు ఎందుకు సరిగ్గా ఆలోచించలేకపోయారో...? అని ప్రశ్నించారు. తనకు ఓటు వేసిన 70 వేల మందికి జవాబుదారీగా ఉంటాననీ, అలా అని ఎవరిపైనా తనకు కోపం లేదని స్పష్టం చేశారు.

రివర్స్ స్వీప్ పంచ్

- స్పిన్‌కు స్వీప్‌తో ఎదురుదాడి
- కంగుతిన్న టీమ్ ఇండియా

నిరాశపరిచిన రోహిత్ కెప్టెన్సీ

జనవరి 28, ఆదివారం, 2024. టెస్టు క్రికెట్‌కు ఇది ప్రత్యేకం!. కంచుకోట గబ్బాలో కరీబియన్లతో ఆసీస్ టెస్టు సవాల్ ఎదుర్కొగా.. పెట్టనికోట ఉప్పల్‌లో భారత్ ఇంగ్లాండ్‌ను ఎదుర్కొంది. అటు ఆస్ట్రేలియా, ఇటు టీమ్ ఇండియా హాట్ ఫేవరేట్‌గా టెస్టు సమరాన్ని షురూ చేశాయి. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగుల ఆధిక్యం సాధించి గెలుపు బాటలు వేయగా.. ఆసీస్ ఏకంగా తొలి ఇన్నింగ్స్ లోటుతో డిక్లరేషన్ ఇచ్చింది. గెలుపు ధీమాతో దర్జా ప్రదర్శించిన భారత్, ఆసీస్‌కు గట్టి గుణపాఠం తప్పలేదు. ఛేదనలో భారత్ 28 పరుగుల తేడాతో, ఆస్ట్రేలియా 8 పరుగుల తేడాతో పరాజయం పాలయ్యాయి. రెండు చోట్ల ఆతిథ్య జట్లు, ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనలిస్టులకు భంగపాటు ఎదురైంది. కానీ టెస్టు క్రికెట్‌ను మరింత ఆసక్తికరం, ఉత్కంఠభరితం చేసిన ఈ రెండు మ్యాచులు ఎప్పటికీ ప్రత్యేకమే!.

సొంతగడ్డపై గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన టీమ్ ఇండియాకు హైదరాబాద్ టెస్టులో ఓటమి ఊహించనది. కెప్టెన్‌గా రోహిత్ శర్మ, స్పిన్ మాస్టర్లుగా అశ్విన్, జడేజా వైఫల్యం తొలి టెస్టులో ఓటమికి ప్రధాన కారణం!.



తొలి టెస్టులో రివర్స్ స్వీప్ ఆడుతున్న ఒలీ పోప్

నవతెలంగాణ-హైదరాబాద్ :

ఊహించని ఫలితం

ఎంతటి స్పిన్ పిచ్ అయినా, తొలి రోజు ఆటలోనే మాయ మొదలవటం అరుదు. ఉప్పల్ పిచ్ మరీ స్పిన్ స్వర్గధామం కాదు. స్పిన్నర్లకు ఎక్కువ మొగ్గు లభించినా.. పేసర్లకు అవకాశం ఉంటుంది. అటువంటిది, హైదరాబాద్ టెస్టు తొలి రోజు ఆటలో ఇంగ్లాండ్ 64.3 ఓవర్లలోనే కుప్పకూలింది. బజ్‌బాల్ ఆటతీరుతో ఇంగ్లాండ్ వికెట్లు కోల్పోయినా, భారత స్పిన్నర్ల మాయజాలం ఏదైనా ఇంగ్లాండ్ కథ రెండు సెషన్లలో ముగిసింది. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 50 ఓవర్లకు మించి ఆడుతుందని ఎవరూ అంచనా వేయలేదు. 36.5 ఓవర్లలోనే ఇంగ్లాండ్ ఐదు వికెట్లు కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్ లోటు ఇంకా ఉండగానే.. బెన్ స్టోక్స్, జానీ బెయిర్‌స్టో, జాక్ క్రాలీ, బెన్ డకెట్, జో రూట్ పెవిలియన్‌కు చేరారు. ఈ దశ నుంచి ఇంగ్లాండ్ కోలుకుని భారత్‌కు సవాల్ విసరటమే గొప్ప అనుకుంటే.. ఏకంగా సంచలన టెస్టు విజయమే సాధించింది. అసమాన పోరాట పటిమ చూపించిన ఇంగ్లాండ్ గెలుపు ఘనత ఆస్వాదించాల్సిందే. బెన్ స్టోక్స్ సేనకు అభినందనలు దక్కాల్సిందే. కానీ ఇందులో టీమ్ ఇండియా వైఫల్యమే ఎక్కువ కనిపిస్తుంది. ఒలీ పోప్ కండ్లముందు పరుగుల వరద పారిస్తుంటే.. నాయకుడిగా రోహిత్ శర్మ ప్రేక్షక పాత్ర వహించాడు.

ముంచిన స్వీప్! :

స్పిన్‌ను ఎదుర్కొవటంలో ఒక్కో ఆటగాడికి ఓ శైలి ఉంటుంది. టర్న్ అవుతున్న బంతిని స్ట్రయిట్ బ్యాట్‌తో ఆడటమా? బ్యాట్‌ను అడ్డంగా ఊపి ఎదుర్కొవటం మేలా? అనే చర్చ ఎప్పటికీ సజీవమే. ప్రధానంగా విదేశీ బ్యాటర్లు ఉపఖండ పిచ్‌లపై స్పిన్నర్లను స్వీప్ షాట్‌తో ఎదుర్కొనేందుకు ఇష్టపడతారు. హైదరాబాద్ టెస్టులో ఇంగ్లాండ్ అదే చేసింది. ఒలీ పోప్ 196 పరుగుల ఇన్నింగ్స్‌లో స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లే ప్రత్యేకం. భారత స్పిన్ త్రయం అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లు 50కి పైగా స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడారు. ఇందులో 14 బౌండరీలు సైతం ఉన్నాయి. ఈ షాట్లతో ఇంగ్లాండ్ 72 పరుగులు పిండుకుంది. భారత స్పిన్నర్లపై ఎదురుదాడికి ఇంగ్లాండ్ బ్యాటర్లు, ప్రత్యేకించి ఒలీ పోప్ స్వీప్, రివర్స్ స్వీప్ షాట్‌ను ఎంచుకున్నాడు. కానీ స్వీప్ షాట్ ఆడకుండా రోహిత్ శర్మ ఫీల్డింగ్ మొహరింపులు చేయలేదు. బజ్ బాల్ వ్యూహంలో పడి బౌండరీ లైన్ దగ్గర ఫీల్డర్లను నుంచి రోహిత్ శర్మ రక్షణాత్మకంగా వ్యవహరించాడు. ఎదురుదాడి ఫీల్డింగ్‌కు సిద్ధపడలేదు. ఒలీ పోప్ ఇన్నింగ్స్ అసాంతం కవర్స్, లాంగ్ ఆన్ ఫీల్డర్లను ఉంచాడు. కానీ స్వీప్ షాట్లకు విరుగుడుగా ఎటాకింగ్ ఫీల్డింగ్ ఏర్పాటు చేయలేదు. బంతి బౌండరీలకు తరలిపోతుంటే చూస్తుండిపోయాడు . సహజసిద్ధంగా రోహిత్‌శర్మ ఎటాకింగ్ శైలి ఇష్టపడతాడు. కానీ హైదరాబాద్ టెస్టులో రోహిత్ శర్మ ఎందుకు రక్షణాత్మక శైలి వ్యూహం అనుసరించాడో తెలియదు.

> మూడేండ్ల కిందట భారత పర్యటన నిరాశపరిచింది. అందుకే ఈ సిరీస్ కోసం నా టెక్నిక్‌లో మార్పులు చేసుకున్నాను. ప్రపంచ శ్రేణి స్పిన్నర్లను ఎదుర్కొన్నప్పుడు ప్రతి బంతిని డిఫెన్స్ చేస్తే వికెట్ కోల్పోయే అవకాశాలు ఎక్కువ. అందుకే స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఎక్కువగా ఆడాను. బంతి ఎక్కడ పడుతుందో కచ్చితమైన అంచనా వేసినప్పుడు ఇది పని చేస్తుంది.
> \- ఒలీ పోప్ 9

స్పిన్ వలలో మనమే

హైదరాబాద్ టెస్టులో టీమ్ ఇండియా వేసిన స్పిన్ ఉచ్చులో రోహిత్‌సేనే పడింది. ఒక పేసర్, ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగి ఇంగ్లాండ్ సాహసోపేత నిర్ణయం తీసుకుంది. కానీ తొలి ఇన్నింగ్స్ వైఫల్యం ఆ జట్టు బజ్‌బాల్ గేమ్‌ను తక్కువ అంచనా వేసేందుకు పని చేసింది. నిజానికి, అదే ఆ జట్టుకు పనికొచ్చింది. భారత స్టార్ స్పిన్నర్లు అశ్విన్, జడేజాలు తేలిపోయారు. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో అశ్విన్, జడేజా ద్వయం 63 ఓవర్లలో 257 పరుగులు సమర్పించింది. ఎకానమీ 4.07. తొలి ఇన్నింగ్స్‌లో 39 ఓవర్లలో 156 పరుగులు ఇచ్చింది. ఎకానమీ 4. ఓవరాల్‌గా మ్యాచ్‌లో ఈ జోడీ 413 పరుగులు ఇచ్చేసింది. అక్షర్ పటేల్ 107 పరుగులు ఇచ్చాడు. ముగ్గురు స్పిన్నర్లు కలిపి 520 పరుగులు సమర్పించారు. ఇక్కడే మ్యాచ్ టీమ్ ఇండియా చేజారింది. స్పిన్ పరిస్థితులు, సొంతగడ్డ అనుకూలత ఏవీ భారత్‌కు కలిసి రాలేదు.

231 పరుగుల స్వల్ప ఛేదన వైఫల్యానికి బ్యాటింగ్ లైనప్ బాధ్యత వహించగలదు. కానీ టెస్టులో విజయానికి కీలకం బౌలింగ్ దళమే. మనోళ్లు 20 వికెట్లు పడగొట్టినా.. అంతకముందు ధారాళంగా పరుగులు ఇచ్చారు.

నాల్గో రోజ్ స్పిన్ పిచ్‌పై 231 పరుగులు సైతం కష్టసాధ్యమే. రవీంద్ర జడేజా రనౌట్, అశ్విన్ స్టంపౌట్ కోరి తెచ్చుకున్నవే. ఉత్కంఠభరిత టెస్టు ఛేదనలో స్వీయ నియంత్రణ, క్రీజులో సహనం లోపిస్తే ఫలితాలు చేదుగానే ఉంటాయి. హైదరాబాద్ టెస్టు లోపాలను సరిదిద్దుకుంటేనే విశాఖ టెస్టులో లెక్క సమం చేసేందుకు భారత్‌కు మెరుగైన అవకాశాలు ఉండగలవు.



రాహుల్, జడేజా ఔట్

- గాయాలతో విశాఖ టెస్టుకు దూరం
- సర్ఫరాజ్, వాషింగ్టన్, సౌరభ్‌లకు పిలుపు

ముంబయి : ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో అనూహ్య పరాజయం చవిచూసిన టీమ్ ఇండియాకు విశాఖ టెస్టు ముంగిట గట్టి ఎదురు దెబ్బ తగిలింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి వ్యక్తిగత కారణాలతో తొలి రెండు టెస్టులకు దూరమవగా.. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, వికెట్ కీపర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ గాయాలతో రెండో టెస్టుకు అందుబాటులో ఉండటం లేదు. దేశవాళీ క్రికెట్ సంచలనం సర్ఫరాజ్ ఖాన్, లెఫ్టార్మ్ స్పిన్నర్ సౌరభ్ కుమార్, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌లను బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ టెస్టు జట్టులోకి ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.

గాయాల బెడద : భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు నాల్గో రోజు ఆటలో కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా గాయపడ్డారు. తొలి ఇన్నింగ్స్‌లో కీలక ఇన్నింగ్స్ నమోదు చేసిన కెఎల్ రాహుల్ కండరాల గాయంపై జట్టు ఫిజియోకు ఫిర్యాదు చేశాడు. రవీంద్ర జడేజా సైతం స్నాయువు కండరాల నొప్పితో బాధపడ్డాడు. దీంతో బీసీసీఐ వైద్య బృందం రాహుల్, జడేజా ఫిట్‌నెస్‌ను పర్యవేక్షిస్తుంది. రెండో టెస్టుకు విశ్రాంతి అవసరమని ప్రాథమికంగా భావించారు. ఇక, 290 ఫస్ట్‌క్లాస్ వికెట్లు కూల్చిన ఉత్తరప్రదేశ్ లెఫ్టార్మ్ స్పిన్నర్ సౌరభ్ కుమార్ టెస్టు జట్టుకు ఎంపికయ్యాడు. రంజీ ట్రోఫీలో వరుసగా భారీ శతకాలు నమోదు చేస్తున్న సర్ఫరాజ్ ఖాన్ తొలిసారి జట్టులోకి వచ్చాడు. భారత్-ఏ తరఫున ఇంగ్లాండ్ లయన్స్‌పై నాలుగు అర్థ సెంచరీలు బాది ఫామ్‌లో ఉన్న వాషింగ్టన్ సుందర్ సైతం విశాఖ టెస్టు తుది జట్టు కూర్పుకు అందుబాటులో ఉండనున్నాడు.



విశాఖ టెస్టుకు భారత జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, కె.ఎస్ భరత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, జశ్‌ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), అవేశ్ ఖాన్, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సౌరబ్ కుమార్.

బుమ్రాకు ఐసీసీ హెచ్చరిక

ఓ డీ మెరిట్ పాయింట్ జరిమాన



దుబాయ్ : భారత పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా జెంటిల్‌మెన్ గేమ్‌లో వివాదరహిత ఆటగాడు. ప్రత్యర్థి క్రికెటర్లతో తగాద పడటం అత్యంత అరుదు. అటువంటి ఘటన హైదరాబాద్ టెస్టులో చోటు చేసుకుంది. ఇంగ్లాండ్ బ్యాటర్ ఒలీ పోప్ రెండో ఇన్నింగ్స్‌లో అసమాన ఇన్నింగ్స్‌తో భారత బౌలర్లను విసిగించాడు. స్పిన్నర్లు, పేసర్ల ప్రణాళికలు ఏమీ పని చేయటం లేదు. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ 81వ ఓవర్లో ఒలీ పోప్ పరుగు తీస్తుండగా.. భారత స్టార్ ఉద్దేశపూర్వకంగా అతడికి అడ్డు నిలిచాడు. ఐసీసీ ఆటగాళ్ల నియామవళి ప్రకారం జశ్‌ప్రీత్ బుమ్రా సెవల్ 1 తప్పిదానికి పాల్పడ్డాడు. ఆర్టికల్ 2.12 ప్రకారం బుమ్రాను హెచ్చరించిన మ్యాచ్ రిఫరీ, ఓ డీ మెరిట్ పాయింట్‌ను సైతం ఇచ్చాడు. మ్యాచ్ రిఫరీ ముందు బుమ్రా తన తప్పిదాన్ని అంగీకరించటంతో ఈ అంశంలో తదుపరి సమీక్ష ఉండబోదు.

పృథ్వీ కుమార్‌కు సింగిల్స్ టైటిల్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఈ ఏడాది భారత జోరు చూపించింది. రోహన్ బోపన్న పురుషుల డబుల్స్ చాంపియన్‌గా అవతరించి సరికొత్త చరిత్ర సృష్టించగా.. మరో భారత ఆటగాడు సైతం ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో టైటిల్ సొంతం చేసుకున్నాడు.

విలేకరులు కావలెను

కావాల్సిన ప్రాంతాలు :
* గాంధీచౌక్ * ఖమ్మం కలెక్టరేట్
* చింతకాని * మధిరటౌన్
* ఏన్కూర్ * చుంచుపల్లి
* పాల్వంచ రూరల్
* మణుగూరు రూరల్ * భద్రాచలం

రాత పరీక్ష తేది : 02-02-2024
01-02-2024 భద్రాద్రి కొత్తగూడెం
02-02-2024 ఖమ్మం
ఉ.గం. 10.30 ని॥లకు

అనుదినం జనస్వరం నినాదంతో నడుస్తున్న నవతెలంగాణ దినపత్రికలో పని చేసేందుకు రిపోర్టర్లు కావలెను. చక్కని రాత, సమకాలీన రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ చక్కటి అవకాశం. వెంటనే దరఖాస్తు చేసుకోండి. ఇంటర్, ఆపైన చదివిన వారు అర్హులు. రాత పరీక్ష ఆధారంగా ఎంపిక ఉంటుంది.

ఆఫీస్ బాయ్ కావలెను
(ఖమ్మం)

సంప్రదించవలసిన చిరునామా :
సీపీఎం ఆఫీస్ ప్రక్కన, ఎన్‌ఎస్‌పి క్యాంప్, ఖమ్మం.
సెల్: 9490099343,341,342

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



గోపీచంద్

మహా శివరాత్రికి రిలీజ్

గోపీచంద్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా'. కన్నడ దర్శకుడు ఏ.హర్ష తెలుగులోకి పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ గోపీచంద్ సరికొత్త పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. పోస్టర్‌లో పోలీసు అవతార్‌లో ఫెరోషియస్‌గా కనిపించారు గోపీచంద్.
మహా శివరాత్రి కానుకగా మార్చి 8న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.
ఈ సినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె గౌడ సినిమాటోగ్రాఫర్ కాగా, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్: రమణ వంక, ఎడిటర్: తమ్మిరాజు, ఆన్‌లైన్ ఎడిటర్: కిరణ్, డైలాగ్స్: అజ్జు మహంకాళి, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, వెంక, డాక్టర్ రవివర్మ.

నవచిత్రం

200 రోజుల్లో పుష్ప రూల్.. బిగిన్



అల్లు అర్జున్

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పుష్ప ది రైజ్' సంచలన విజయం సాధించింది. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగానూ నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'పుష్ప-2 ద రూల్' చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఎప్పుడెప్పుడు ఈ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు చిత్ర యూనిట్ ఇటీవల ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటించి అభిమానులకు, ప్రేక్షకులకు గుడ్ న్యూస్ అందించింది. అయితే మేకర్స్ సోమవారం మరో ఆసక్తికరమైన అప్‌డేట్‌ను ఇచ్చారు. మరో రెండొందల రోజుల్లో పుష్ప రూల్ బిగిన్ కాబోతుందని, విడుదల తేదీని మరోసారి కన్‌ఫర్మ్ చేస్తూ ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ లేటెస్ట్ రిలీజ్ అప్‌డేట్‌తో సినిమాపై అందరిలోనూ ఏర్పడిన అంచనాలకుమించి ఈ సినిమా ఉంటుందనే ధీమాని మేకర్స్ వ్యక్తం చేశారు. రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ-కథనం-దర్శకత్వం: సుకుమార్, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై రవిశంకర్, సినిమాటోగ్రఫర్: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: రామకృష్ణ - మోనిక నిగొత్రే, లిరిసిస్ట్: చంద్రబోస్, సీఈఓ: చెర్రీ.

పరిష్కారాలతో సీఎంని కలుస్తాం : దిల్‌రాజు



ఇటీవల పలువురు నిర్మాతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఇండస్ట్రీ గురించి చర్చించిన విషయాలు గురించి తెలియజేసేందుకు సోమవారం తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్ రాజు మాట్లాడుతూ, 'సంక్రాంతి సినిమాల బరిలో నుంచి ఛాంబర్ కోరగానే 'ఈగల్' రిలీజ్ డేట్‌ని ఫిబ్రవరి 9కి మేకర్స్ మార్చుకున్నారు. అయితే అదే రోజు భైరవకోన తమ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. అనిల్ సుంకరతో, రాజేష్‌తో మాట్లాడితే వారు కూడా ఛాంబర్ వినతిని మన్నించి తమ డేట్‌ని ఫిబ్రవరి 16కి మార్చుకున్నారు. 9న 'యాత్ర 2' వాళ్ళు కూడా రిలీజ్ పెట్టుకున్నారు. పొలిటికల్ ఇష్యూస్ వల్ల డేట్ ముందే ఫిక్స్ చేసుకోవడం వల్ల వాళ్ల డేట్ చేంజ్ చేసుకోవడానికి ఒప్పుకోలేదు. అలాగే రజనీకాంత్ 'లాల్ సలాం' కూడా రిలీజ్ అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు పరిశ్రమ సమస్యలే కాదు పరిష్కారాలు కూడా మీరే తీసుకురండి, ప్రభుత్వాన్ని నుంచి ఏం సహాయం కావాలన్నా చేయడానికి మేము రెడీగా ఉన్నాము అని చెప్పారు. దీంతో ఉన్న సమస్యలన్నిటి మీద ఎల్లుండి ఈసీ మీటింగ్ పెట్టుకుని దాంట్లో సమస్యల పరిష్కారాలను తీసుకుని అతిత్వరలో సీఎంని కలుస్తాం' అని తెలిపారు.



మెప్పించే సైకలాజికల్ థ్రిల్లర్

గీతానంద్, నేహా సోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గేమ్ ఆన్'. మధుబాల, ఆదిత్య మీనన్ శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించారు. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రవి కస్తూరి నిర్మించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 2న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమా బిగ్ టికెట్‌ను నిర్మాత దిల్ రాజు, హీరోలు శ్రీకాంత్, ఆది సాయి కుమార్, అశ్విన్, తరుణ్ లాంచ్ చేసి సినిమా సక్సెస్ కావాలంటూ విష్ చేశారు. ఆస్ట్రేలియాలో జరగనున్న సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్.. కర్టెన్ రైజర్ ఈవెంట్ ఆదివారం హైదరాబాదులో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గేమ్ ఆన్ చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ వేడుకలో భారత మహిళా మాజీ క్రికెట్ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ, 'ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. గేమ్ థీమ్‌లో సాగుతూ యాక్షన్, రొమాన్స్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.

నవ్వుతూ బయటికొస్తారు



అనిల్ పల్లాల

యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా 'హ్యాపీ ఎండింగ్'. అపూర్వ రావ్ హీరోయిన్. హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాత అనిల్ పల్లాల మీడియాతో మాట్లాడుతూ, 'ఈ సినిమా యూత్ నచ్చేలా ఉంటూనే మెసేజ్ ఓరియెంటెడ్‌గా నిర్మించాం. ఈ కథలో పొటెన్షియాలిటీ ఉంది. 'వికీ డోనర్, ఓ మై గాడ్ 2' సినిమాల్లో మనం ఇబ్బంది అనుకునే అంశాన్ని ప్రధానంగా చూపించినా... కథలో అనేక ఎలిమెంట్స్ కీలకంగా ఉంటాయి. ఈ కథలోనూ అలాంటి లేయర్స్, ఎలిమెంట్స్ ఉంటాయి. ఈ మూవీ చూసిన తర్వాత ఒక ఆలోచనలో పడతారు. యష్, అపూర్వ ఇద్దరూ థియేటర్ నుంచి వచ్చిన నటులు. వీరి నటన ఆకట్టుకునేలా ఉంటుంది. సినిమా చూసి బయటకు వస్తున్నప్పుడు స్మైల్‌తో వస్తారు. మీ టైమ్ వృథా కాలేదని అనుకుంటారు. ఏషియన్ వాళ్ల ద్వారా మా మూవీని రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుంది' అని అన్నారు.

ఇక ప్రతి పెళ్ళిలోనూ వినిపిస్తుంది



చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.
సోమవారం ఈ సినిమా నుంచి 'పన్నెండు గుంజల పందిర్ల కిందా..'లిరికల్ సాంగ్‌ను దర్శకుడు శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ పాట చూస్తుంటే తెలంగాణ మట్టివాసన కనిపిస్తోంది. సురేష్ బొబ్బిలి మ్యూజిక్, పెద్దింటి అశోక్ కుమార్ సాహిత్యం ఆకట్టుకున్నాయి. ఇక ప్రతి పెళ్లిలో ఈ పాట వినిపిస్తుందని అనుకుంటున్నా. నేను 'ఫిదా' సినిమాలో వచ్చిండే పాట రూపొందించినప్పుడు అదే ఆశించాను. తెలంగాణ యాసలో పాటలు ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయి. చైతన్య రావ్ యాక్టింగ్ చాలా నేచురల్‌గా చేస్తున్నాడు. పాటలతో పాటు సినిమా కూడా మంచి హిట్ కావాలని కోరుకుంటున్నా' అని అన్నారు. 'ఈపాట మీ అందరికీ నచ్చుతుంది. ఈ ఏడాది 35 లక్షల పెళ్లిల్లు ఉన్నాయట. వాటిలో లక్షలాది పెళ్లిళ్లలో ఈ పాట మారు మోగుతుందని ఆశిస్తున్నా. పెళ్లి ప్రారంభం నుంచి అప్పగింతల వరకు అన్ని కార్యక్రమాలు ఈ పాటలో చక్కగా చిత్రీకరించారు' అని మామిడి హరికృష్ణ చెప్పారు. డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ, 'ఈ మూవీలో ఈ పాట ప్రత్యేక ఆకర్షణ అవుతుంది. ఈ పాట విని అందరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా' అని తెలిపారు.

ప్రేమికులు చూడాల్సిన సినిమా



మణికందన్, శ్రీ గౌరి ప్రియ

మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా 'ట్రూ లవర్'. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్ పై స్టార్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ప్రెజెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 9న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ మాట్లాడుతూ, 'లవర్స్ మధ్య ఉంటున్న మోడరన్ డే రిలేషన్స్ నేపథ్యంలో ఈ సినిమాను రూపొందించాను. నా లైఫ్‌లో నేను చూసిన అనేక ఇన్సిడెంట్స్ ఈ కథకు స్ఫూర్తినిచ్చాయి. సంఘర్షణ లేనిదే ప్రేమ రాదు. లవ్ అండ్ రిలేషన్ షిప్‌లో ఇద్దరి మధ్య పవర్ డైనమిక్స్ మారుతుంటాయి. ఒకరికి ఒకటి కావాలి, మరొకరికి ఇంకొకటి కావాలి. అక్కడే కాన్ ఫ్లిక్ట్ మొదలవుతుంది. మంచి ఎమోషనల్ డ్రైవ్‌గా సినిమా ఉంటుంది' అని అన్నారు.
'మారుతి ఈ సినిమా ఫస్ట్ కాపీ చూసి నన్ను రమ్మని పిలిచాడు. ఈ సినిమా చూస్తున్నంత సేపు మా 'బేబీ' మూవీ చూస్తున్నంత ఎగ్జైట్‌మెంట్ కలిగింది. తెలుగులో మనమే రిలీజ్ చేద్దామని మారుతి అన్నారు. అలా ఈ ప్రాజెక్ట్ మా చేతిలోకి వచ్చింది. దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ కాంటెంపరరీగా ఈ సినిమాను రూపొందించారు' అని తెలిపారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, 'సినిమా చూస్తుంటే ఎంత రియలిస్టిక్‌గా చేశారనిపించింది. హీరో ప్రేమ, సర్దుకుపోవడం ఈ రెండింటి మధ్య అతను పడే కాన్‌ఫ్లిక్ట్ ఎంతో హార్ట్ టచింగ్‌గా ఉంటుంది' అని చెప్పారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886